ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

మహబూబ్‌నగర్ fb.com/vaartha

Published from Mahabubnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

18-1-2025 శనివారం సంపుటి: 30 సంచిక: 350 పేజీలు: 10+4 వెల: 6.50

**పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌కు 14 యేళ్ల జైలు శిక్ష**

**ఐటి రంగంలో పెట్టుబడుల హబ్‌గా భారత్: పిఎం**

5లో

# 31 నుంచి పార్లమెంటు



## ఫిబ్రవరి 1నే సాధారణ బడ్జెట్

### ఎనిమిదోసారి పద్దులు సమర్పించనున్న సీతారామన్

### ఫిబ్రవరి 13 దాకా సమావేశాలు

### మలివిడత మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 దాకా..

**న్యూఢిల్లీ, జనవరి 17:** పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ఈనెల 31వ తేదీ నుంచి ప్రారంభం అవుతాయని మొదటి విడతగా ఫిబ్రవరి 13వ తేదీవరకూ జరుగుతాయని నిర్ణయించారు. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తన ఎనిమిదోసారి బడ్జెట్ పత్రాలను పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నారు. ఫిబ్రవరి ఒకటవ తేదీనే బడ్జెట్ పార్లమెంటుకు వస్తుంది. అంతకుముందురోజు భారత ఆర్థికసర్వేను ప్రవేశపెడతారు. బడ్జెట్‌సమావేశాలు ప్రారంభం >>2



శుక్రవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్మునుంచి ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలు అందుకుంటున్న షూటర్ మను బాకర్, ఛెస్ ఛాంపియన్ గుకేష్

## క్రీడాకారులకు ధ్యాన్‌చంద్, అర్జున, ద్రోణాచార్య అవార్డులు ప్రదానం

**న్యూఢిల్లీ, జనవరి 17:** భారత అత్యున్నత క్రీడా పురస్కారం అయిన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం ప్రధానంచేసారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ అవార్డుల బహూకరణ కార్యక్రమంలో చదరంగ క్రీడాకారుడు డి.గుకేష్, హాకీ స్టార్ హర్మన్‌ప్రీత్‌సింగ్; పారా అథ్లెట్ ప్రవీణ్‌కుమార్, షూటింగ్‌లో డబుల్ ఒలింపిక్ పతక విజేత మనుబాకర్‌లు ఈఅవార్డులు అందుకున్నారు. తెలుగు రాష్ట్రా >>2

# స్కిల్స్ వర్సిటీకి ఐటిఇ సహకారం



శుక్రవారం సింగపూర్‌లోని ఐటిఇతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నసిఎం రేవంత్, మంత్రి శ్రీధర్‌బాబు

### సింగపూర్‌లో పర్యటిస్తున్న సిఎం రేవంత్ బృందం

### యువతకు ఉపాధి శిక్షణలో ఎంఒయు

### త్వరలో హైదరాబాద్‌కు ఐటిఇ ప్రతినిధివర్గం

### నైపుణ్యాల అభివృద్ధిలో పరస్పర భాగస్వామ్యం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి17:** ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనకు తొలిరోజునే విశేష స్పందన లభించింది. పర్యటనలో భాగంగా తెలంగాణ రైజింగ్ టీమ్ శుక్రవారం సింగపూర్‌లో పర్యటించింది. తొలి రోజునే తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటిఇ) క్యాంపస్‌ను సందర్శించింది. అక్కడ నిర్వహిస్తున్న స్కిల్ డెవెలప్‌మెంట్ కోర్సులు, అధునాతన సదుపాయాలను పరిశీలించింది. సింగపూర్ ఐటిఇలో సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధి సహా 20కి పైగా విభిన్న డొమైన్‌ల పనితీరును ముఖ్యమంత్రి నేతృత్వంలోని ప్రతినిధి బృందం పరిశీలించింది. ఆయా రంగాలలో పనిచేస్తున్న నిపుణులను, కాలేజీ సిబ్బందిని కలిసి మాట్లాడారు.

అనంతరం ఐటిఇ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి బృందం చర్చలు జరిపింది. తెలంగాణలో స్కిల్స్ డెవలప్‌మెంట్ పట్ల అధిక ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో స్కిల్స్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా భాగస్వామ్యం కావాలని, హైదరాబాదులోని ఫోర్త్ సిటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. వివిధ రంగాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా వివిధ కోర్సులు నిర్వహిస్తున్న తీరును ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. నైపుణ్యాల అభివృద్ధి (స్కిల్ డెవలప్‌మెంట్) శిక్షణలో భాగస్వామ్యం కోసం పరస్పర సహకారం అందించాలని కోరారు. ఐటిఇ ప్రతినిధి బృందం సానుకూలంగా స్పందించింది.

యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో >>2



# కొత్త బడ్జెట్‌లో రైతుకు పెద్దపీట!

### వ్యవసాయానికి రూ.1.50 లక్షల కోట్లు!

### రూ.5 లక్షలకు పెరగనున్న కిసాన్ రుణాలు!

### ఎరువులు, విత్తనాలపై తగ్గనున్న జిఎస్‌టి

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ఏడాది కొత్త బడ్జెట్‌లో వ్యవసాయం, రైతులకు పెద్దపీట వేయనుంది. వ్యవసాయాన్ని మరింత బలోపేతం చేసేందుకు రైతులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఈసారి 2025-26 ఆర్థిక బడ్జెట్లో కీలక ప్రకటనలు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కేంద్ర బడ్జెట్ ఫిబ్రవరి 1, 2025న పార్లమెంట్‌లో సమర్పించనుంది. ఈకొత్త బడ్జెట్‌లో రైతులకు భారీ కేటాయింపులు ఉండేలా చర్యలు తీసుకుంది. ఈ నేపథ్యంలో వ్యవసాయ రంగానికి బడ్జెట్ కేటాయింపులపై కసరత్తు జరుగుతోంది. గత బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.1.32,470 కోట్లు కేటాయించింది. అయితే, వచ్చే కొత్త బడ్జెట్‌లో వ్యవసాయ పథకాలకు 5 నుండి 7 శాతం కేటాయింపులను పెంచి రూ.1.50 లక్షల కోట్ల వరకూ కేటాయింపులు జరిపే అవకాశం ఉన్నట్లు కేంద్ర వ్యవసాయమంత్రిత్వశాఖ అధికార వర్గాల సమాచారం. ఇక రానున్న కొత్త వార్షిక >>2

# నీటి వాటాల పాపం బిఆర్‌ఎస్‌దే

## పదేళ్లు తెలంగాణకు తీరని ద్రోహం: మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్,జనవరి17,ప్రభాతవార్త:** కృష్ణా జలాలను పదేండ్లుగా పట్టించుకోని బిఆర్‌ఎస్ లీడర్లు ఇప్పుడు నీతులు వల్లిస్తున్నారని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. కృష్ణా జలాల నదీ వివాదానికి సంబంధించి తెలంగాణలో ఉన్న పరివాహక ప్రాంతం, ఆయకట్టు ఆధారంగా నీటివాటా పెరగాలని కాంగ్రెస్ పార్టీ తొలినుంచి పోరాటం చేస్తూ వస్తోందని ఆయన తెలిపారు.నదీ జలాల వాటా దక్కించుకోవడంలో తొలి పదేండ్ల పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్‌ఎస్ ఘోరంగా విఫలమైందని ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొద్ది నెలలకే 2015 జూన్‌లో అప్పటి టిఆర్‌ఎస్ ప్రభుత్వం ఏపీ ప్రభుత్వంతో వాటాల వినియోగానికి సంబంధించి ఒప్పందం చేసుకుంది. ఉమ్మడి ఎపికి కేటాయించిన 811 టిఎంసిల్లో తెలంగాణకు 299, ఎపికి 512 టిఎంసీలు వాడుకునేలా ఒప్పందం చేసుకొని రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టిందని ఉత్తమ్ విమర్శించారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేసుకున్న ఈ చీకటి ఒప్పందంతోనే తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఈ తాత్కాలిక కేటాయింపులపై ప్రతి ఏడాది సంతకాలు చేసింది బిఆర్‌ఎస్ లీడర్లు కాదా..? అని నిలదీశారు. కృష్ణా జలాల వాటాలను తేల్చాలని పోరాటం చేయకుండా ఎందుకు తాత్కాలిక కేటాయింపులకు సంతకాలు చేశారు. కృష్ణా జలాలపై మీరు ఆడిన నాటకాలను అసెంబ్లీలో నిలదీసి శ్వేత పత్రం విడుదల చేసింది కాంగ్రెస్ పభుత్వమని ఆయన గుర్తుచేశారు. మొత్తం >>2

## నేడు గ్రూప్-2 ప్రాథమిక కీ విడుదల

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గ్రూప్-2 పరీక్షలకి హాజరైన నిరుద్యోగులకి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిజిపిఎస్సీ) గుడ్ న్యూస్ తెలిపింది. నేడు (శనివారం) గ్రూప్-2 ప్రాథమిక కీని విడుదల చేయనున్నట్టు శుక్రవారం ఒక ప్రకటనలో టిజిపిఎస్సీ కార్యదర్శి పేర్కొన్నారు. ప్రాథమిక కీపై అభ్యంతరాలు ఉంటే వాటిని >>2

# త్వరలో సర్వేయర్లు, గ్రామాధికారుల నియామకం

### - మంత్రి పొంగులేటి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి17:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వానిదేనని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మొదటి విడతలో ఇండ్ల స్థలం ఉన్న వారికి, రెండవ విడతలో ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లును నిర్మించి ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, గ్రామాలలో రెవెన్యూ వ్యవస్థ, సర్వేయర్ల నియామకంపై సచివాలయంలోని తన కార్యాలయంలో శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇంజనీరింగ్ విభాగాన్ని సమకూర్చుకోవడం, ప్రతి రెవెన్యూ గ్రామానికి రెవెన్యూ అధికారి నియామకం, సర్వేయర్ల నియామకంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మఇండ్లకు అర్హులైన లబ్ధిదారులకు సంబంధించిన నివాస స్థలం >>2



శుక్రవారం షాబాద్‌లో జరిగిన రైతు ధర్నాలో ఓ అవ్వతో మాట్లాడుతున్న కెటిఆర్

# సంపూర్ణ రుణమాఫీ చేస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా

### అభయహస్తం, భస్మాసుర హస్తంలా మారింది..: రైతు ధర్నాలో కెటిఆర్

**షాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో అబద్ధపు హామీలను గుప్పిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాది గడుస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. షాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ జెడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన రైతు ధర్నాలో కెటిఆర్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో ఆరు గ్యారంటీలను అమలు చేశామని ఢిల్లీలో కాంగ్రెస్‌ను గెలిపించాలని అక్కడ ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. అభయాస్తం కింద 18 సంవత్సరాలు నిండిన మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని ఇచ్చిన హామీ నేటి వరకు నెరవేర్చలేదన్నారు. డిసెంబర్ 9 తర్వాత రైతుబంధు కింద ఎకరాకు రూ.15000 ఇస్తామన్నారని, ఏడాది గడుస్తున్నా ఒక్క పైసా విడుదల చేయలేదన్నారు ఉచిత బస్సు అమలు అవుతున్నా ఆ బస్సులు ఎక్కడ ఆగుతున్నాయో అర్థం కాని అయోమయ పరిస్థితి నెలకొందన్నారు. సిఎం సొంత నియోజకవర్గం కొడంగల్‌లో 35శాతం రుణమాఫీ జరగలేదన్నారు. చేవెళ్లతోపాటు పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేల స్థానాల్లో త్వరలోనే ఉప ఎన్నికలు వస్తాయని ఎన్నికలకు సిద్ధంగా ఉండాలను బిఆర్‌ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆసరా పింఛన్లు 2000 నుండి 4000 వికలాంగులకు 3000 నుండి 6000 పెంచుతామని చెప్పిన రేవంత్ ఏడాదికాలంగా ఎందుకు పెంచలేకపోయాడని ప్రశ్నించారు.





రిపబ్లిక్‌డే కోసం న్యూఢిల్లీ లోని రాజ్‌పథ్‌లో శుక్రవారం రిహార్సల్స్ జరుపుతున్న దృశ్యం

# ద్రోణాచార్య అవార్డులు ప్రదానం

>> లకు చెందిన పారా అథ్లెటిక్స్ క్రీడాకారిణి జివాంజి దీప్తి, అథ్లెటిక్స్ జ్యోతి యర్రాజీ పురస్కారాలను స్వీకరించారు. వీరితోపాటు మరో 32 మంది అర్జున, ఐదుగురు ద్రోణాచార్య పురస్కారాలు అందుకున్నారు. లైఫ్‌టైమ్ కేటగిరీలో మురళీధరన్(బ్యాడ్మింటన్), అర్మాండో ఆగ్నెలో కొలాకో (ఫుట్‌బాల్) పురస్కారాలు స్వీకరించారు. అర్జున అవార్డుల్లో అథ్లెటిక్స్ నుంచి అన్నురాణి, బాక్సింగ్‌లో నీతూ, స్వీటీ బురా, చెస్‌లో వంతిక అగర్వాల్, హాకీలో సలీమా, అభిషేక్,సంజయ్, జర్మన్‌ప్రీత్‌సింగ్, సుఖ్‌జీత్‌సింగ్‌లకు లభించింది. షూటింగ్‌లో స్వప్నిల్ సురేష్ కుసాలే, సరబ్‌జోత్‌సింగ్, స్క్వాష్‌లో అభయ్‌సింగ్, స్విమ్మింగ్‌లో సజన్‌ప్రకాశ్, రెజ్లింగ్‌లో అమన్; పారా ఆర్చర్‌లో రాకేశ్‌కుమార్, పారా అథ్లెటిక్స్‌లో ప్రీతిపాల్, అజీత్‌సింగ్; సచిన్ సర్జేరావు ఖిలారి, ప్రణవ్‌సూర్య, హెచ్ హోకాటో సీమ, సిమ్రాన్, నవ్‌దీప్‌లకు లభించాయి. నితీశ్‌కుమార్ పారాన బ్యాడ్మింటన్‌లోను అదే క్రీడలో తులసీమతి మురుగేశన్, నిత్యశ్రీ సుమతి శివన్, మనీశా రాందాస్‌లకు లభిస్తే పారాజూడోలో కపిల్‌పర్మార్, పారాషూటింగ్‌లో మోనా అగర్వాల్, రుబినా ఫ్రాన్సిస్‌లు సాధించారు. ఇక జీవితకాల అర్జున అవార్డ్సులో అథ్లెటిక్స్ నుంచి సుచాసింగ్, పారా స్విమ్మింగ్‌లో మురళీ కాంత్ రాజారాం పెట్కార్‌లకు లభిస్తే ద్రోణాచార్య అవార్డులు కోచ్‌లు పారాషూటింగ్‌లో సుభాష్ రాణా, షూటింగ్‌లో దీపాలి దేశ్‌పాండే, హాకీలో సందీప్ సంగ్వాన్‌లను ద్రోణాచార్య వరించింది.

# కొత్త బడ్జెట్‌లో రైతుకు పెద్దపీట!

>> బడ్జెట్లో కిసాన్ క్రెడిట్ కార్డ్ (కెసిసి) పరిమితిని పెంచుతున్నట్లు ప్రకటించడం ద్వారా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బడ్జెట్‌లో రైతులకు పెద్ద బహుమతి ఇవ్వవచ్చు అనే వార్తలు వస్తున్నాయి. ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న ఈ రుణ పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచనున్నట్లు సమాచారం. ఈవిధంగా పెంచడం ద్వారా, రైతులు తమ ఆదాయాన్ని పెంచుకోవడానికి ఎక్కువ పెట్టుబడి పెట్టే అవకాశం ఉంటుంది. దీంతోపాటు, తక్కువ వడ్డీకే రుణాలు అందించే దిశగా ఆలోచన చేస్తోంది. వ్యవసాయ రుణాలపై వడ్డీ రేటును కనీసం 1 శాతం తగ్గించే వీలున్నట్లు సమాచారం. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరానికి, ప్రభుత్వం వ్యవసాయ ఇన్‌పుట్‌లపై విధించే జీఎస్టీని తగ్గించనుంది. వివిధ పంటల సాగులో ఉపయోగించే విత్తనాలు, ఎరువులపై వేర్వేరుగా జీఎస్టీ విధిస్తున్నారు. జీఎస్టీ తగ్గించడం ద్వారా విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు వంటి వాటి రేట్లు తగ్గే అవకాశం కలుగుతుంది. దీంతో పాటు క్రిమి సంహారిక పరుగు మందులపై జీఎస్టీ రేటు ప్రస్తుతం 18 శాతం ఉండగా, దాన్ని 3 శాతం తగ్గించే వీలుంది. మరోపక్క పిఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకంలో భాగంగా పెట్టుబడి సాయం కింద ప్రస్తుతం ఇస్తున్న రూ.6 వేలను రూ.10 వేలకు పెంచనున్నట్లు తెలియవచ్చింది. అయితే రైతు సంఘాలు ఈ పెట్టుబడి సాయాన్ని రూ.12 వేల రూపాయలకు పెంచాలని ఇటీవలే కేంద్రానికి విజ్ఞప్తి చేశాయి. ఈ నేపథ్యంలో దాన్ని రూ.10 వేలు చేసేందుకే సిద్ధమవుతోంది. ఈ విధంగా పిఎం కిసాన్ సమ్మాన్ నిధిని పెంచడంతో పాటు, పన్నులు తగ్గించే వీలుంది. అదేవిధంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద చిన్న రైతులకు జీరో ప్రీమియం పంటల బీమా పథకాన్ని ప్రవేశపెట్టే యోజనలో ఉన్నట్లు తెలియవచ్చింది. అంతేకాకుండా మార్కెట్ సంస్కరణల ద్వారా రైతుల స్థితిగతులను మెరుగుపరచేందుకు దృష్టిసారించనుంది. రైతులకు సంబంధించిన విధానాల్లో స్థిరమైన మార్పులను నివారించనుంది. ఎగుమతులపై దృష్టి పెట్టడం, జీవ ఇంధనం, ఇథనాల్‌ను ప్రోత్సహించడంద్వారా రైతులకు సహాయం చేయనుంది. ఇది కాకుండా రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కోసం నిధులను పెంచడం ద్వారా రైతుల ప్రయోజనాల కోసం కృషి చేసే ఆలోచన చేస్తోంది.

# ఐటిఇ సహకారం

>> కలిసి పని చేసేందుకు సంసిద్ధతను వ్యక్తం చేసింది. చర్చల అనంతరం నైపుణ్యాల అభివృద్ధిలో కలిసి పని చేసేందుకు ఐటిఇ, స్కిల్ యూనివర్సిటీ కీలకమైన పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. క్యాంపస్ పరిశీలన అనంతరం జరిగిన చర్చలు, సంప్రదింపుల మేరకు తెలంగాణలో స్కిల్స్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడానికి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో సింగపూర్ ఐటిఇ ప్రతినిధి బృందం తరఫున అకడిమిక్ అండ్ అడ్మిన్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ పర్వేందర్ సింగ్, ఐటీ ఎడ్యుకేషన్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్, స్కిల్ యూనివర్సిటీ విసి సుబ్బారావు సంతకాలు చేశారు. త్వరలోనే ఐటిఇ ప్రతినిధి బృందం హైదరాబాద్‌ను సందర్శించనుంది. కాగా, సిఎం రేవంత్ రెడ్డి వెంట ఐటి పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, టిజిఐఐసీ ఎండి విష్ణువర్ధన్, సిఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ విఎల్‌వి ఎస్ఎస్ సుబ్బారావు తదితరులు ఉన్నారు.

ఇక సింగపూర్ ఐటిఇ పదో తరగతి చదివే విద్యార్థుల స్థాయి నుంచి చదువు పూర్తి చేసిన యువత,ఆసక్తి ఉన్న ఏ వయసు వారికైనా పరిశ్రమలు, ఐటి సంస్థల సహకారంతో జాబ్ రెడీ శిక్షణను ఇస్తుంది. 'స్కిల్స్ ఫర్ ఫూచర్, స్కిల్స్ ఫర్ లైఫ్' అనే నినాదంతో పనిచేస్తున్న ఐటిఇ లో ప్రస్తుతం 28 వేల మంది శిక్షణ పొందుతున్నారు. మొత్తం వంద ఫుల్ టైమ్ కోర్సులకు ఆన్‌లైన్, క్యాంపస్ శిక్షణ దొరుకుతుంది. ఐటిఇకి ఐదు వేల పరిశ్రమలతో భాగస్వామ్యం ఉంది. పరిశ్రమలు తమకు అవసరమైన మానవ వనరులకు నేరుగా శిక్షణనిచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయి. అదే స్ఫూర్తితో ఏర్పాటైన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ(వైఐఎస్‌యుడాట్‌ఇన్) తన శిక్షకులకు ఐటిఇతో ట్రెయినింగ్ (ట్రెయినింగ్ ఫర్ ట్రెయినర్స్) ఇప్పించేలా ఒప్పందరం కుదుర్చుకుంది. తాజా ఎంఓయు వల్ల సింగపూర్ ఐటిఇ పాఠ్యాంశాలను (కరికులమ్) మనం ఉపయోగించుకునే వీలు కలుగుతుంది.

# రేషన్ కార్డులేని పేదలందరికీ ఆహార భద్రత కార్డులు అందిస్తాం

**అదిలాబాద్ జిల్లా అభివృద్ధి - ప్రణాళిక సమావేశంలో మంత్రి సీతక్క**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి17:** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ఆదేశించారు. నాలుగు సంక్షేమ పథకాలను పకడ్బందీగా, పారదర్శకంగా ఈనెల 26 నుండి అమలు చేస్తామన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అభివృద్ధి - ప్రణాళిక కార్యాచరణ సమావేశం జరిగింది. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. రేషన్ కార్డు లేని పేదలందరికీ ఆహార భద్రత కార్డులు అందిస్తున్నామని, భూమిలేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతలుగా రూ.12 వేలు అందిస్తున్నట్టు తెలిపారు. గ్రామస్థాయిలో జాబితాలను చదివి వినిపించి పేదలకు పథకాలు అందిస్తామని, అభివృద్ధిలో రాజకీయాలు ఉండే ప్రసక్తే లేదన్నారు. కాగా, ఆదిలాబాద్ జిల్లా ఏజెన్సీలో గిరిజనేతరులకు సాగు చేస్తున్న భూములకు రైతుబంధు పథకంతో పాటు అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు నిర్మించాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కోరారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేద కుటుంబాలను కలిపి రేషన్ కార్డులు ఇచ్చారని, ఇప్పుడు పెద్ద కుటుంబాలు చిన్న కుటుంబాలుగా విడిపోయినందున వారందరికీ రేషన్ కార్డులు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వర్షాకాలంలో బోథ్ నియోజవర్గ పరిస్థితి దయనీయంగా ఉంటుందని, రాజకీయాలకు తావు లేకుండా పారదర్శకంగా పేదలకు ఇండ్లు కట్టించి ఇవ్వాలని కోరారు. భూమిలేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయడం పట్ల ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ హర్షం వ్యక్తం చేశారు. అయితే పట్టణ ప్రాంతాల్లో కూలీలకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, ఇండ్ల స్థలాలు లేని పేదల గురించి కూడా ప్రభుత్వం పట్టించుకోవాలని కోరారు. రాజకీయ జోక్యం ఉంటే పేదలకు న్యాయం జరగదని మంత్రి సీతక్క అన్నారు. గ్రామస్థాయిలో ఇప్పటికే రాజకీయాలు మొదలయ్యాయని ఈ విషయంలో పారదర్శకత పాటించాలని సూచించారు. ఎమ్మెల్యేలు రామారావు పటేల్, మహేశ్వర్ రెడ్డి, వెడమ బొజ్జు, ఎమ్మెల్సీ దండే విట్టల్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, గడ్డం వివేక్ తో పాటు సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు గైర్హాజరయ్యారు.

## 31 నుంచి పార్లమెంటు

>> కాగానే పార్లమెంటు ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. ఈ సమావేశం జనవరి 31వ తేదీ ఉంటుంది. వెను వెంటనే అదేరోజు ఆర్థికసర్వేను ప్రవేశపెడతారు. ఆతర్వాత రెండో విడత సమావేశాలు మార్చి 10వ తేదీనుంచి ఏప్రిల్ 4వ తేదీవరకూ నిర్వహించేందుకు కేంద్రం నిర్ణయించింది. మొదటి విడత మాత్రం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపైనే చర్చలుజరుగుతాయి. అనంతరం రెండో విడత సమావేశాల్లో బడ్జెట్‌పై సమగ్ర చర్చలు నిర్వహిస్తారు.



శుక్రవారం సింగపూర్‌లో విదేశాంగ మంత్రి డా. వివిఎన్ బాలకృష్ణన్‌తో భేటీ అయిన సిఎం రేవంత్

# సింగపూర్ విదేశాంగ మంత్రితో సిఎం భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి17:** తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి సింగపూర్ పర్యటనలో ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఉన్నతాధికారుల బృందం శుక్రవారం ఉదయాన్నే సింగపూర్‌కు చేరుకుంది. తొలి రోజు పర్యటనలో భాగంగా సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఆయనతో విస్తృత చర్చలు జరిపారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, నదుల పునరుజ్జీవనం, నీటి వనరుల నిర్వహణ, హరిత ఇంధనం, పర్యాటకం, విద్య, నైపుణ్యాల అభివృద్ధి, ఐటీ పార్కుల అభివృద్ధి అంశాలపై చర్చలు జరిపారు.విస్తృత సహకారంతో పాటు పలు అంశాల్లో దీర్ఘకాలిక భాగస్వామ్యాలపై ముఖ్యమంత్రి ఈ చర్చల్లో ప్రధానంగా దృష్టి సారించారు. మూడు రోజుల సింగపూర్ పర్యటన అనంతరం స్విట్జర్లాండ్‌లోని దావోస్ వేదికగా జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సులో ముఖ్యమంత్రి బృందం పాల్గొంటుంది.

**విమానాశ్రయంలో ప్రవాసుల సందడి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని రెండు దేశాల పర్యటనకు వెళ్లిన రాష్ట్ర ప్రతినిధి బృందానికి సింగపూర్‌లో ప్రవాసులు ఘన స్వాగతంపలికారు. ముఖ్యమంత్రి వస్తున్నారనే సమాచారంతో సింగపూర్ విమానాశ్రయంలో తెలంగాణ ప్రవాసుల సందడి నెలకొంది. వారందరూ ముఖ్యమంత్రి బృందానికి స్వాగతం పలికారు. పర్యటన విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈనెల 19 వరకు సింగపూర్‌లోనే ఉండనున్న సిఎం రేవంత్ బృందం రాష్ట్రంలో పెట్టుబడుల అంశాలపై కీలక సమావేశాల్లో పాల్గొననున్నారు. ఈ పర్యటన ద్వారా తెలంగాణ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు తెలియజేశారు.

# నేడు గ్రూప్-2 ప్రాథమిక కీ విడుదల

>> అభ్యర్థులు ఈ నెల 22 సాయంత్రం 5 గంటల వరకు తెలియజేయాలని సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి గత ఏడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో టిజిపిఎస్సీ పరీక్షలను నిర్వహించిన విషయం తెలిసిందే. 2 రోజుల పాటు నాలుగు సెషన్లలో.. 4 పేపర్లతో గ్రూప్-2 పరీక్షలను నిర్వహించింది టిజిపిఎస్సీ. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో 1,368 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించారు. పరీక్షలకి 5.57 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా వారిలో సుమారు 2.47 లక్షల మంది పరీక్షలకు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో గ్రూప్-2కి సంబంధించిన ప్రాథమిక కీని నేడు(శనివారం) విడుదల చేయనున్నారు. ఈ నెల 22 వరకు అభ్యర్థుల లాగిన్‌లో ప్రాథమిక కీ, మెయిన్ ప్రశ్నా పత్రాలు అందుబాటులో ఉండనున్నాయి. ప్రాథమిక కీలో సందేహాలకు నేటి నుంచి ఈ నెల 22 వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నట్లు కమిషన్ ప్రకటనలో పేర్కొంది. అభ్యంతరాలను ఆన్‌లైన్ ద్వారా తెలపాలని కమిషన్ ప్రకటనలో స్పష్టం చేసింది. అభ్యంతరాల స్వీకరణ అనంతరం వాటిని పరిశీలించి తుది కీని విడుదల చేసి ఫలితాలను మార్చిలో విడుదల చేయడానికి కమిషన్ కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే గ్రూప్-3 ప్రాథమిక కీని విడుదల చేసిన కమిషన్.. ఈ నెల 12 వరకు అభ్యంతరాలను స్వీకరించింది. గ్రూప్-3 తుది కీని ఫిబ్రవరిలో విడుదల చేసి.. ఫలితాలను సైతం వెల్లడించడానికి టిజిపిఎస్సీ కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది.

# పసుపు బోర్డుకు ప్రత్యేక నిధులు కేటాయించాలి

**కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసిన ఎంపీ ధర్మపురి అరవింద్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి17:** ఇటీవల నిజామాబాద్ జిల్లాకు కేటాయించిన జాతీయ పసుపు బోర్డుకు ఫిబ్రవరి 1న జరిగే కేంద్ర బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. ఢిల్లీలో ఎంపీ ధర్మపురి అరవింద్ శుక్రవారం కేంద్ర ఆర్థిక మంత్రి కార్యాలయంలో మంత్రి నిర్మలా సీతారామన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో జరిగిన పరిణామాలను వివరించారు. పసుపు రైతులు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న జాతీయ పసుపు బోర్డును ప్రారంభించడం పట్ల పసుపు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

# నీటి వాటాల పాపం బిఆర్ఎస్‌దే

>> 811 టిఎంసీల్లో ఎపికి 70 శాతం, తెలంగాణకు 30 శాతం బిఆర్ఎస్ ఒప్పుకొని అన్యాయం చేస్తే, కృష్ణా జలాల్లో తెలంగాణకు 70 శాతం వాటా రావాలని, ఎపికి 30 శాతం కేటాయించాలనే వాదనను లేవనెత్తింది కాంగ్రెస్ ప్రభుత్వం. భౌగోళికంగా నదీ పరివాహక ప్రాంతానికి అనుగుణంగా, అంతర్జాతీయ నీటి ఒప్పందాల ప్రకారం తెలంగాణకు రావాల్సిన నీటి వాటాల కోసం పట్టుబట్టింది, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఆయన తెలిపారు. తెలంగాణకు దక్కాల్సిన వాటావిషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వైఖరిని కాంగ్రెస్ నిలదీసినందుకే సెక్షన్ (3) అంశం తెరపైకి వచ్చిందని ఆయన తెలిపారు. ఎన్నికలకు కొద్ది రోజుల ముందు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం టెర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ (టిఓఆర్)కు ఓకే చెప్పింది. ఇందులో బిఆర్ఎస్ గొప్పతనమేమీ లేదు. బిఆర్ఎస్ లీడర్లు చేసిందేమీ లేదు. నదీ జలాల వాటాలను తేల్చకుండా జాప్యం జరగడంలో బిఆర్ఎస్ ప్రధాన దోషి నిలబడిందని అన్నారు. కెసిఆర్ హయాంలో తెలంగాణకు అన్యాయం,ద్రోహం జరిగిందని విమర్శించారు.

కృష్ణా, గోదావరి జలాల వాటాలను కొట్లాడి తెచ్చుకోవాల్సింది పోయి.. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు భంగంవాటిల్లే నాటకాలాడింది మీరు.. తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాల్సింది పోయి.. గొప్పలు చెప్పుకోవడానికి సిగ్గుపడాలి. పోతిరెడ్డిపాడు నుంచి అదనంగా నీళ్ల తరలిస్తుంటే, అప్పుడు అధికారంలో ఉన్న హరీష్‌రావు ఎందుకు సైలెంట్‌గా ఉన్నాడు.బ్రిజేష్ ట్రిబ్యునల్ తీర్పు అవార్డు కాకుండానే ఎపి ప్రభుత్వం ఆర్డీఎస్ కుడి కాల్వ విస్తరణ పనులు చేపడితే.. ఎందుకు చర్యలు తీసుకోలేదు. 1978 గోదావరి అవార్డు ప్రకారం పోలవరం ప్రాజెక్టుకు అధికారిక అనుమతులు వచ్చిన వెంటనే నాగార్జునసాగర్ ఎగువన ఉన్న పై రాష్ట్రాలకు నీటి హక్కులు సంక్రమిస్తాయని చెబుతోంది. ఎగువ రాష్ట్రం తెలంగాణే అయినందున అక్కడ రావాల్సిన 45టిఎంసీల నీటివాటా తెలంగాణకే దక్కాలి. పోలవరం కాకుండా ఇంకా ఏదైనా కొత్త ప్రాజెక్టు ద్వారా గోదావరి నుంచి కృష్ణాకు నీటిని తరలిస్తే అంతే పరిమాణంపై రాష్ట్రాలకు వాటా ఉంటుందని బచావత్ అవార్డు తెలిపింది. పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా ఏపీకి తరలి స్తున్న 80 టీఎంసీల్లో తెలంగాణకు45టీఎంసీల వాటా దక్కాలి కదా అని అన్నారు. అప్పుడే మీరు పట్టు పడితే, నిజంగానే పోరాడితే తెలంగాణ నీటి వాటా 90 టీఎంసీలవరకు పెరిగేదికదా? ఆనీటి వాటాలు ఎందుకు తెచ్చుకోలేదు? అని ప్రశ్నించారు.

# ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు డిపాజిట్లు రావు: కిషన్‌రెడ్డి



శుక్రవారం హైదరాబాద్‌లో సంవిధాన్ గౌరవ్ అభియాన్ బిజెపి వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి17:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు రావని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్‌కు భాగస్వామ్య పక్షాలే మద్దతు ఇవ్వడం లేదని విమర్శించారు. కాంగ్రెస్‌కు ఢిల్లీలో దిక్కు లేదని కీలక వ్యాఖ్యలు చేశారు. వన్ నేషన్, వన్ ఎలక్షన్‌తో ఈ పరిస్థితి ఉండేది కాదని తెలిపారు. దేశాభివృద్ధికి కీలక నిర్ణయాలు తీసుకోవడానికి వన్ నేషన్ వన్‌ఎలక్షన్ ఎంతోసులభంగా ఉంటుందని కిషన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న ఒకే విడతలో ఎన్నికలను నిర్వహించనుండగా, ఫలితాలు ఫిబ్రవరి 8న వెలువడుతాయని ఎన్నికల సంఘం పేర్కొంది. శుక్రవారంతో నామినేషన్ల గడువు ముగుస్తుందని, 18న నామినేషన్ల పరిశీలన ఉంటుందని, 20న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుందని తెలిపారు. ఫిబ్రవరి 5 బుధవారం పోలింగ్ నిర్వహిస్తారని వివరించారు. ఫిబ్రవరి 8న ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారని తెలిపారు. తర్వాత బీజేపీ హైదరాబాద్ నగర కార్యాలయంలో జరిగిన సంవిధాన్ గౌరవ్ అభియాన్ బిజెపి వర్క్‌షాప్ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజ్యాంగం విషయంలో కాంగ్రెస్ పార్టీ తీరుచూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టుగా ఉందని, భారత రాజ్యాంగాన్ని అనేక రకాలుగా అవమానించి తమ రాజకీయ అవసరాలకు అనుకూలంగా మార్పులు చేసుకున్నా చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రధాన మంత్రి పదవిని కాపాడుకోవడం కోసం ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి దేశంలో పత్రిక స్వేచ్ఛను హరించివేయడమే కాకుండా లక్షలాది మందిని జైల్లో పెట్టి వేలాది సంస్థలను నిషేధించి అధికార దుర్వినియోగానికి పాల్పడిన నీచ సంస్కృతి కాంగ్రెస్ పార్టీది అన్నారు.

బిజెపి, నరేంద్ర మోడీ నాయకత్వంలో ఉన్నటువంటి కేంద్ర ప్రభుత్వానికి డాక్టర్ బాబా అంబేద్కర్ అన్న భారత రాజ్యాంగం అన్న అత్యంత విశ్వాసం గౌరవం అని, ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే భారత రాజ్యాంగాన్ని తన నుదుటితో నమస్కరించి పార్లమెంట్‌లో అడుగుపెట్టిన చరిత్ర మోడీది అని చెప్పారు. బిజెపికి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి అంబేద్కర్‌పై గౌరవం ఉంది వారు రచించిన రాజ్యాంగంపై విశ్వాసంఉంది కాబట్టే రాజ్యాంగం ఈ దేశంలో అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజు నుంచి వచ్చే సంవత్సరం పాటు భారత రాజ్యాంగం గౌరవ ఉత్సవాలను భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో నిర్వహించబోతున్నామన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ ప్రజల అవసరాల కోసం దేశంకోసం కొన్ని సందర్భాల్లో రాజ్యాంగంలో కొన్ని సవరణలు చేసామే తప్ప అధికారం కోసమో రాజకీయ అవసరాల కోసమో రాజ్యాంగాన్ని మార్చే సంస్కృతి మాదికాదు అని వ్యాఖ్యానించారు. ప్రధాని పదవిని రక్షించుకోవడంకోసం దేశప్రజల తీర్పుల్నిసైతం అపహాస్యం చేస్తూ ప్రభుత్వాలు రద్దు చేస్తూ రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేసినటువంటి చీకటి చరిత్ర కాంగ్రెస్ పార్టీదని ఆరోపించారు. రాజ్యాంగ విషయంలో కాంగ్రెస్ పార్టీ అనుసరించిన విధానాలు రాజ్యాంగం పట్ల కాంగ్రెస్‌పార్టీ వైఖరిని దేశ ప్రజలకు వివరిస్తామన్నారు.

# ముక్కోణపు పోటీ ఉన్నా 'మహిళల'పైనే ఫోకస్

**న్యూఢిల్లీ, జనవరి 17:** అసెంబ్లీ ఎన్నికలకు గడువు సమీపిస్తున్నకొద్దీప్రధాన రాజకీయ పార్టీలు మహిళా ఓటర్లపై ఫోకస్‌ను పెంచాయి. మద్యప్రదేశ్, మహారాష్ట్ర ఎన్నికల్లో మహిళా ఓట్లే గెలుపునకు కీలకం కావడంతో ఇపుడు బిజెపి కూడా మహిళా ఓటు బ్యాంకుపై ఫోకస్‌పెంచింది. వీటికితోడు 2015లో 67 స్థానాలు సాధించిన ఆప్‌కూడా ఇపుడు మహిళా ఓట్లపైనే గురిపెట్టి మొదటినుంచి ఎక్కువ ప్రచారం చేసింది. ఆటోకార్మికులు, మహిళా ఓట్లతో హ్యాట్రిక్ సాధించవచ్చన్న ధీమాతో ఉంది. 2020లో 62 స్థానాలు గెలిచిన ఆప్ ఈసారి కూడా 70 స్థానాల్లో మూడొంతులు స్థానాలు మావేనని చెపుతోంది. ఇదిలా ఉంటే బిజెపి కూడా ఇపుడు మహిళలకు వరాలు కురిపిస్తోంది. నెలసరి భృతి రూ.2500 తోపాటు గర్భిణీలకు 21వేలు, మొదటి బిడ్డకు ఐదు, రెండో బిడ్డకు ఆరువేలు ఇస్తామని ప్రకటించింది. ఇక ఇతరత్రా వరాలు సరేసరి. పార్టీ అధ్యక్షుడు జెపినడ్డా స్వయంగా ఈ హామీలు గుప్పించారు.ఇక కాంగ్రెస్‌పరంగాచూస్తే మహిళలకు బస్సుల్లో ఉచితప్రయాణం, ఇంట్లో పెద్దదిక్కు అయిన మహిళ పరంగా నెలసరి 2500 భృతితోపాటు రేషన్‌కిట్‌కూడా అందిస్తామని ప్రకటించింది.అధికారం చేపట్టిన కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో మహిళా ఓటర్లే కీలకంగా నిలవడంతో శతాధిక వర్ష పార్టీ కూడా ఇపుడు మహిళా ఓటుబ్యాంకుపై ఫోకస్‌పెంచింది. దీనికితోడు అధికారంలోకి వచ్చిన రాష్ట్రాల ముఖ్యనేతలు, ముఖ్యమంత్రులతో ప్రచారాలనుకూడా చేస్తోంది. ఇక అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీపార్టీకూడా ముందునుంచి మహిళలు, యువత, కార్మిక ఓటుంబ్యాంకుపైనే దృష్టిపెట్టింది. ఆటోడ్రైవర్లకు పదిలక్షల బీమానుంచి ఆరోగ్యబీమా పెంపు, మహిళలకు నెలసరి రూ.2100 నగదు సాయం అందిస్తామని ప్రకటించింది. ఢిల్లీ ముఖ్య ఎన్నికల అధికారి గణాంకాలప్రకారం చూస్తే మొత్తం ఓటర్లలో 46 శాతం అంటే 71 లక్షలమంది మహిళలే ఉన్నారు. అందువల్ల ఇపుడు గెలుపు ఓటములు నిర్ణయించేది మహిళా ఓటర్లేనని ఈ మూడు రాజకీయ పార్టీలు బలంగా విశ్వసిస్తున్నాయి.

# మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు అరుదైన గౌరవం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి17:** రాష్ట్రంలోని మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు అరుదైన గౌరవం దక్కింది. వరల్డ్ మోనుమెంట్స్ ఫండ్(డబ్ల్యుఎంఎఫ్) జాబితాలో చోటు దక్కింది. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు ఆవశ్యకతను డబ్ల్యుఎంఎఫ్ గుర్తించింది. మూసీని ప్రక్షాళన చేయకపోతే ఉస్మానియా ఆసుపత్రి, హైకోర్టు,సెంట్రల్ లైబ్రరీ,సిటీ కాలేజ్,మహిళా యూనివర్సిటీ,ఇతర చారిత్రక కట్టడాలకు మూసీ కాలుష్యంతో ముప్పు పొంచి ఉందని పేర్కొంది. మూసీ పునరుజ్జీవనం ప్రాజెక్టుతో చారిత్రక కట్టడాల పరిరక్షణకు మార్గం సుగమమవుతోందని డబ్ల్యుఎంఎఫ్ స్పష్టం చేసింది. ఇప్పటికే మూసీ ఎఫ్‌టిఎల్,బఫర్ జోన్లకు సంబంధించిన మార్కింగ్ చేయడంతో పాటు ఇండ్లను కూడా ఖాళీ చేయించిన విషయం తెలిసిందే. దీంతో ఆ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ పనులు కూడా జరుగుతున్నాయి. మెయిన్ హార్డ్ ఏజెన్సీతో మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ 4 డిసెంబర్ 2024న ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే.

# గ్రామాధికారుల నియామకం

>> ఉన్నవారి జాబితా, నివాస స్థలంలేని వారి జాబితా రెండు జాబితా లను గ్రామసభల్లో పెట్టాలని అధికారులకు సూచించారు. దశల వారీగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు.విలేజీ రెవెన్యూ వ్యవస్థకు సంబంధించి ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తామని ఇందుకోసం విఆర్వో, విఆర్ఎ నుంచి అర్హులైన వారిని ఎంపిక చేసి ప్రత్యేకంగా పరీక్ష నిర్వహించాలని, ఈ పరీక్షకు సంబంధించిన విధివిధానాలను తక్షణమే రూపొందించి పరీక్ష నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 450 మంది సర్వేయర్లు ఉన్నారని అదనంగా మరో వెయ్యి మంది సర్వేయర్లు అవసరమున్న నేపథ్యంలో సర్వేయర్ల ఎంపికకు కావలసిన ప్రణాళిక తయారు చేయాలని ఎంపిక విధానం పారదర్శకంగా ఉండాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, హౌసింగ్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.పి. గౌతమ్, జిహెచ్ఎంసీ కమీషనర్ ఇలంబర్తి, సిఎంఆర్‌వో డైరెక్టర్ మకరంద్ తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 18-01-2025, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
పంచమి పూర్తి
పుబ్బ మ.2.50
వర్జ్యం : రా.10.50-12.37
దు.ఉ.6.49-8.22
శుభసమయం: ఉ.7.00-7.40
సా.3.20-4.30
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం** : గతస్మృతులను గుర్తుకు తెప్పించే సంఘటనలు జరుగుతాయి. రహస్య సమాచారము తెలుస్తుంది.

**వృషభం** : పథకము ప్రకారము పనులను ప్రారంభిస్తారు. జీవిత భాగస్వామి సలహాలను ఆచరణలో పెడతారు.

**మిథునం**: దీర్ఘకాలిక కోర్టుకేసుల నుండి బయటపడతారు. మానసిక ప్రశాంతత పొందుతారు.

**కర్కాటకం** : ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. మాటల చాతుర్యంతో అందరినీ ఆకట్టుకుంటారు.

**సింహం**: సహోదరీ వర్గానికి మీ వంతు సహాయ సహకారాలను అందిస్తారు. భూవివాదాలు తీరుతాయి.

**కన్య** : రాజకీయ రంగాలలోని వారికి అనుకూలంగా వుంటుంది. వ్యాపారంలో లాభాలు పొందుతారు.

**తుల** : వృత్తిపరంగా కొత్త విశేషాలు తెలుసుకుంటారు. కళలు, వైద్య రంగాలలోని వారికి అనుకూలం.

**వృశ్చికం**: సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**ధనుస్సు**: కుటుంబసభ్యులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. మీ శత్రువర్గం పై మీరు విజయం సాధిస్తారు.

**మకరం**: విలాసవంతమైన జీవితాన్ని గడపడానికి గాను ఉవ్విళ్ళూరుతారు. వస్తు, వస్త్ర లాభాలు.

**కుంభం**:రావలసిన బకాయిలు కొంతవరకు చేతికంది వస్తాయి. వాహన సౌఖ్యం.

**మీనం** : పలుకుబడి కలిగిన వ్యక్తులను కలుసుకొని సహాయం పొందుతారు. వైద్యుని మార్పుచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బీదర్, అఫ్జల్‌గంజ్ కాల్పులు బీహార్ ముఠా జరిపినవే..

## గజదొంగ అమిత్‌కుమార్ గ్యాంగ్ కోసం
## 4 రాష్ట్రాల పోలీసుల వేట

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** కర్ణాటకలోని బీదర్‌లో ఎటిఎం వద్ద జరిగిన దోపిడీ, సెక్యూరిటీ గార్డు కాల్చివేత, నగరంలోని అఫ్జల్‌గంజ్ వద్ద ట్రావెల్స్ బస్సులో జరిగిన కాల్పుల ఘటనకు కారణం బీహార్ ముఠాగా పోలీసులు నిర్ధారించారు. ఆ రాష్ట్రంలో అనేక దోపిడీలు, హత్యలు, అరాచకాలకు పాల్పడిన అమిత్ కుమార్ ముఠా ఈ రెండు నేరాలకు పాల్పడినట్లు పోలీసులు తేల్చారు. ఈ ముఠాను పట్టుకునేందుకు తెలంగాణతోపాటు కర్ణాటక, బీహార్, ఛత్తీస్‌గఢ్ పోలీసులు వేట ప్రారంభించారు. అమిత్‌కుమార్ ముఠాను పట్టుకునేందుకు పది ప్రత్యేక బృందాలను రంగంలో దించిన పోలీసులు హైదరాబాద్‌లో వీరికి ఎవరైనా సహకరించి వుంటారా? అనే కోణంలో విచారణ ప్రారంభించారు. గురువారం ఒక్క రోజులో గంటల వ్యవధిలో మొదట బీదర్‌లో ఎటిఎం వద్ద నగదు నింపేందుకు వచ్చిన సిబ్బందిపై ఉదయం పదిన్నర గంటలకు బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు కాల్పులు జరిపి 93 లక్షల నగదుతో ఉడాయించడం కర్ణాటకలో సంచలనం రేపింది. ఈ ఘటనలో ఎటిఎంలో నగదు నింపేందుకు వచ్చిన గిరి వెంకటేష్ అనే ఉద్యోగి మరణించగా మరొకరు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో కోలుకుంటున్నాడు. ఇద్దరు నేరగాళ్లు బైక్‌పై కొద్దిదూరం వచ్చి అనంతరం దానిని రోడ్డు పక్కన వదిలేసి బస్సులో నేరుగా హైదరాబాద్‌కు వచ్చారు. రాత్రి ఏడు గంటల 20 నిమిషాలకు వీరు ఛత్తీస్‌గఢ్‌లోని రాయపూర్‌కు రోషన్ ట్రావెల్స్‌లో టికెట్ బుక్ చేసుకుని మొదట మినీబస్ ఎక్కారు. ఆ బస్సులో వున్న జహంగీర్ అనే ఉద్యోగికి అనుమానం వచ్చి వీరి లగేజీని చూడగా కట్టలకొద్ది నగదు కనిపించడంతో అనుమానం వచ్చి కిందకు దిగమని కోరాడు. అయితే వారు జహంగీర్‌పై కాల్పులకు దిగి పారిపోయారు. గాయపడిన జహంగీర్ ఆసుపత్రిలో కోలుకుంటున్నాడు.

కాగా అమిత్ కుమార్ ముఠాపై బీహార్‌తోపాటు కర్ణాటక, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో 50కిపైగా కేసులు నమోదైనట్లు తేలింది. అఫ్జల్‌గంజ్‌లో కాల్పుల ఘటన తరువాత ఇద్దరు నేరగాళ్లు ట్యాంక్‌బండ్ వరకు ఆటోలో ప్రయాణించి అక్కడి నుంచి రాయ్‌పూర్ మీదుగా బీహార్‌కు ఉడాయించి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ముఠా కోసం హైదరాబాద్ పోలీసులు పది ప్రత్యేక బృందాలను రంగంలో దింపారు. ఇందులో కొన్ని బృందాలు కర్ణాటక, బీహార్‌కు వెళ్లాయి. అమిత్ కుమార్ ముఠాకు సంబంధించి కీలక సమాచారం సేకరించిన హైదరాబాద్ పోలీసులు ఇందులోని నేరగాళ్ల కోసం వేట ప్రారంభించారు. అమిత్ కుమార్ ముఠా నేరాలు చేసిన తరువాత కొన్నిసార్లు మద్యం సేవించే అలవాటు వుండడంతో పాటు సమీపంలో ఎక్కడైనా సెక్స్ వర్కర్ల అడ్డాలు వుంటే అక్కడకు వెళ్లి జల్సాలు చేసే అలవాటు కూడా వుందని సమాచారం అం దడంతో ఆ దిశగా పోలీసులు దర్యాప్తు చేబట్టారు. ఇదే సమయంలో బీహార్‌లోని తన సొంత గ్రామంతో పాటు సమీప గ్రామాలలో ఆశ్రయం కోసే అలవాటు ఓ అమిత్ కుమార్ ముఠాకు వుందని పోలీసులకు సమాచారం అందింది. ఇతని ముఠాలో 20 మంది వరకు నేరగాళ్లు వున్నట్లు పోలీసులు సమాచారం సేకరించారు. వీరంతా విడతల వారీగా నేరాలకు పాల్పడుతుంటారని తెలిసింది. ఇదే సమయంలో ఎక్కడ నేరం చేయాలనే దానిపై ముందుగానే పక్కాగా స్కెచ్ వేసి, అంతే పక్కాగా దానిని అమ లు చేయడం అమిత్ కుమార్ ముఠా ప్రత్యేకతగా పోలీసులు గుర్తించారు. ఈ ముఠా పాల్పడిన అనేక నేరాల్లో కొందరు అమాయకులు మరణించినట్లు తేలింది. ఇందు లో బ్యాంకు, ఎటిఎంలలో నగదు నింపే ఉద్యోగులే ఎక్కువగా వున్నారని తెలిసింది. కాగా అమిత్ కుమార్ ఆచూకీ కోసం కొందరు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ ప్రారంభించారు. ఉన్నతాధికారులు కాల్పుల ఘటనను తీవ్రంగా పరిగణిస్తు ఒడడంతో క్షేత్రస్థాయిలో వున్న అధికారులు గాలింపు ముమ్మరం చేశారు.

### అమెరికా, ఖతార్ మధ్యవర్తిత్వంతో

## ఇజ్రాయెల్, హమాస్‌ల మధ్య కుదిరిన సయోధ్య!

**జెరూసలెం, జనవరి 17:** అమెరికా, ఖతార్ మధ్యవర్తిత్వంతో ఇజ్రాయెల్, హమాస్‌ల మధ్య సయోధ్య కుదిరింది. బందీలను విడుదల చేయడానికి ఇరువర్గాల మధ్య ఒప్పందం చివరి దశకు చేరుకుందని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది. ఈ మేరకు ఇజ్రాయెల్



మీడియాలో వార్తలు వచ్చాయి. కాల్పుల విరమణ ఒప్పందానికి అడ్డుగా మారిన చిక్కులను మధ్యవర్తులు తొలగించినట్లు పేర్కొంది. అలాగే కేబినెట్ సమావేశం అనంతరం ఈ ఒప్పందాన్ని ఆమోదించేందుకు ఇజ్రాయెల్ ప్రభుత్వం సమావేశమవుతుంది. కేబినెట్ ఈ ఒప్పందాన్ని ఆమోదిస్తే ఆదివారం నుంచి ఇది అమలుకావచ్చని తెలుస్తోంది. బందీల విడుదలకు ప్రతిగా ఇజ్రాయెల్ పాలస్తీనా ఖైదీలను విడిచిపెట్టనుంది. తర్వాత పూర్తిస్థాయిలో యుద్ధాన్ని ముగించేందుకు నిబంధనలు ఖరారు కానున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ ఒప్పందం విషయమై ఇప్పటికే బందీల కుటుంబాలకు సమాచారం ఇచ్చినట్లు ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపుదాడి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 1200 మందికి పైగా ఇజ్రాయెల్ పౌరులు చనిపోగా, 250 మందిని హమాస్ మిలిటెంట్లు బందీలుగా చేసుకున్నారు. దీంతో హమాస్‌పై ఇజ్రాయెల్ భీకరంగా విరుచుకుపడింది. హమాస్ అగ్రనేత ఇస్మాయెల్ హనియా, అక్టోబర్ 7 నాటి ఘటనకు సూత్రధారి యహ్యా సిన్వార్‌తో పాటు కీలక నేతలను హతమార్చింది. గాజాపై ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో 46,000 మందికిపైగానే పాలస్తీనీయులు మృతి చెందారు.

# కుష్టు వ్యాధి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

### ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి

**విజయవాడ.జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా జన వరి 20 తేదీ నుండి ఫిబ్రవరి 2 వరకు జరిగే రెండవ సారి లెప్రసి కేస్ డిటెక్షన్ క్యాంపైన్ (ఎల్‌సిడిసి)లో ఇంటింటి సర్వే నిర్వ హిం చాలని ప్రజా ఆరోగ్య. కుటుంబ సంక్షేమం సంచాలకులు డాక్టర్ కె. పద్మావతి తెలిపారు. ఈ కార్యాక్రమంలో అర్బన్ ఏరియా , గిరిజన ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలు అని తేడా లేకుండా ప్రతి ఒక్కరిని ఆశా మరియు ఎఎన్ ఎం పరీక్షించి అనుమానిత కేసులను దగ్గర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారికి పరిక్ష నిమిత్తం రెఫెర్ చేయాలన్నారు. శరీరం పై స్పర్శ లేని రంగు మారిన మచ్చలు , కళ్ళు, కాళ్ళు చేతులు అంగ వైకల్యం ఉన్నచో ఆశా మరియు ఎఎన్ ఎం దగ్గర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రెఫెర్ చేసి వైద్య అధికారి నిర్ధారణ తరువాత ఎండిటీ మందులు ఉచితంగా ఇస్తారని తెలిపారు. మొదటి మచ్చ రూపంలో ముం దుగా గుర్తించగలిగితే కుష్ఠ వ్యాధి పూర్తిగా నయం అవడమే కాకుండా , అంగవైకల్యం రాకుండా అరికట్టవచ్చే విషయాన్ని కర పత్రాల ద్వారా ప్రతి ఇంటికి చేరేలా, అలాగే ప్రధాన కూడళ్ల వద్ద బ్యానర్లను ప్రదర్శించే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు.



# పదేళ్ల కెసిఆర్ పాలనలో అన్నీఅక్రమాలే..!

### బిడ్డ లిక్కర్ కేసులో.. కొడుకు ఈ కార్ రేసు కేసులో

### స్థానికసంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలి: ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** 10ఏళ్ల కేసీఆర్ పాలనలో అవినీతి, అక్రమాలు రాజ్యమేలయని, ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బిడ్డతీహార్ జైలుకు వెళితే... రేపో మాపో కొడుకు ఈ కార్‌రేసు కేసులో జైలుకు వెళ్ళానున్నాడని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం రఘునాథపల్లి మండలం నిడిగొండ సత్యసాయి గార్డెన్స్‌లో శుక్రవారం నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ గత 10ఏళ్ల కేసీఆర్ పాలనలో అన్నీ అవినీతి, అక్రమాలు రాజ్యమేలయని ఆరోపించారు. కల్వకుంట్ల కుటుంబంలో ఎంతోమందిపై కేసులు ఉన్నాయని, ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బిడ్డ తీహార్ జైలుకు వెళితే.. రేపో మాపో కొడుకు ఈకార్ రేసు కేసులో జైలుకు వెళ్ళానున్నాడని ఆరోపించారు. నేను నీకు ఇస్తా.... నువ్వు నాకు ఇవ్వు అనే విధంగా అవినీతికి పాల్పడిన కేటీఆర్ ఇది క్విడ్ ప్రోకో కిందకు రాదా అని కడియం ప్రశ్నించారు. ఇక మరో ఎమ్మెల్యే సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడని, డిగ్రీ కళాశాల, 100పడకల అస్పత్రి నేనే తీసుకువచ్చానని అంటున్నాడని అలా అనడానికి కొంచెమైన సిగ్గు ఉండలాని ఆగ్రహం వ్యక్తంచేశారు. మనపై జరుగుతున్న దాడిని ప్రతిగటించాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు.

**నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా కృషి**

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రతీఎకరానికి దేవాదుల ఎత్తిపోతల పథకంద్వారా రెండు పంటలకు సాగునీరు అందించడానికి అహర్నిశలు కృషి చేస్తున్నాని తెలిపారు. గత పదేళ్లుగా సాగునీటి కాలువలను పట్టించుకోలేదని దింతో పూడిక నిండి, చెట్లు పెరిగి నిరూపయోగంగా మారాయన్నారు. కాలువలు మారమ్మత్తు చేయడానికి 6నెలలుగా వెంటపడుతున్నా ఇంకా కొలిక్కిరాలేదని వెల్లడించారు.

**స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలి**

స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. ప్రజలలో ఉంటూ ప్రజామద్దతు ఉన్నవారికే అవకాశం లభిస్తుందని ఆయన స్పష్టంచేశారు. ప్రజలలో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, కాంగ్రెస్ జెండా భుజాన వేసుకున్న వారే నాకు బంధువులు, ఆత్మీయులని పేర్కొన్నారు.

కార్యక్రమంలో సభ అధ్యక్షులు కోళ్ల రవి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు లావణ్య, బనుక శివరాజ్, గుడి వంశీధర్‌రెడ్డి, బొల్లంనాగేందర్, దూసరి గణపతి, బోయిని రాజు, మండల పార్టీ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా మండల యువజన నాయకులు సమన్వయ కమిటీ సభ్యులు మహిళా కాంగ్రెస్ సభ్యులు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగుపడుతున్న సైఫ్‌అలీఖాన్ ఆరోగ్యం



### రెండు మూడురోజుల్లోనే డిశ్చార్జి
### ఇంట్లోని వారి సాయంతోనే ఆగంతకుని చొరబాటు!
### దర్యాప్తులో వెల్లడవుతున్న సందేహాలు
### పోలీసుల అదుపులో ఆగంతకుడిని పోలి ఉండే కార్పెంటర్

**ముంబయి, జనవరి 17:** దోపిడీ దొంగ కత్తిపోట్లకు గురయిన బాలీవుడ్ నటుడు సైఫ్‌ఆలీఖాన్ లీలావతి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలు కుం టున్నాడు. ప్రస్తుతం ఆరోగ్యపరిస్థితి మెరుగు పడిందని రెండు మూడు రోజుల్లోనే డిశ్చార్జి చేయవచ్చని వైద్యులు చెపుతున్నారు. ఐసియు నుంచి ప్రత్యేక వార్డుకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు న్యూరోసర్జన్ తెలిపారు. 54 ఏళ్ల నటుడికి మొత్తం ఆరు కత్తిగాయాలు అయ్యాయి. ఆతని మెడభాగంతోపాటు వెన్నె ముకకు కూడా అత్యవసర శస్త్రచికిత్సలు చేసారు. వెన్ను ప్రాంతంలో దిగబడిన 2.5 అంగుళాల కత్తి మొనను కూడా తొలగించారు. బాంద్రా నివాసంలో చొరబాటుదారుడు కత్తితో బెదిరించడంతో సల్మాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం ఆయన చికిత్సకు స్పందిస్తున్నారని, రెండుమూడురోజుల్లోనే డిశ్చార్జిచేయవచ్చని కూడా న్యూరో సర్జన్ నితిన్ డాంగే అన్నారు. వెన్నుప్రాంతంలో జరిగిన గాయం నుంచి బయటపడటం ఆయన అదృష్టమని లీక్‌అవుతున్న ద్రవాలను కట్టడిచేసామని అన్నారు. ఇదిలా ఉండగా ముంబయి పోలీసులు ఒకకార్పెంటర్‌ను అదుపులోకి తీసుకున్నారు. రెండురోజులక్రితం ఈ సంఘటన జరగడానికి ముందు సైఫ్ ఆలీఖాన్ ఫ్లాట్‌లో పనిచేసినట్లు పోలీసులు తేల్చారు. వారిస్ ఆలి సల్మానిని బాంద్రాపోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి ప్రశ్నించారు. అయితేఆతడు ముందురోజు జరిగిన చొరబాటుదారుడిగానే ఉన్నాడు. కానీ ఆతడు కాదని పోలీసులు ఇప్పటికీ నిర్ధారించలేదు. ఆతడిని పనిలోకి తెచ్చిన కాంట్రాక్టరును పోలీసులు ఒత్తిడిచేయడంతో ఆతడిని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చాడు. బాంద్రా రైల్వేస్టేషన్‌వద్ద సైఫ్‌ను పొడిచిన వ్యక్తి తారట్లాడినట్లు పోలీసులు సిసిటివి ఫుటేజిలో గుర్తించారు. దుస్తులు మార్చేసుకని తప్పించుకున్నాడని, మొత్తం 20 పోలీసు బ1ందాలు ఆతనికోసం పనిచేస్తున్నట్లు తెలిపారు. వాసాయి, నలసోపారా ప్రాంతాల్లో విస్తృత గాలింపుచేస్తున్నారు. సత్‌గురుషారన్ అనే 12 అంతస్తులభవనం బాంద్రాలోని ఇదే ఇంట్లో నాలుగు అంతస్తుల్లో సైఫ్ నివసిస్తున్నాడు. పనిచేసే సిబ్బందితో పరిచయం ఉండి ఉంటుందని అందువల్లనే సులువుగా ఇంట్లోకి ప్రవేశించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే లాబీలోని సిసిటివి కేమేరాలనుంచి నిందితుడు తప్పించుకున్నాడంటే ఇంట్లోని వారి సహకారంఎ ంతో ఉండి ఉంటుందని పోలీసులు చెపుతున్నారు. పొరుగుననే ఉన్న ఇంటి కాంపౌండ్‌ను దూకి ఆ తర్వాత అగ్నిమాపక యంత్రాలకు వాడే షాఫ్ట్ బెల్ట్‌సాయంతో పైకి వచ్చినట్లుచ ఎపుతున్నారు. సిసిటివిలో చొరబాటుదారుడు ఆరో అంతస్తులో ఉన్నట్లు గుర్తించారు. అక్కడినుంచే పారిపోయేందుకు కృషిచేసాడని దర్యాప్తు అధికారుల అంచనా. అగ్నిమాపక బెల్ట్‌సాయంతోనే నిందితుడు పరారయినట్లు చెపుతున్నారు.

# క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో యువకుడు మృతి



విజయ్‌రెడ్డి(ఫైల్)

### బౌలింగ్ చేస్తుండగా ఘటన

**కూసుమంచి, జనవరి 17, ప్రభాతవార్త:** క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో యువకుడు మృతి చెందిన ఘటన ఖమ్మం జిల్లా కూసుమంచి మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన ఆస్నాం విజయ్‌రెడ్డి (24) స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల మైదానంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న ఓ క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో పాల్గొన్నాడు. ఉదయం క్రికెట్ పోటీలు ప్రారంభమైన సమయంలో క్రికెట్ ఆడుతూ మైదానంలో కుప్పకూలిపోయాడు. స్థానికులు గమనించి సమీపంలోని ఓ ప్రథమ చికిత్స కేంద్రానికి తరలించగా అప్పటికే విజయ్ పరిస్థితి విషమించి, ఖమ్మంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలిం చగా అక్కడి వైద్యులు పరీక్షించి మృతి చెందాడని తెలిపారు.

# వైరా సబ్‌రిజిస్ట్రార్ సస్పెన్షన్

**వైరా, జనవరి 17, ప్రభాతవార్త:** వైరా సబ్ రిజిస్ట్రార్ బి.రామచంద్రయ్యను సస్పెండ్ చేస్తూ స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వేదికగా భారీగా అక్రమ రిజిస్ట్రేషన్లు చేశారనే కొణిజర్ల మండలంలోని ఓస్థిరాస్తి వెంచర్‌కు చెందిన స్థలాలను గత నెల28న అర్ధరాత్రి వరకు రిజిస్ట్రేషన్లు చేయడమే కాకుండా ఐదు స్థలాలను డబుల్ రిజిస్ట్రేన్లు చేశారనే కారణంతో ఆయనను సస్పెండ్ చేస్తున్నట్లు సంబంధిత శాఖ కమిషనర్ జ్యోతి బుద్ధప్రకాశ్ ఉత్తర్వుల్లో వెల్లడించారు. కొణిజర్ల సమీపంలోని స్తిరాస్థి వెంచర్ వ్యవహారంలో భూ యజమానులు, డవలపర్ మధ్య తలెత్తిన విభేదాల కారణంగా వివాదం రాజుకుంది. డిసెంబరు 28 రాత్రి వరకు జరిగిన రిజిస్ట్రేషన్‌లో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు ఫిర్యాదులు అందాయి.

# క్రీడల్లో తెలంగాణ యువత ప్రతిభతో రాణించాలి

### ఆస్ట్రేలియా పర్యటనలో పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** తెలంగాణలో క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ఫోర్త్ సిటిలో ఏడువందల ఎకరాలు కేటాయించి యువత ప్రతిభతో రాణించే విధంగా మౌళిక వసతులు కల్పనకు ఆస్ట్రేలియా ప్రతినిధుల సహాయసలహాలు తీసుకొంటామని టిపిసిసి చీఫ్ రాష్ట్రకరాటే అధ్యక్షుడు మహేష్‌కుమామర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఆస్ట్రేలియా విక్టోరియా రాష్ట్రంలోని మెల్‌బోర్న నగరంలో ప్రభుత్వ అధికారుల ప్రతినిధి బృందంతో సమావేశమైనారు. క్రీడలకు ఆస్ట్రేలియా ప్రభు త్వం ఏవిధమైన శిక్షణ ఇస్తున్నారో అడిగి తెలు సుకు న్నారు. క్రీడాప్రాంగణంలో మౌళిక వసతులపై కూడా అధ్యయనం చేశారు.

తెలంగాణ ప్రభుత్వ సలహాదారు జీతేందర్‌రెడ్డి, స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్స్ఎండి సోనిబాల, హాకీ ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ మహ్మద్ ఫహీమ్ ఖురేషి, రాజ్యసభ సభుయడు అనిల్ కుమార్ యాదవ్‌లు క్రీడల కోసం అక్కడి ప్రభుత్వాలు యువతకు అందిస్తున్న సహాయసహకారాలను తెలుసుకొన్నారు. ముఖ్యంగా అకాడమిక్‌గా క్రీడలను ఎలా అభివృద్ధి పరు చాలో అదేవిధంగా మరోవైపు చదువును కూడా ఏలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించేం దుకు వీలుగా ప్రతిఅంశాన్ని వారు సంయుక్తంగా అధ్యయనం చేశారు.

# డిజిపి కార్యాలయ ఉద్యోగులకు బిఎల్‌ఎస్‌లో శిక్షణ

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** గుండెపోటుతో ఆకస్మికంగా కుప్పకూలే వారికి సేవలందించి వారు వెంటనే కోలుకునేలా చేసేందుకు ఉద్దేశించిన బేసిక్ లైఫ్ స పోర్టు (బిఎల్‌ఎస్) కార్యక్రమం డిజిపి కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జరిగింది. డిజిపి కార్యాలయ ఉద్యో గులకు ఉద్దేశించిన ఈ కార్యక్రమాన్ని శాంతి భద్రతల అ దనపు డిజి మహేష్ భగవత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిపి కార్యాలయ ఉద్యోగులకు ఆరోగ్యంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ఆక స్మికంగా అనారోగ్యానికి గురైన వారి విషయంలో ఎలా వ్యవహరించాలనే దానిపై బిఎల్‌ఎస్ కార్యక్రమం చేబట్టినట్లు తెలిపారు.

ఇందులో ముఖ్యమైనది కార్డి యోపల్మనరీ రెససిటేషన్ (సిపిఆర్) ఎలా చేయాలనే దానిపై వివరించడమని ఆయన తెలిపారు. రాష్ట్రంలో అనేకచోట్ల ప్రజలు రహదారులపై కుప్పకూలిన సమ యంలో ఆయా ప్రాంతాల పోలీసులు సిపిఆర్ చేసి వారి ప్రాణాలు కాపాడిన ఉదంతాలున్నాయని ఆయన అన్నారు. బిఎల్‌ఎస్‌లో వైద్యులు నేర్పించే అన్ని అంశాలను పోలీసు శాఖకు చెందిన వారు నేర్చుకుని, అత్యవసర సమయాలలో సాటివారిని కాపాడేందుకు వాడాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో యశోద ఆస్పత్రి వైద్యులు డాక్టర్ సురేష్, డాక్టర్ స్నేహ, డాక్టర్ సుజిత్ తమ సహచర వైద్యులతో డిజిపి కార్యాలయ ఉద్యోగులకు సిపిఆర్‌తో పాటు ఇతర అంశాలపై మెళకువలను నేర్పించారు.

# అనుమతి లేకుండా కొత్త సినిమాలు ప్రదర్శిస్తే కఠినచర్యలు

### ఎఫ్‌డిసి చైర్మన్ దిల్‌రాజు హెచ్చరిక

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** ప్రైవేటు బస్సులు, ప్రజా రవాణా వాహనాలు, లోకల్ కేబుల్ ఛానల్స్‌లో ముందస్తుగా ఎలాంటి అనుమతి లేకుండా కొత్త సిని మాలను అక్రమంగా ప్రదర్శిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్‌రాజు ఒక ప్రకటనలో హెచ్చరిం చారు. ప్రజారవాణా వాహనాలు, లోకల్ ఛానల్స్‌తో పాటు, ఆన్‌లైన్, సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్‌లలో ఎలాంటి అనుమతి లేకుండా చాలా సినిమాలు ప్రదర్శి స్తున్నారని తెలుగు ఫిలిం ఛాంబర్ ఈ మేరకు తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ దృష్టికి తీసుకొచ్చిందని పేర్కొన్నారు.

# మాసాబ్‌ట్యాంక్ పోలీసుల ఎదుట విచారణకు హాజరైన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** బంజారా హిల్స్ పోలీసుల విధులకు ఆటంకం కలిగించారనే అభియోగంపై నమోదైన కేసులో హుజూరాబాద్ ఎంఎల్ఎ కౌశిక్ రెడ్డి శుక్రవారం నాడు మాసాబ్ ట్యాంక్ పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. గత డిసెంబర్ నాలుగవ తేదీన బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌కు ఫోన్ ట్యాపింగ్ కేసు విషయమై ఫిర్యాదు చేసేందుకు కౌశిక్ రెడ్డ వెళ్లగా ఆ సమయంలో ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ అత్యవసర పనులపై బయటకు వెళున్నారు. ముందు తన ఫిర్యాదును తీసుకుని విచారించాలని కౌశిక్ రెడ్డి ఇన్‌స్పెక్టర్ వాహనానికి తన వాహనం అడ్డుపెట్టి ఆయనతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఇన్‌స్పెక్టర్ విధులకు ఆటంకం కలిగించా రనే అభియోగంతో కౌశిక్ రెడ్డిపై బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. దీనిపై కౌశిక్ రెడ్డికి నోటీసులు ఇచ్చి విచారణకు మాసాబ్‌ట్యాంక్ పోలీసుల ఎదుట హాజరు కావాలని ఆదేశించారు.

బంజారాహిల్స్ ఘటనపై విచారించేందుకు మాసాబ్‌ట్యాంక్ ఇన్‌స్పెక్టర్ పరశురాంను విచారణాధికారిగా నియమించారు. వాస్తవానికి మూడు రోజుల ముందుగానే కౌశిక్ రెడ్డి ఈ విచారణ కు హాజరు కావాలసి వున్నా హుజూరాబాద్ పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసులో అక్కడికి విచారణకు వెళ్లవలసి వుండడంతో వాయిదా పడింది. శుక్రవారం ఉదయం పదిన్నర గంటల సమయంలో కౌ శిక్ రెడ్డి మాసాబ్‌ట్యాంక్ ఇన్‌స్పెక్టర్ పరశురాం ఎదుట న్యాయవాదితో కలిసి విచారణకు హాజరయ్యా రు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డిని ఇన్‌స్పెక్టర్ పరశురాం అరగంటకు పైగా విచారించారు. బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ విధు లకు ఆటంకం కలిగించిన ఘటనకు సంబంధించి ఆ రోజున ఏం జరిగిందనే దానిపై ఇన్‌స్పెక్టర్ పరశురాం కౌశిక్ రెడ్డిని ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. దీని తరువాత కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తాను ఎలాంటి తప్పు చేయలేదని తెలిపారు. పోలీసుల విచారణకు పూర్తిగా సహకరిస్తానని తెలిపారు.

# ఎసిబి వలలో డిండి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్


### లంచం ఇవ్వందే కళ్యాణలక్ష్మి ఫైల్‌పై సంతకం పెట్టకుండా మొరాయింపు



**డిండి, జనవరి 17, ప్రభాతవార్త:** కళ్యాణలక్ష్మి ఫైల్ పై సంతకం పెట్టకుండా పలుమార్లు బ్రతిమిలాడిన కని కరించని డిండి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్యాంనాయక్. శుక్రవారం రోజున ఉదయం హైదరాబాద్ హస్తినా పూర్‌లోని ఆయన నివాసంలో రూ.5వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాల ప్రకారం డిండి మండల పరిధిలోని పడమటి తండాకు చెందిన బాధితుడు తన కూతురు వివాహమై 2 సంవత్సరాలు పూర్తికావస్తుంది సంవత్సరం క్రితం కళ్యాణలక్ష్మీ ఫైల్ ఆర్ఐ కు బాధితులు అప్పగించారు. అప్పటినుంచి నేటి వరకు ఫైలు ముందుకు పోకపోగా రూ.10,000లు లంచం డిమాండ్ చేశారు. బాధితుడు తాను ఆటో డ్రైవర్ని ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నానని, తన దగ్గర మీరు అనుకున్నంతగా నేను ఇచ్చుకోలేనని పలుమార్లు బ్రతిమిలాడిన ప్రయోజనం లేకపోయింది. దీంతో విసిగిపోయిన బాధితుడు ఈనెల 9వ తారీఖున ఏసీబీ నల్గొండ ఆఫీసులో పిటిషన్ ఇవ్వడంతో వారు ఎంక్వయిరీ చేసి శుక్రవారం రోజున ఉదయం 8:15 నిమిషాలకు హైదరాబాదులోని హస్తినాపూర్లో ఆర్ఐ శ్యాం నాయక్ ఇంట్లో 5000 రూపాయలు లంచం తీసుకుంటూ నల్గొండ రేంజ్ డిఎస్పి ఎసిబి ఎం.జగదీష్ చందర్ ఆధ్వర్యంలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగింది. వారి వెంట నల్గొండ ఏసీబీ రేంజ్ ఇన్స్పెక్టర్స్ బి.వెంకటరావు, బి.రామారావు, రంగారెడ్డి రేంజ్ ఇన్స్పెక్టర్ కే.సుజిత పంచులు ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# రెండు రాష్ట్రాల సిఎంలు కలిసి ముఖ్యమైన ప్రాజెక్టుల గురించి చర్చించాలి

### రాజ్యసభ మాజీ సభ్యుడు టిజి వెంకటేష్



**కర్నూలు విద్య,జనవరి 17, ప్రభాతవార్త:** రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలిసి ముఖ్యమైన ప్రాజెక్టుల గురించి చర్చించాలని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పేర్కొన్నారు. మాకు రావాల్సి న ఆస్తులు, భవనాలపై తెలంగాణ నాయకత్వం ముందుకు రావాలి. తెలంగాణ ఆర్థికంతా అభివృద్ధి చెందిింది. ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం బదులుగా ఇరిగేషన్ ప్రాజెక్టుగా నిర్మాణం చేయాలని కేంద్రమంత్రి గట్కరిని కోరడం జరిగిందన్నారు.

రాష్ట్రం సమైక్యంగా ఉండాలని పోరాడింది టీజీ వెంకటేష్, రాయలసీమ వాసులు అన్నారు. కొంత మంది కేంద్ర మంత్రులు తెలంగాణకు అనుకూలంగా వ్యవహరించారు. రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్ర విభజనకు ఒప్పుకోలేదు. మూడు నాలుగు సంవత్సరాల పాటు రాష్ట్ర విభజన జరగకుండా చూశాం. కర్నూలుకు హైకోర్టు బెంచ్ కావాలని పోరాడింది రాయలసీమ హక్కుల ఐక్యవేదిక అన్నారు.


**తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్**
(తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ)
జోనల్ మేనేజర్ కార్యాలయం, యాదాద్రి జోన్, ఇ.నం.6-17/1, పగిడిపల్లి, యాదాద్రి భువనగిరి జిల్లా - 508116

**ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన : 16.01.2025**

టెండర్ ప్రకటన నం.లు: 01, 02, 03/ZM/YDR/TGIIC/DB/2024-25 తేది: 16.01.2025
జోనల్ మేనేజర్, TGIIC Ltd, యాదాద్రి జోన్ వారు ఈ క్రింది పనులకు బిడ్స్ ఆహ్వానిస్తున్నారు: టెండర్ ప్రకటన: 01: IALA పనుల క్రింద, 2024-25 ఆర్థిక సంవత్సరానికి యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ (మం) దండు మల్కాపూర్ (గ్రా) దండు మల్కాపూర్ హరిత పారిశ్రామిక పార్క్ వద్ద ప్రస్తుతం ఉన్న వీధి దీపాల యొక్క ఒకేసారి మరమ్మతులు మరియు నిర్వహణ. ECV: రూ.7,90,485.00, టెండర్ ప్రకటన: 02: యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ (మం) దండు మల్కాపూర్ TIF గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్ వద్ద ఒక సంవత్సరానికి ఏరియా యొక్క చెత్తాచెదారం తొలగింపు ఎత్తివేత మరియు రవాణా, అన్ని రోడ్లు ఊడ్చుట (IALA నిధులతో) ECV: రూ.22,22,721.00, టెండర్ ప్రకటన: 03: నల్గొండలో IT టవర్‌కు ఒక సంవత్సరానికి (01.01.2025 నుండి 31.12.2025కు) మానవ వనరుల శక్తితో హౌస్ కీపింగ్, గ్రీనరీ, ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ అప్ కీపింగ్ మరియు సమగ్ర నిర్వహణ సర్వీస్‌లతో వార్షిక నిర్వహణ ఏర్పాటు. ECV: 59,54,535.00. బిడ్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 18.01.2025 సా.05.00 గం. నుండి, బిడ్స్ దాఖలుకు చివరి తేది: 01.02.2025 మ.03.00 గం. వరకు. టెండర్ ప్రకటన వివరాలు మరియు బిడ్ డాక్యుమెంట్‌లను వెబ్‌సైట్: www.tender.telangana.gov.in నుండి డౌన్‌లోడెడ్ చేసుకొనవచ్చును. సం/- జోనల్ మేనేజర్, TGIIC లిమిటెడ్, యాదాద్రి జోన్
DIPR.No.9173-PP/CL/Advt/1/2024-25, తేది: 17.01.2025



**శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానము**
గ్రా॥ చెరువుగట్టు, మం॥ నార్కట్‌పల్లి, జి॥ నల్లగొండ-508 254, తెలంగాణ
SRI PARVATHI JADALA RAMALINGESHWARA SWAMY TEMPLE
Cheruvugattu (V), Narketpally (M), Nalgonda (D)-508 254 Telangana
e-mail: aceochervugattu@yahoo.in, Phone: 9100023701, 702

లేఖ నెం: 86/ఎస్.పి.జె.ఆర్.ఎస్.డి./2024 తేది: 17-01-2025
**టెండరు కమ్ బహిరంగ వేలము ప్రకటన**
ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియపరుచునది ఏమనగా! శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానము, చెరువుగట్టు నందు తేది. 01-04-2025 నుండి 31-03-2026 వరకు ఒక సంవత్సర కాలపరిమితికి గాను ఈ దిగువ చూపబడిన కాలపరిమితికి ఈ దిగువ చూపబడిన వివిధ హెచ్-1 మరియు ఎల్-1 వేలము హక్కులను దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి పర్యవేక్షణలో తేది. 25-01-2025, శనివారము రోజున ఉ.11.00 గంటల నుండి గట్టుపైన మహామండపము నందు నిర్వహించుటకు నిర్ణయించడమైనది. ఇట్టి హెచ్-1 వేలము హక్కులకు మొదటగా బహిరంగ వేలము తదుపరి సీల్డు టెండర్లు నిర్వహించబడును. మరియు ఎల్-1 టెండరు హక్కులకు సీల్డు టెండరు మాత్రమే నిర్వహించబడును. ఇట్టి హెచ్-1 మరియు ఎల్-1 వేలము హక్కులకు టెండరు షెడ్యూలు పొందిన వారు తేది.25-01-2025, శనివారము రోజున ఉ.11.00 గంటలకు దేవస్థాన మహామండపము నందు ఏర్పాటు చేసిన టెండరుబాక్సు నందు వేయవలెను. ఇట్టి సీల్డు టెండర్లను అదే రోజు మ.12.00 గంటలకు తెరువబడును.
క్ర.సం., వేలము వివరములు, 1. టోలుగేటు నిర్వహణ హక్కు (తేది: 01-02-2025 నుండి 31-03-2026 వరకు), 2. గట్టుపైన కిరాణా సామాగ్రి విక్రయించుకొను హక్కు 3. కోడెలు సేకరించుకొను హక్కు 4. కొబ్బరిచిప్పలు సేకరించుకొను హక్కు 5. టాయిలెట్ బ్లాకు నిర్వహణ హక్కు 6. కూల్డ్రింక్స్ విక్రయించుకొను హక్కు డిపాజిటు (రూ). క్ర.సం.1 నుండి 6 వరకు: 5,00,000.00, 7. హెూటల్ నిర్వహణ హక్కు 8. గొర్రెపొటేళ్లు, మేకపోతులు స్వాధీనపరుచుకొను హక్కు 9. వడిబియ్యం సేకరించుకొను హక్కు డిపాజిటు (రూ). క్ర.సం.6 నుండి 9 వరకు: 2,00,000.00, 10. వస్త్రములు సేకరించుకొను హక్కు 11. క్యారీబ్యాగులు విక్రయించుకొను హక్కు 12. ఇత్తడిగంటలు సేకరించుకొను హక్కు 13. గట్టుక్రింద అమ్మవారి ఆలయము వద్ద షాపు నెం. 1 కిరాయి హక్కు 14. గట్టుక్రింద అమ్మవారి ఆలయము వద్ద షాపు నెం. 2 కిరాయి హక్కు 15. గట్టుక్రింద అమ్మవారి ఆలయము వద్ద షాపు నెం. 3 కిరాయి హక్కు 16. గట్టుక్రింద అమ్మవారి ఆలయము వద్ద షాపు నెం. 4 కిరాయి హక్కు 17. నందిసర్కిల్ వద్ద షాపు నెం. 2 కిరాయి హక్కు 18. నందిసర్కిల్ వద్ద షాపు నెం. 3 కిరాయి హక్కు 19. నందిసర్కిల్ వద్ద షాపు నెం. 4 కిరాయి హక్కు 20. నందిసర్కిల్ వద్ద షాపు నెం. 5 కిరాయి హక్కు 21. నందిసర్కిల్ వద్ద షాపు నెం. 6 కిరాయి హక్కు డిపాజిటు (రూ). క్ర.సం.10 నుండి 21 వరకు: 1,00,000.00, 22. పాదరక్షలు భద్రపరుచుకొను హక్కు డిపాజిటు (రూ). 50,000.00, 23. అవులకు పచ్చిగడ్డి విక్రయించుకొను హక్కు డిపాజిటు (రూ). 20,000.00.
ఎల్-1 సీల్డు టెండర్లు 1. రోజువారి పూలదండలు సప్లయి చేయు హక్కు 2. గ్యాసు సిలిండర్లు సప్లయి చేయు హక్కు 3. టెంటు సామాగ్రి సప్లయి చేయు హక్కు 4. ప్రింటింగ్ మెటీరియల్ సప్లయి చేయు హక్కు 5. పాలు మరియు పెరుగు సప్లయి చేయు హక్కు 6. చెత్త మరియు వ్యర్థ పదార్థములు తీసుకుని పోవు హక్కు 7. కోడెలకు ఎండుగడ్డి సప్లయి చేయు హక్కు 8. ఫోటోలు మరియు వీడియో తీయు హక్కు 9. బెడ్ షీట్లు, పిల్లోకవర్లు శుభ్రపరుచుకొను హక్కు 10. ఎల్.ఇ.డి. లు ఏర్పాటు చేయు హక్కు 11. ఫ్లెక్సీలు ఏర్పాటు చేయు హక్కు 12. ఆర్చీలు ఏర్పాటు చేయు హక్కు 13. శేషవస్త్రములు సప్లయి చేయు హక్కు 14. కళ్యాణమండప సాలారమునకు పూల అలంకరణ చేయు హక్కు 15. దేవస్థానము నందు గల ఏ.సి. ల నిర్వహణ హక్కు డిపాజిటు (రూ). క్ర.సం.1 నుండి 15 వరకు: 20,000.00.
ఇట్టి సీల్డు టెండరులో పాల్గొనుటకు ఆసక్తి కలవారు తేది: 23-01-2025 మరియు 24-01-2025 రోజులలో కార్యాలయ పనివేళలు ఉ.10.00 గంటల నుండి సా.5.00 గంటల వరకు ఒక్కొక్క షెడ్యూలుకు రూ.500/- చెల్లించి రశీదు పొందగలరు. ఇట్టి టెండర్లకు సంబంధించిన పూర్తి వివరములు దేవస్థాన కార్యాలయ పని వేళలలో అడిగి తెలుసుకొనగలరు. లేదా దేవస్థాన ఫోన్ నెం. 9100023701, 9491000701 లను సంప్రదించగలరు.
సం/- ఎస్. నవీన్, కార్యనిర్వహణాధికారి
DIPR.No.9233-PP/CL/Advt/1/2024-25, తేది: 17.01.2025

వార్త

మన భవిష్యత్తు మనం పుట్టిన ఘడియలు బట్టిగాని, మరింకా దేనిమీదనో గాని ఆధారపడి లేదు. అది కేవలం మన స్వశక్తిపై ఆధారపడి ఉంది.

-రాజాజీ

# ప్రమాదం అంచున ప్రజారోగ్యం

జనారోగ్యమే జాతి మహాభాగ్యం. దేశ ప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేశారు, చేస్తూనే ఉన్నారు. అటు కేంద్రప్రభుత్వం కానీ, ఇటు రాష్ట్రప్రభుత్వాలు కానీలెక్కలేనన్ని నిధులతోపథకాలు ప్రవేశపెట్టాయి. మనరాజ్యాంగ నిర్మాతలు కూడా ఆరోగ్యం విషయంలో పాలకులుతీసుకోవల్సిన చర్యలగూర్చి రాజ్యాంగంలో పొందుపరిచారు. స్వాతంత్య్రం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా నేటికీ అందరికి కనీస ఆరోగ్య వసతులు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై రోగాలదాడుల పరంపర కొనసాగుతూనే ఉంది. కొన్ని వ్యాధులను కొందరు వ్యక్తులు తమకు తాముగా తెచ్చుకొని సమాజంపై వదులుతుంటే మరికొన్ని ప్రకృతి విసురుతున్నవిగా చెప్పొచ్చు. అవన్నీకలిసి ప్రజారోగ్యంపై దాడులపరంపర కొనసాగిస్తూనే ఉన్నాయి. ఇందులోకొన్ని వ్యాధులను నియంత్రించడానికి డాక్టర్లకు కూడా సాధ్యం కావడం లేదు. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిలో ప్రకృతి విసురుతున్న సవాళ్లకు వారూ వీరు అనే తేడాలేకుండా అందరూ బలైపోతున్నారు. ఆ శక్తిముందు మానవుడు ఎప్పుడూ తలదించుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా కొత్తకొత్త వ్యాధులువస్తూనే ఉన్నాయి. కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. లక్షల సంఖ్యలో ప్రాణాలు వదులుతున్నారు. ఒక్కొక్క వ్యాధికి ఒక్కొక్క చరిత్ర ఉంది. నిన్నమొన్నటి వరకు ప్రపంచాన్ని గడగడ లాడించిన కరోనా వ్యాధిఛాయలు ఇంకా పూర్తిగా కనుమరుగుకాలేదు. వ్యాధిసోకి ఎందరో మరణించిగా, మరెందో మృత్యువు అంచుకుచేరి బతికి బయటపడ్డారు. అలాంటి వారిలో కొందరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఎక్కు వగా కరోనా నివారణకు వాడిన మందులు ప్రభావంతో గుండెజబ్బులు, కిడ్నీవ్యాధులు, బలహీనత, ముఖ్యంగా రోగనిరోధక శక్తి తగ్గిపోతున్నదనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఆనాడు అగ్రరాజ్యమని విర్రవీగే అమెరికా లాంటి దేశం కూడా చిగురుటాకులా వణికింది. ఇక ప్రజా రోగ్యంపై దాడిచేస్తున్న స్వైన్‌ఫ్లూ, ఎబోలా, చికెన్‌గున్యా, తదితర వ్యాధుల నుంచి రోగనిరోధక శక్తి ఉన్నవారు బయటపడిన దాఖలాలు ఉన్నట్లు వైద్యులు చెప్తున్నారు. అయితే మధుమేహం, గుండెపోటు, రక్తపోటు తదితర వ్యాధులున్నవారు వాటిని తట్టుకోవడం కష్టమని, వారు జాగ్రత్తగా ఉండాలని డాక్టర్లు సలహా ఇస్తున్నారు. ఇప్పుడు తాజాగా మరొక కొత్తవైరస్ ప్రజారోగ్యంపై దాడిచేసేందుకు సిద్ధమవుతున్నది. ఇప్పటికే దేశంలో ఏడెనిమిదిమందికి ఈ హెచ్‌ఎంపీవీ సోకినట్లు వార్తలు అందుతున్నాయి. అయితే ఇది అంత ప్రమాదకారి కాదని, గతంలో ఈ వ్యాధిని గర్తించినట్లు కూడా వైద్య నిపుణులు చెబుతున్నారు. మాస్క్, చేతులు పరిశుభ్రంగా కడుక్కోవడం లాంటిచర్యలతో ఇది సోకకుండా చూసుకోవచ్చని సలహా ఇస్తున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా ఈ వ్యాధుల నుంచి బయటపడాలంటే రోగనిరోధక శక్తి అవసరమని డాక్టర్లు చెబుతున్నారు. ఒక్క అల్లోపతి డాక్టర్లే కాదు, ఆయుర్వేదిక్, హోమియో, అన్ని విభాగాల డాక్టర్లు, వైద్యనిపుణులందరూ శరీరంలో ఇమ్యూనిటీ పెంచుకోవాలని సూచనలు ఇస్తున్నారు. ఇప్పుడు ఈ విషయం కొత్తగా చెప్పడంలేదు. ఏనాటి నుంచో చెబుతున్నారు. ప్రజలకు కూడా ఈ వాస్తవాలు తెలుసు. అయినా రోగనిరోధక శక్తి ఎందుకు పెంచుకోలేకపోతున్నారు? ఇందుకు కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? తదితర అంశాలు పరిశీలించాల్సిన తరుణమిది. రోగనిరోధక శక్తి ఒక్కరోజులోనో, వారం రోజుల్లోనో పెరిగేదికాదు. బాల్యం నుంచే సమతుల్యమైన మంచి పోషక విలువలు కలిగిన ఆహారం అందివ్వాలి. ఇవి ఏమేరకు అందిస్తున్నామో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. పౌష్టికాహార లోపంతో కోట్లాదిమంది ముఖ్యంగా నిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. అర్ధాకలితో అల్లాడుతున్నవారు కోట్లసంఖ్యలో ఉన్నారు. వారిలో రోగనిరోధక శక్తిఎలా వస్తుంది? ఎక్కడి నుండి వస్తుంది. మరోకపక్క ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ధూమపానం, మద్యపానం వల్ల జరుగుతున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. ఒక్క మాటలో చెప్పాలంటే మద్యపానం, ధూమపానం ఈ రెండూ మానవజాతిని పట్టిపీడిస్తున్న భూతాలని చెప్పొచ్చు. ఒకటి రాక్షసి అయితే మరొకటి పిశాచి. మద్యపానాన్ని పెంచిపోషిస్తూ ఆదాయవనరులను మలుచుకుంటున్న పాలకులు ధూమపానం విషయంలో ఏదోనియంత్రణ చేస్తున్నట్లు చెబుతున్నారు. కానీ ఆచరణలో చూపించలేకపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 130 కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగితేలుతున్నారు. భారత దేశానికి సంబంధించి ఇరవైకోట్ల మందికిపైగా పొగాకుకు అలవాటు పడ్డారు. ఇందులో బీడీలు తాగేవారే ఎక్కువ. బీడీలు సిగరెట్లు సరదాగా ప్రారంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. దేశంలో రోజూ అయిదారువేల మంది కొత్తగా ధూమపానానికి అలవాటు పడుతున్నట్లు అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. చుట్టా, బీడీ, సిగరెట్, హుక్కారూపు రేఖలు, విలాసాల్లో తేడాలే కానీ వాటన్నింటికి మూలం పొగాకే. ప్రపంచవ్యాప్తంగా అనారోగ్య కారణాల్లో ధూమపానం రెండోస్థానంలోఉంది. రోగాలు పెంచడానికి కూడా మద్యపానం, ధూమపానం రెండూ శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నాయి. ఇదే కాదు కల్తీకూడా ప్రజారోగ్యాన్ని కాటువేస్తున్నది. ఇలాంటి విఎన్నో ప్రజల అనారోగ్యానికి కారణమవుతున్నాయి. రోగనిరోధక శక్తి తగ్గిపోతున్నది. ఈ పరిస్థితుల్లో రోగనిరోధక శక్తి ఎలా పెరుగుతుందో, ఎలా పెంచుకోవాలో పాలకపెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి.

> జీవితాన్ని ఇచ్చిన తల్లిదండ్రులకు, జ్ఞానవంతునిగా చేసిన ఉపాధ్యాయులకు మించిన గౌరవించతగినవారు లేరని తెలుసుకో.
>
> తిరుక్కురళ్



> జ్ఞానం వంశపారంపర్య హక్కు కాదు, ఎవరికి వారు కష్టపడి ఆర్జించుకోవల్సిందే.
>
> హెన్రీఫోర్ట్



# తెలుగుపై ఆర్భాటాలే తప్ప ఆచరణ ఏది?

**ప్రభుత్వానికి సంబంధించిన అనేక శాఖలు అధికారికంగా విడుదల చేస్తున్న జీవోలు, ఉత్తర ప్రత్యుత్తరాలు ఆంగ్లంలో ఉండడంతో ముఖ్యంగా సామాన్య ప్రజలు అవగాహన చేసుకోలేకపోతున్నారు. ఫలితంగా అటు శాంతి భద్రతలపైన, ఇటు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభావం పడుతున్నది. ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ ఇప్పుడు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇచ్చిన ఆదేశాలు అమలుకు చిత్తశుద్ధితో కృషి చేస్తే సామాన్యులకు ఎంతో మేలు జరుగుతుంది. ఇది పాలకులకు తెలియందికాదు. స్థానిక భాష కొంతైనా వచ్చి ఉండాలని ఆనాటి బ్రిటీష్ పాలకుల నిర్ణయం మేరకే 1816లో భారత్‌లో అడుగుపెట్టిన ఆనాటి సివిల్ సర్వీస్ ఉద్యోగులు చార్లెస్ ఫిలిప్స్‌బ్రౌన్ తెలుగు భాషను నేర్చుకోవడమేకాక ఏకంగా ఒక నిఘంటువును రూపొందించి తెలుగు ప్రజలకు మరిచిపోలేని సేవలు అందించారు. సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి తెలుగు గురించి గొప్పలు చెప్పుకుంటే చెప్పుకోండి. కానీ ఆ తెలుగుకు పుట్టినిల్లు అయిన తెలుగు రాష్ట్రాల్లోనైనా తెలుగుకు ద్రోహం జరగకుండా త్రికరణశుద్ధిగా కృషి చేయాలి.**

**దామెర్ల సాయిబాబ**

మాతృభాషను సంరక్షించుకోవాల్సిన అవసరం, అవశ్యకత గురించి పెద్దలు పదేపదే చెబుతుంటారు. అమ్మభాషలో ఉన్న ఆత్మీయత, ఆనందం మరెందులోనూ లభించదని తెలియని విషయం కాదు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో భాషలకు లిపి లేకపోవడంతో విద్యారూపంలో అందించే ప్రయత్నాలు చేయకపోవడంతో కాలగర్భంలో కలిసిపోతున్నాయి. రెండువేల సంవత్సరాలకుపైగా చరిత్ర కలిగిన తెలుగు భాష పరిస్థితి అంత ఆశాజనకంగా కన్పించడం లేదు. ఒకనాడు సంస్కృతం, ప్రాకృతం, అరబిక్, పార్శీ, ఉర్దూ, పోర్చుగీస్, ఇంగ్లీష్‌తోసహా అనేక భాషల ప్రాభవాన్ని తట్టుకొని నిలబడగలిగిన తెలుగుకు ప్రస్తుతం ఆశించినమేరకు ఆదరణ లభించడం లేదేమోననిపిస్తున్నది. తెలుగు భాషకు ఎంతో సుదీర్ఘమైన చరిత్ర ఉంది. క్రీ.పూ నాటికే తెలుగు భాష ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయి. క్రీ.పూ 200 సంవత్సరాల నుంచి తెలుగు ఉనికిని చాటే శాసనాలు ఎన్నోఉన్నాయి. కడపజిల్లా కులమల్లులో ఎర్రగుడిపాడు వద్ద లభించిన శాసనాలు క్రీ.శ 575కు సంబంధించినవి. వీటిని రేనాటి చోళవంశానికి చెందిన రాజు ఎరికల్ ముతిరాజ్ ధనుంజయుడు చెక్కించినట్టు చరిత్ర చెబుతున్నది. అంతకుముందు కూడా శాతవాహన రాజు హాలుడు క్రీ.శ ఒకటో శతాబ్దంలో సేకరించి గాథాసప్తశతిలో ఎన్నో తెలుగు పదాలున్నట్లు చరిత్రకారులు వివరిస్తున్నారు. భారతదేశం నుంచే అరబ్బులు ఆఫ్ఘన్‌లు, ఫ్రెంచ్, డచ్, బ్రిటిష్ తదితర విదేశీయుల ద్వారా అనంతమైన భారతీయ సంపద విదేశాలకు తరలిపోయింది. ఈ సంపదతో పాటు సాహిత్యానికి సంబంధించిన అనేక విషయాలు మరుగునపడిపోయాయి. అలా అని మాతృభాష అయిన తెలుగుపై పాలకులకు అభిమానం, ప్రేమవాత్సల్యం లేదనుకోలేం. తెలుగుకు ఉన్న ప్రాముఖ్యతను చాటిచెప్పేందుకు ప్రపంచ వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. ఇదంతా తెలుగుభాషపై ఉన్న మక్కువను చాటేందుకు తెలుగును నలుదిశలా వ్యాప్తి చేసేందుకు చేస్తున్నప్రయత్నాలే. కానీ మరొకపక్క తెలుగు రాష్ట్రాల్లోనే క్షేత్రస్థాయిలో ఇంగ్లీషు మోజులోపడి తెలుగుకు తీరని అన్యాయం చేస్తున్నారనే వాదనను కొట్టిపారేయలేం. తెలుగు భాషకు జరుగుతున్న ద్రోహం, అందువల్ల సామాన్యులు పడుతున్న ఇబ్బందుల గురించి ఆలోచిస్తే ఆవేదన కలగకతప్పదు. ఇదంతా పరాయి ప్రభువులు ఎవరో చేస్తున్నది కాదు. ఉభయ రాష్ట్రాల్లో తెలుగు ప్రజల ప్రతినిధులమని చెప్పుకుంటున్న నేతలే కావడం విచారకరం. ప్రపంచం గ్లోబల్ విలేజ్‌గా మారిన మాట వాస్తవమే కావొచ్చు. సాంకేతికంగాఎంతో అభివృద్ధిచెందుతుంటే తెలుగు, తెలుగు అంటూ పరిమితులు గీసుకుంటే ఎలాఅని ప్రశ్నించేవారు ఉన్నారు. అభివృద్ధి వైపు పరుగులు పెట్టొద్దని చెప్పడంలేదు. ఆంగ్లం నేర్చుకోవద్దని కూడా చెప్పడం లేదు. అన్యభాషలను ద్వేషించమని కూడా కోరడంలేదు. కానీ మాతృభాషపైన అభిమానంపెంచుకోవడం ఏమాత్రం తప్పుకాదు. తెలుగు రాష్ట్రాల్లో మమ్మీ, డాడీ చదువులు ఆరంభమైన తర్వాత తెలుగులో బోధన క్రమేపీ తగ్గిపోతున్నది. ఇంగ్లీషు చదివించడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. తెలుగు మాట్లాడేవారిని ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం చిన్నచూపు చూడడం పరిపాటి

## ఒక్క మాట

అయింది. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత ఒకనాడు హిందీతో పోటీపడిన తెలుగు రానురాను తగ్గిపోతున్నది. దేశభాషల్లో ప్రథమస్థానం హిందీదే. రెండోస్థానంలో బెంగాలీ ఉంది. 2001లో 8.1శాతం ప్రజలు బెంగాలీ మాట్లాడుతుండగా 2011నాటికి 8.3శాతానికి చేరి దేశంలో రెండో స్థానాన్ని ఆక్రమించుకున్నది. అప్పట్లో 7.19 శాతం మంది ప్రజలు మాట్లాడే తెలుగుభాష మూడోస్థానంలో ఉండేది. కానీ2011 నాటికి తెలుగు మాట్లాడేవారి సంఖ్య 6.93 శాతానికి పడిపోవడంతో మూడోస్థానానికి మరాఠి భాష ఎదిగింది. 2001లో 6.99శాతం ఉన్న మరాఠిభాష 2011 నాటికి 7.09 శాతానికి పెరిగింది. ఫలితంగా తెలుగు నాలుగో స్థానానికి చేరుకున్నది. ఇలా ఇతరభాషలు పెరుగుతుంటే తెలుగు మాత్రం తగ్గుతున్నట్లు గణాంకాలే వెల్లడిస్తున్నాయి. తెలుగు భాషకు పుట్టినిల్లు అయిన తెలుగు రాష్ట్రాల్లోనే తెలుగు ఏ మాత్రం అమలు చేస్తున్నారో పరిశీలిస్తే త్రికరణశుద్ధి స్పష్టమవుతున్నది. తెలుగు భాషను అమలు చేసేందుకు ఎన్నో చట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. అవి ఏమేరకు అమలవుతున్నాయో పట్టించుకునేవారే లేకుండా పోయారు. పేరుకే అధికార భాషాసంఘాన్ని ఏర్పాటుచేశారు. విభజన తర్వాత రెండు రాష్ట్రాల్లోనూ రెండు అధికారభాషా సంఘాలు ఏర్పడ్డాయి. తెలుగురాష్ట్రాల్లో తెలుగును నిబంధనల ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు చేయని అధికారులపై చర్య తీసుకునే అధికారం కట్టబెట్టలేదు. ఆ అధికార భాషా సంఘాలు అలంకారప్రాయంగా మారిపోయాయి. ఎట్టకేలకు ఈనెల మొదటివారంలో జరిగిన ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ మహాసభల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఇకనుండి ప్రభుత్వ ఉత్తర్వులన్నీ తెలుగులో కూడాఇస్తున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత తెలంగాణ ముఖ్యమంత్రి కూడా ప్రభుత్వానికి సంబంధించిన ఆదేశాలు, ఉత్తర్వులు తెలుగులోకూడా ఇస్తామని ప్రకటిం చడం కొంతలోకొంత ఊరటకలిగించే విషయం. ఇది ఆహ్వానించదగిన పరిణామం. ప్రభుత్వ ఉత్తర్వులు, న్యాయస్థానాల్లోని తీర్పులు ఇప్పటివరకు అన్నీ ఆంగ్లంలో ఉండడంవల్లప్రజలు పడిన, పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. గతంలో ఒకసారి పోలీసు అకాడమీ క్షేత్రస్థాయిలో నిర్వహించిన సర్వేలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. చార్జ్‌షీట్ పకడ్బందీగా తయారుచేసి దాఖలు చేయకపోవడంవల్ల కేసులువీగిపోతున్నాయనే విమర్శలు దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ పోలీసు అకాడమీ క్షేత్రస్థాయిలో దాదాపు ఐదారువేల మంది పోలీసు ఉద్యోగులను కలుసుకొని సమాచారాన్ని సేకరించారు. ఆంగ్లభాష అంతగా రాని టైపిస్టులతో అభియోగ పత్రాలు తయారుచేయిస్తున్న విషయం వెలుగు చూసింది. తాము చెప్పదలుచుకున్నది పూర్తిగా స్పష్టంగా వివరించలేకపోతున్నారు. బాధితులు తెలుగులో చెప్తున్న విషయాలు ఆంగ్లంలోకి తర్జుమా చేయడంలో ముఖ్యాంశాలను కూడా ప్రస్తావించలేకపోతున్నారు. బాధితులు చాలావరకు ఆంగ్ల భాషలో పరిజ్ఞానం లేకపోవడంవల్ల చార్జిషీట్‌లో ఏమి రాసారో వారికే తెలియకుండాపోతున్నది. ఫలితంగా న్యాయస్థానాల ముందుకు వచ్చేసరికి బాధితులు కోర్టుకు విన్నవించేది ఒకటి అయితే పోలీసులు తయారు చేసిన అభియోగపత్రంలో మరొకటి ఉండడంతో ఎన్నో కేసులు వీగిపోతున్నాయి. ఇదిఒక్క పోలీసుశాఖకు సంబంధించిన ఉదాహరణమాత్రమే. ప్రభుత్వానికి సంబంధించిన అనేక శాఖలు అధికారికంగా విడుదల చేస్తున్న జీవోలు, ఉత్తర ప్రత్యుత్తరాలు ఆంగ్లంలో ఉండడంతో ముఖ్యంగా సామాన్యప్రజలు అవగాహన చేసుకోలేకపోతున్నారు. ఫలితంగా అటు శాంతిభద్రతలపైన, ఇటు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభావం పడుతున్నది. ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ ఇప్పుడు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇచ్చిన ఆదేశాలు అమలకు చిత్తశుద్ధితో కృషిచేస్తే సామాన్యులకు ఎంతో మేలు జరుగుతుంది. ఇది పాలకులకు తెలియందికాదు. స్థానిక భాష కొంతైనా వచ్చి ఉండాలని ఆనాటి బ్రిటిష్ పాలకుల నిర్ణయంమేరకే 1816లో భారత్‌లో అడుగుపెట్టిన ఆనాటి సివిల్‌సర్వీస్ ఉద్యోగులు చార్లెస్ ఫిలిప్స్ బ్రౌన్ తెలుగుభాషను నేర్చుకోవడమేకాక ఏకంగా ఒక నిఘంటువును రూపొందించి తెలుగు ప్రజలకు మరిచిపోలేని సేవలు అందించారు. సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి తెలుగుగురించి గొప్పలు చెప్పుకుంటే చెప్పుకోండి. కానీ ఆ తెలుగుకు పుట్టినిల్లు అయిన తెలుగురాష్ట్రాల్లోనైనా తెలుగుకు ద్రోహం జరగకుండా త్రికరణశుద్ధిగా కృషిచేయాలి. ●

# సమన్వయమే సమస్యకు పరిష్కారం

**కనుమ ఎల్లారెడ్డి**

గత 15 నెలలుగా భీకరంగా సాగుతున్న హమాస్, ఇజ్రాయెల్ పోరు ఖతర్, ఈజిప్టుల సహాయ సహకారాలతో ముగియనున్నది. కాల్పుల విరమణ అనేది ఓ శాంతి ప్రక్రియ. ముందు నుంచి ఇరువైపులా బంధీల విడుదలే ఓ అవరోధంగా ఉండింది. ఖతర్ చేసిన కృషి ఫలితంగా ఇరువైపులా బంధీల విడుదలకు మార్గం సుగమమైంది. ఇజ్రాయెల్ కాల్పులలో దాదాపు 46 వేలకు మంది పైగా హతమయ్యారు. వీరిలో చిన్నారులు, మహిళలే ఎక్కువ మంది అంటే ఆశ్చర్యం కలిగిస్తుంది. గాజ పూర్తిగా భస్మీపటలం అయింది. ఎక్కడ చూసినా శిధిలశఖలాలే దర్శనమిస్తున్నాయి. అన్నార్తుల ఆకలి కేకలు మాములే. వాటిని చూడలేక ఖతర్ ముందడుగు వేసింది. పలు ధపాలుగా చర్చించి శాంతికి బీజం వేసింది. ఇప్పుడు రెండు కూడాఅంతే. అటు హమాస్ చెరలో ఉన్న వారిని ఇటు ఇజ్రాయెల్ చెరలో ఉన్న వారిని విడుదల చేయాలి. ఈ దిశలో రెండు కూడా నిబద్దత చూపాలి. ఇప్పటికే అనుకోని నష్టం జరిగిన దరిమిళ శాంతి మంత్రం ఫలించింది. ఒక ప్రక్క బైడెన్ దీనికి సహకారం అందించిన, ట్రంప్ ప్రకటన గాజాను బెంబేలెత్తించింది. ఇక కొద్ది రోజులలో ట్రంప్‌అధికారం స్వీకరిస్తున్న నేపథ్యంలో కాల్పులవిరమణ జరగటం ముదావహం. హమాస్, ఇజ్రాయెల్ శాంతికి ఒప్పందం కుదుర్చుకున్నాయి. మరి రష్యా, ఉక్రైన్ దేశాలు పరస్పర దాడులతో యుద్ధాన్ని మరో కోణంలోకి తీసుకెళ్లాయి. వీటికి అంతం ఎప్పుడో, ఖతర్ మాదిరి రెండుదేశాలను సమన్వయం చేయాలి అంటే ఏ దేశం ముందుకువస్తుందో అని విశ్వం ఎదురుచూస్తోంది. అటు జెలెన్స్కి, ఇటు పుతిన్ మంకు పట్టు వీడటం లేదు. రష్యా కొత్తగా పోలెండ్ సమీపంలో దాడులు చేస్తుండటంతో నాటో అప్రమత్తమైంది. రష్యా క్షిపణులు, డ్రోన్లను కూల్చివేశామని ఉక్రైన్ ప్రకటిస్తున్న రష్యా బెదరడంలేదు. బ్రిటన్, అమెరికా సరఫరాచేసిన వాటితో ఉక్రైన్‌రష్యాపై దాడి చేసింది. ఈ దాడులకు రష్యాలోని కెమికల్ ఫ్యాక్టరీలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అంతటితో ఆగక ఉక్రైన్, రష్యా క్షిపణులను, డ్రోన్లను కూల్చివేశామని ప్రకటించింది. ఇలా దాడి ప్రతిదాడులతో అశాంతి రాజేసుకుంటుంది. ఇక శాంతికి మార్గం ఎక్కడ అనే ప్రశ్నతలెత్తుతుంది. రష్యా, భారత్‌కు అత్యంత మిత్రదేశం కనుక శాంతికి భారత్ ముందుకు రావాలి. ఇక కొద్దిరోజులలో అధికారం చేపట్టే ట్రంప్‌కూడా ముందురష్యా, ఉక్రైన్ దేశాల మధ్యశాంతికి దృష్టి పెట్టాలి. బహుశా ట్రంప్ ఆలోచన కూడా ఈ విధంగానే ఉండవచ్చు. లేకపోతేమోడీ, ట్రంప్ కలసి రెండు దేశాలను శాంతిచర్చలకు పిలుస్తేఫలితం ఉంటుంది. అందుకున్యూఢిల్లీ వేదిక అయితే బాగుంటుంది. ట్రంప్‌మధ్యవర్తిత్వం పుతిన్ ఒప్పుకుంటాడా అనేదిసందేహంగా ఉంది. పుతిన్‌ను ఒప్పించే బాధ్యత భారత్ తీసుకోవాలి. అమెరికా మాట ఏలాగూ జెలెన్స్కి వింటాడు కనుక శాంతి చర్చలకు ముందడుగు పడవచ్చు. ఇక్కడ ఖతర్ దేశాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. భారత్ చెబుతున్న మాటలలో బుద్ధుడు చేసినబోధనలు జ్ఞప్తికిరావాలి. అభివృద్ధికిబాటలు పడాలి అనేనినాదంతో రష్యాను ఒప్పించాలి. రష్యా, ఉక్రైన్ దేశాలు కూడా దాడులు ఆపి విశ్వశాంతికి కృషిచేయాలి. ఈయుద్ధం ఆగిపోవాలి అంటే ట్రంప్‌తో జరుగుతుందో, భారత్‌తో జరుగుతుందో, లేకపోతే భారత్, అమెరికా రెండింటి సహకారంతో యుద్ధం ఆగిపోతే ప్రపంచం ఊపిరి పీల్చుకుంటుంది. ●

# ప్రజావాక్కు



### అక్రమ దందా

రాష్ట్రంలో మినరల్‌వాటర్ పేరిటకోట్ల రూపాయల అక్రమ వ్యాపారంమూడుపువ్వులు ఆరుకాయలుగా సాగుతుంది. పల్లెలు, పట్టణాలు, నగరాలలో గుర్తింపులేనివాటర్ ప్లాంట్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకు వచ్చి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. అనుమతులు లేకుండా నీళ్ల వ్యాపారం నడుస్తుంది. అధికారులు కూడా మామూళ్లకి ఆశపడి ఈ వాటర్ ప్లాంట్‌ల వైపు చూడడం లేదు. ఒక్కో వాటర్ క్యాన్ కి రూ.20 నుండి 30 వరకు వసూల్ చేయటం జరుగుతుంది. మినరల్‌నీళ్ల తాగడం వల్ల కీళ్ల నొప్పులు, అనారోగ్యంబారినపడుతున్నారు. వాటర్ క్యాన్‌లను శుభ్రం చేయకపోవడంవల్ల అడుగుభాగంలో నాచులాంటి పచ్చని పదార్థం పేరుకుపోయి ఆనీళ్ల ప్రజలుతాగడానికి వాడడం వలన విరోచనాలు కావడం జరుగుతుంది. ప్రజల్లారా మినరల్ వాటర్ సేవించకండి.

-కామిడి సతీష్ రెడ్డి, జయశంకర్, భూపాలపల్లి జిల్లా

### చట్టాలను అమలు చేయాలి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా చేపట్టబోయే ఆత్మీయ భరోసా కార్యక్రమం సామాజిక సంక్షేమ పరంగా సముచితం అయింది. ఉపాధిహామీని ప్రామాణికంగా తీసుకొని అమలు చేయడం వల్ల కూలీలా సంఖ్య పెరిగే అవకాశం ఉంది. దానివల్ల పని దినాలుపెరిగే అవకాశంఉంది. దానివల్ల ఊళ్లలో ఆస్తుల సృష్టి జరిగే అవకాశం ఉంది. కాని రెండు షరతులు కూడా చెప్పాలి. కూలి రేట్లు పెంచవలసిన అవసరం ఉంది. అంత మాత్రమేకాదుమరింత వ్యవసాయయోగ్యంగా కూడా మార్చవలసిన అవసరం ఉంది. మొత్తం మీద ఆత్మీయ భరోసా భూమి లేని నిరుపేదలకు ఒక రక్షణ కవచం లాగా ఉంటుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

-భారత అవినాష్, జనగామ

### చెత్త కుప్పలతో జనానికి తిప్పలు

రోడ్లపక్కన ఎక్కడ చూసినా చెత్త కుప్పలు పేరుకుపోయి కనిపిస్తున్నాయి. కొద్దిమంది మాత్రమే ఇళ్లలో చెత్త డబ్బాలు వాడుతున్నారు. ఎక్కువ మంది ఇళ్లలోని తడి, పొడి చెత్తను తీసుకొచ్చిరోడ్లపై, మురుగుకాలువలలో పడేస్తున్నారు. పలుప్రాంతాల్లో చెత్తను సేకరించే వాహనాలు నిత్యం రాకపోవడంతో వీధుల్లో చెత్త పేరుకుపోతుంది. వ్యర్థాలు కుళ్లి దోమలు పెరిగి జ్వరాలు వస్తున్నాయి.

-సి. చంద్రశేఖర్, నెల్లూరు జిల్లా

### అధిక పన్నులు వసూలు చేయాలి

తెలుగు రాష్ట్రాల్లో కోడి పందేలను తమిళనాడు లోని మదురై జిల్లాలో ప్రతియేటా నిర్వహించే క్రూర సాహస క్రీడ జల్లికట్టును ఎన్నిచట్టాలను చేసినా ఈమారణహోమాన్నిఆపలేక పోతున్నాయి. కోడిపందేలలో కోళ్లు జల్లికట్టులో మనుషులు అత్యధిక సంఖ్యలో మరణాలు, గాయాలపాలవుతుండడం చూస్తున్నాం. కోడి పందేలలో వేల కోట్ల రూపాయలు చేతులు మారాయని వార్తలొచ్చాయి. చట్టాలు ఓడిపోయాయి. ఈఅవమానం లామే కర్లది, న్యాయస్థానాలది. ఇంకా ఎక్కువమాట్లాడితే పోలీసులదీ కూడా. దీనికి ఒక్కటే పరిష్కారం. జల్లికట్టులాగే కోడిపందేలకూ చట్టబద్ధత కల్పించాలి. వీటిని నిర్వహించేవారిదగ్గర్నుంచి అధిక పన్నులు వసూలుచేయాలి. రాష్ట్రాలకు రాబడి పెరుగుతుంది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### వారానికి 90 గంటల పాటు పని చేయాలా?

కొన్ని రోజుల క్రితం ఇన్ఫోసిస్ నారాయణమూర్తి వారానికి 70 గంటలు పనిచేయాలని చెప్పారు. అది మరువక ముందే ఇప్పుడు ఎల్ అండ్ టి చైర్మన్ ఎస్ ఎన్ సుబ్రమణ్యన్ మరో 20 గంటలు అదనంగా కలిపి 90గంటలు వారానికి పనిచేసి తీరాలంటున్నారు. ఇంట్లో కూర్చుని ఏం చేస్తారు? ఆదివారం పూట కూడా పని చేయించలేకపోతున్నందుకు బాధపడుతున్నాను అని ఆయనఅన్నారు. నారాయణమూర్తి70గంటల పని దినాన్ని గురించి చెప్పినప్పుడు కర్ణాటకలో దాన్ని అమలు చేయడానికి చేసిన ప్రయత్నాలు ఐటీ ఉద్యోగులు తిప్పికొట్టడం ఈ సందర్భంగా గమనార్హం. కార్పొరేట్ మతశక్తు ల కూటమిగాకేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వం గుట్టు చప్పుడు కాకుండా పని గంటలను పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### రక్షణ కవచాలు ఏర్పాటు చేయాలి

గృహ అవసరాల కోసం విద్యుత్ శక్తి సరఫరాలో హెచ్చుతగ్గులు నివారించుటకు ప్రతి వాడలలో వినియోగదారుల అవసరం, వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని తగు సామర్థ్యంగల కరెంటు ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటుచేశారు. దీనివలన వినియోగదారులకు నాణ్యమైన కరెంటు సరఫరా జరుగుతున్నదనడంలో సందేహంలేదు. కానీ ఈ ప్లింత్‌ఏరియా ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసిన స్థలంలో సరైన రక్షణకవచాలు ఏర్పాటు చేయడం లేదు. నిర్వహణ లోపంతో భూమిపైపిచ్చిమొక్కలు పెరుగుతున్నాయి.

-దండంరాజు రాంచందర్ రావు, హైదరాబాద్

# వ్యవసాయరంగ పరిరక్షణ ఆవశ్యకం

**గౌని ఐలయ్య**

మనదిది వ్యవసాయక దేశం. నేటికీ దేశ జనాభాలో సగం మందికి పైగా వ్యవసాయ రంగంపైనే ఆధారపడి బతుకుతున్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు గడిచినా వ్యవసాయరంగం ఇంకా దీనస్థితిలోనే కొట్టుమిట్టాడుతున్నది. మన దేశం ప్రపంచ వాణిజ్య సంస్థలో భాగస్వామిగా చేరినప్పటి నుంచి రైతాంగం, వ్యవసాయ రంగం పరిస్థితి మరింత వేగంగా క్షీణించడం ప్రారంభమైంది. 2022 నాటికల్లా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, స్వామినాథన్ సిఫారసుల ప్రకారం వ్యవసాయ పంటలకు కనీస మద్దతు ధర ఇస్తామని నమ్మబలికిన కేంద్ర పాలనలో వ్యవసాయ రంగం అంపశయ్య పైకి చేరి, రైతు పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. గెలిచే వరకు మద్దతు ధర గురించి ఊదరగొట్టి తర్వాత తాము కనీస మద్దతు ధర ఇవ్వలేమని సుప్రీంకోర్టుకు ఎన్డీఏ ప్రభుత్వం అఫిడవిట్ సమర్పించడం ద్వారా తమ రైతు వ్యతిరేకవిధానాన్నిబయటపెట్టుకొన్నది. 2014లో బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుండి కార్పొరేట్లకు పెద్దపీట వేస్తూ రైతాంగాన్ని వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ వచ్చింది. గత పదేళ్లలో కార్పొరేట్ శక్తులకు 16లక్షల కోట్ల రూపాయల రుణమాఫీ చేయటమేకాక వారికి ఏటా లక్షన్నర కోట్ల పన్ను రాయితీలు ఇస్తున్నారు. దేశవ్యాప్తంగా రైతుల కున్న 5లక్షల కోట్ల రుణాలను మాఫీ చేయటానికి మాత్రం చేతులు రావటంలేదు. రైతులకు ఇచ్చే రాయితీలలో భారీ కోతలు విధిస్తూ వారి కుటుంబాలను అప్పుల ఊబిలోకి నెట్టే విధంగా ఎన్డీఏ ప్రభుత్వ విధానాలు ఉంటున్నాయి. ఇప్పటికీ 52 శాతం వ్యవసాయ కుటుంబాలు అప్పుల్లో కూరుకుపోయి ఉన్నాయని, వారి నెత్తిపై సగటున 74121 రూపాయల అప్పు ఉందని అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. పాశ్చాత్య దేశాలలో 25శాతం నుండి 60శాతం వరకు రైతులకు సబ్సిడీలు ఇస్తుంటే మనదేశంలో అవి నాలుగు శాతానికి మించడంలేదు. పైగా ప్రభుత్వానికి ఎదురు సబ్సిడీలు ఇస్తున్న దేశాల్లో మనదే అగ్రస్థానం. పంటలకు మద్దతు ధర లభించకపోవడం వల్ల ఏటామూడు లక్షల కోట్ల రూపాయలకు పైగా రైతులు నష్టపోతున్నారు. మార్కెట్‌లో పంటల ధరలు గిట్టుబాటుగాక పెట్టిన పెట్టుబడులు తిరిగి రాక అప్పుల సుడిగుండంలో చిక్కుకుంటున్న రైతు కుటుంబాల్లో ఆత్మహత్యల పరంపర కొనసాగుతున్నది. 2013 నుండి 2022 వరకు గత పదేళ్లలో లక్షా ఇరవై వేల మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారంటే రైతాంగం దయనీయ పరిస్థితి ఏవిధంగా వుందో అర్థం చేసుకోవచ్చు. కేంద్రప్రభుత్వం చెప్పే మంచి రోజులు(అచ్చే దిన్) కార్పొరేట్లకు తప్ప వ్యవసాయదారులకు రాలేదు. రైతుల ఆదాయం రెట్టింపు చేయకపోగా ఉన్న భూములను ఊడగొట్టి, వ్యవసాయ పంటలపై కార్పొరేట్ శక్తులకు అధికారాన్ని కట్టబెట్టే విధంగా మూడు వ్యవసాయ చట్టాలను కేంద్రప్రభుత్వం తీసుకువచ్చింది. ఇవి వ్యవసాయ రంగానికి, రైతాంగానికి ఉరితాళ్ల వంటివి. ఈ నల్లచట్టాలకు వ్యతిరేకంగా 13నెలల పాటు ఢిల్లీ కేంద్రంగా రైతాంగం వీరోచిత పోరాటం నిర్వహించింది. ఫలితంగా తాత్కాలికంగా వెనక్కి తగ్గిన ప్రభుత్వం కనీస మద్దతు ధర చట్టబద్ధత అవకాశాల




పరిశీలన కోసం ఉద్యమ నాయకత్వానికి రాతపూర్వక హామీ ఇచ్చింది. మూడుసంవత్సరాలు దాటిన దీనిపై ఎలాంటిపురోగతి లేకపోగా తిరిగి దొడ్డిదారిన ఆ నల్లచట్టాలను అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నది. దానిలో భాగంగానే కొత్త వ్యవసాయ మార్కెట్ విధానాన్ని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నది. అటవీ సంరక్షణ నియమాల పేరుతో 2006 అటవీ హక్కుల చట్టానికి పాతరేయటానికి పూనుకున్నది. గిరిజన చట్టాలను రాజ్యాంగ రక్షణలను ఖాతరు చేయకుండా అటవీ భూములను, ఖనిజాలను కార్పొరేట్లకు కట్టబెట్టడం కోసమే ఎన్డీఏ ప్రభుత్వం ఈబిల్లుని తీసుకొచ్చింది. అటవీ సంరక్షణ నియమాల బిల్లు ఆమోదంపొందితే అడవులకు, అడవుల్లో నివసించే జన సమూహాలహక్కులకు ముప్పు ఏర్పడుతుందని పార్లమెంట్ సభ్యులకు కాన్స్టిట్యూషనల్ కండక్ట్ గ్రూపు తరపున 155 మంది మాజీ ఐఎఎస్ అధికారుల సంతకాలతో లేఖరాశారు. అయినాకేంద్రప్రభుత్వం వెనక్కి తగ్గకుండా ఆ బిల్లును ఆమోదింపచేసుకుంది. మరో వైపు విద్యుత్ బిల్లు 2020ని ఆమోదానికి సిద్ధంచేసుకుంది. ఇది వ్యవసాయ రంగంపై పెనుభారం మోపే బిల్లు. రైతు రుణ విముక్తి చట్టం, వ్యవసాయ పంటల కనీసం మద్దతు ధర చట్టం చేయాలని రైతాంగం చేస్తున్న ఆందోళనలను ప్రభుత్వం ఖాతరు చేయడంలేదు. ఎన్డీఏ ప్రభుత్వం వ్యవసాయ రంగునుండి రైతాంగాన్ని వెళ్లగొట్టి దానిని కార్పొరేట్లకు కట్టబెట్టే చర్యలను చేపడుతున్నది. అందులో భాగంగానే ఒక్కొక్కటిగా రైతు వ్యతిరేక విధానాలను, చట్టాలను తీసుకొస్తున్నది. ఇప్పటికే వ్యవసాయ రంగంలో ప్రభుత్వ పెట్టుబడులు ఏటేటా తగ్గిపోతూ ప్రైవేటుపెట్టుబడుల వాటా పెరిగిపోతున్నది. వ్యవసాయ పంటల సేకరణ బాధ్యత తమది కాదన్నట్టుగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలతో వ్యవసాయ రంగాన్ని దివాలా తీయిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అదే బాటలో నడుస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం రైతాంగం నుండి బలవంతపు భూసేకరణ పూనుకుంటున్న క్రమంలో జరిగిందే లగచర్ల ఘటన. కేంద్రం తీసుకొచ్చిన ఇథనాల్ విధానాన్ని తెలంగాణలో కాంగ్రెస్‌ప్రభుత్వం ఉత్సాహంగా అమలు జరుపుతున్నది. నిర్మల్ జిల్లా దిలావర్పూర్ రైతాంగం జరిపిన సంఘటిత పోరాటంతో అక్కడ వెనక్కి తగ్గినప్పటికీ రాష్ట్రంలో మిగతా 29 ఇథనాల్ కంపెనీల విషయంలో వెనక్కి రావటానికి సిద్ధంగా లేదు. 2022-23 సీఏసీపీ నివేదిక పంటల సేకరణద్వారా దేశంలో18.5శాతం రైతులకు మాత్రమే మేలుజరిగిందని తెలిపింది. అంటే 85 శాతం మంది రైతులకు ప్రభుత్వం నామమాత్రంగా ప్రకటించిన మద్దతు ధరకూడా అందలేదని అర్థమవుతుంది. ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులన్నీ కార్పొరేట్ సంస్థల గుత్తాధిపత్యంలోకి వెళ్లాయి. మార్కెట్ రంగాన్ని కూడాకార్పొరేట్ శక్తులే శాసిస్తున్నాయి. రైతాంగం పెట్టుబడికి అవసరమైన పంట రుణాలను బ్యాంకుల అందించే స్థితిలేదు. ఫలితంగా ప్రైవేటు వ్యాపారుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి అధికవడ్డీలకు పంటరుణాలు తెచ్చుకుంటున్న పరిస్థితిఉంది. అనేక వ్యయ ప్రయాసలకోర్చి పండించిన పంటలకుమార్కెట్‌లో మద్దతుధర లభించటంలేదు. దేశానికి అన్నంపెట్టే రైతన్నలపై మొదటి నుండి పాలకులు నిరక్ష్యవైఖరినే ప్రదర్శిస్తున్నారు. ప్రయివేటు వ్యాపారుల దోపిడీ, మార్కెట్ మాయాజాలంలో చిక్కుకొని విలవిలలాడుతున్న రైతాంగం పరిస్థితి గతపదేళ్ల ఎన్డీఏ పాలనలో కోలుకోలేని విధంగాదెబ్బతిన్నది. వ్యవసాయ రంగంలో పనిచేసే వారంతా రైతులే. కౌలు రైతులు, మహిళా రైతులు, వ్యవసాయ కూలీల పరిస్థితి మరింత దారుణంగా వుంది. రైతును వ్యవసాయరంగాన్ని రక్షించుకోలేకపోతే దేశంలో ఆహార కొరత ఏర్పడే ప్రమాదం పొంచి వుంది. ఇప్పటికైనా రైతులు, రైతు సంఘాలు మేల్కొనాలి. ●

**మనవి** ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# గర్భిణులకు రూ.21వేల ఆర్థిక సాయం




## మొదటి బిడ్డకు ఐదువేలు, రెండో బిడ్డకు ఆరువేలు

### ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి మేనిఫెస్టో

**న్యూఢిల్లీ, జనవరి 17:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు గడువు సమీపిస్తున్నకొద్దీ రాజకీయ పార్టీలు కురిపిస్తున్న తాయిలాలు లెక్కకుమించి ఉన్నాయి. ఫిబ్రవరి ఐదో తేదీ జరిగే పోలింగ్ కోసం బిజెపి తన మేనిఫెస్టోను విడుదల చేసింది. మహిళలే లక్ష్యంగా ఈసారి అన్ని పార్టీలు మేనిఫెస్టోలు విడుదల చేస్తున్నాయి. ఇపుడు బిజెపి కూడా అదే బాటులోకి వెళ్లింది. గర్భిణీలకు ఒక్కసారి రూ.21 వేల రూపాయలు ఆర్థికసాయం అందుతుందని, ఆరు పౌష్టికాహార కిట్లు కూడా గర్భిణీలకు అందిస్తామని హామీలు ఇచ్చింది. అలాగే మొదటి బిడ్డకు ఐదువేలు, రెండో బిడ్డకు ఆరువేలు చొప్పున అందచేస్తామని ప్రకటించింది. మహిళా సమృద్ధియోజన కింద మహిలలకు నెలకు రూ.2500 ఇస్తామని బిజెపి ప్రకటించింది. నెలకు మహిళలకు వెయ్యి రూపాయలు ఇస్తామన్న ఆప్ విఫలం అయిందని బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా విమర్శించారు. పంజాబ్‌లోకానీ ఢిల్లీలో కానీ ఆప్ ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చలేకపోయాయ యన్నారు. ప్రభుత్వం ఎల్పీజీ సిలిండర్లకు ఐదు వందల రూపాయలు సబ్సిడీ ఇస్తుందని బిజెపి అధ్యక్షుడు ప్రకటించారు. దీపావళి, హోలికి రెండుసిలిండర్లు అదనంగా ఇస్తామని ప్రకటించారు. బిజెపి అదికారంలోకి రాగానే కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్‌భారత్ ఆరోగ్యపథకం ప్రకటిస్తామని మొదటి కేబినెట్‌సమావేశంలోనే ఆమోదిస్తామని అన్నారు. ఆప్ ప్రభుత్వం కేంద్ర స్కీంను మొదటినుంచి వ్యతిరేకిస్తూ వచ్చిందని, ఇపుడు బజిఎపి అధికారంలోకి రాగానే ఆస్కీం అమలుకు తెస్తామన్నారు. అయితే ఆప్‌సర్కారు మాత్రం ఆయుష్మాన్‌కంటే మంచి పథకాలు మేం అమలుచేస్తున్నామని కేంద్రపథకాన్ని తిరస్కరించింది. అలాగే బిజెపి ఇపుడు తన మేనిఫెస్టో లో అదనపు హెల్త్‌కవర్ సీనియర్ సిటజన్లకు ఐదు లక్షలు ఇస్తున్నట్లు తెలిపారు. మొత్తంగా హెల్త్‌కవరేజి పదిలక్షలకు పెరుగుతుందని తెలిపారు. సీనియర్ సిటిజన్లకు పింఛన్ రెండువేల నుంచి 2500 వరకూ ఇస్తామని, 60 నుంచి 70 ఏళ్లవారికి ఈపథకం అమలుచేస్తామని, 70 ఏళ్లకుపైబడిన వారికి మూడువేలు ఇస్తామని, దివ్యాంగులు, వితంతువులకు సాయం కూడా మూడువేలకు పెంచినట్లు తెలిపారు. అటల్ కేంటీన్లను ఏర్పాటు చేస్తామని, ప్రతి మురికివాడలో కూడా కేవలం ఐదురూపాయలకే పూర్తి భోజనం అందేటట్లు చర్యలు తీసుకుంటామన్నారు. ఆరోగ్యమంత్రి కూడా అయిన జెపి నడ్డా ఆప్ మొహల్లా క్లినిక్‌లను విమర్శించారు. అవినీతికి కేంద్రాలుగా మారాయని, రూ.300 కోట్లమేర అవినీతి జరిగిందన్నారు. బిజెపి అధికారంలోకి రాగానే అన్ని ఆరోపణలను దర్యాప్తు చేస్తామని, ఎవరి ప్రమేయం ఉన్నా వారిని జైళ్లకు పంపించక తప్పదని అన్నారు.



## పాక్ మాజీ పిఎం ఇమ్రాన్‌ఖాన్‌కు 14 యేళ్ల జైలు శిక్ష

### ఆయన భార్య బుష్రా బీబీకి కూడా ఏడేళ్ల జైలు, జరిమానా

**ఇస్లామాబాద్, జనవరి 17:** పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్‌కు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. అల్ ఖాదిర్ కేసులో ఇమ్రాన్, ఆయన సతీమణి బుష్రా బీబీ దోషులుగా తేలారు. ఆయనకు 14 యేళ్ల జైలుశిక్ష పడగా, ఆమెకు ఏడేళ్ల జైలు శిక్షను విధిస్తూ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. అడియాలా జైలులో కట్టుదిట్టమైన భద్రత నడుమ న్యాయమూర్తి తుదితీర్పు చదివి వినిపించారు. ఇమ్రాన్, బుష్రాలకు 10 లక్షలు, 5 లక్షల పాకిస్థానీ రుపాయల జరిమానా విధించారు.

ఇమ్రాన్ దంపతులతోపాటు మరో ఆరుగురిపైనా నేషనల్ అకౌంటబులిటీ బ్యూరో (ఎన్ఎబి) 2023లో ఈ కేసు నమోదు చేసింది. లండన్‌లో ఉంటున్న పాక్ స్థిరాస్తి వ్యాపారి మాలిక్ రియాజ్ హుసేన్ నుంచి వసూలు చేసిన 19 కోట్ల పౌండ్లను బ్రిటన్ పాక్‌కు పంపగా ఆ సొమ్మును ఇమ్రాన్ దంపతులు గోల్‌మాల్ చేశారని ఆరోపణ. దీన్ని అల్‌ఖాదిర్ ట్రస్టు కేసుగా వ్యవహరిస్తున్నారు. ఇమ్రాన్ ప్రధానిగా ఉన్నప్పుడు బ్రిటన్ నుంచి అందిన ఆ 19కోట్ల పౌండ్లను జాతీయ ఖజానాలో జమచేయకుండా, సుప్రీంకోర్టు గతంలో రియాజ్ హుసేన్‌కు విధించిన జరిమానాలో కొంత మొత్తాన్ని ఆ నగదులో నుంచి కట్టడానికి అనుమతించారని అభియోగం. దీనికి బదులుగా ఇమ్రాన్ దంపతుల ట్రస్టు నెలకొల్పదలచిన అల్‌ఖాదిర్ విశ్వ విద్యాలయానికి హుసేన్ 57ఎకరాలను బహు మానంగా ఇచ్చినట్లు చెబుతున్నారు. ఆగస్టు 2023 నుంచి ఇమ్రాన్‌ఖాన్ జైలు జీవితం గడుపుతున్నారు. ఆయనపై సుమారు 200కుపైగా కేసులు నమోదయ్యాయి. అవన్నీ రాజకీయ ప్రేరేపితమైనవేనని, తనను అధికారానికి దూరంగా ఉంచేందుకు చేస్తోన్న కుట్ర అని మాజీ ప్రధాని తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఇటీవల తనపై ఉన్న జైలు శిక్ష సస్పెండ్ కావడంతో బుష్రాబీబీ ప్రస్తుతం బయటే ఉన్నారు.అయితే తాజా తీర్పు సందర్భంగా ఆమెకోర్టుకు వచ్చినట్లు తెలుస్తోంది.

# ఇవి రంగంలో పెట్టుబడుల హబ్‌గా భారత్

## భారత్ మొబిలిటీ ఎక్స్‌పోలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 17:** దేశంలో విద్యుత్‌మొబిలిటీ విస్తరణకు ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటున్నదని దిగ్గజ వ్యాపారవేత్తలు రతన్‌టాటా, ఒసాము సుజుకీ వంటివారు భారత్ ఆటోరంగం వృద్ధికి ఎంతో సహకారం అందించారని ప్రధానిమోడీ అన్నారు. మధ్యతరగతి ప్రజల కలలను సాకారంచేసేందుకు వీరి కృషి ఎంతో అమూల్యమైనదని అన్నారు. మొబిలిటి రంగంలో తమ భవిష్యత్తును రూపొందించుకోవాలనుకుంటున్న ప్రతి ఇన్వెస్టరుకు భారత్ అత్యుత్తమ పెట్టుబడుల హబ్‌గా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. భారత్‌మ ఒబిలిటీ ఎక్స్‌పో 2025ను ప్రారంబించి అనంతరం మాట్లాడిన మోడీ గ్రీన్ టెక్నాలజీ, ఈవీలు, హైడ్రోజన్ ఇంధనం, జీవ ఇంధనాల అభివృద్ధిపై భారత్ దృష్టిసారిస్తోందన్నారు. మేకిన్ ఇండియా కార్యాచరణ మన దేశంలో ఆటోపరిశ్రమ అభివృద్ధికి కీలకంగా నిలిచిందని అన్నారు. ఈ దశాబ్దం చివరినాటికి విద్యుత్ వాహనాల అమ్మకాలు ఎనిమిదిరెట్లుపెరుగుతాయని అన్నారు. ఐదేళ్లక్రితం ప్రారంభించిన ఫ్రేమ్-2 పథకం కింద రూ.8వేలకోట్లకుపైగా సబ్సిడీగా ఇచ్చామని ప్రధాని అన్నారు. దీనితో 16 లక్షలకుపైగా విద్యుత్ బస్సులు ఏర్పాటుచేసామన్నారు. ఢిల్లీలోనే 1200 కంటే ఎక్కువ విద్యుత్ బస్సులు నడుస్తున్నాయని తెలిపారు. ఒకప్పుడు భారత దేశంలో నాణ్యమైన రోడ్లు లేకపోవడంతో ప్రజలు కార్లు కొనుగోలుచేయడానికి ఆసక్తి చూపించకపోయేవారని ప్రధాని అన్నారు. ప్రస్తుతం ఆపరిస్థితి మారుతుండటంతో కార్లకు డిమాండ్ పెరుగుతోందన్నారు. ఏడాదికి సుమారు 2.5 కోట్ల కార్లు అమ్ముతున్నారని గుర్తుచేసారు. పెరుగుతున్న మధ్యతరగతి వేగవంతమైన పట్టణీకరణ సరసమైన వాహనాలు భారత దేశంలో ఆటోరంగాన్ని ముందుకు తీసుకువెళుతున్నాయని ప్రధాని అన్నారు. సుమారు 25 కోట్లమందిప్రజలు పేదరికం నునంచి బయటపడ్డారని, వీరు వాహనాలను కొనుగోలు చేయాలనుకుంటున్నారని ప్రధానిమోడీ చెప్పారు. ఈవీలను ప్రోత్సహించడానికి పలు ప్రాంతాల్లో ఛార్జింగ్ పాయింట్లను ఏర్పాటు చేసామన్నారు. న్యూఢిల్లీలోని భారత్‌మండపమ్‌లో ప్రారంబం అయిన భారత్‌మొబిలిటి ఎక్స్‌పో 22 వరకూ జరుగుతుంది. యశోభూమి, గ్రేటం ర్నోయిడా లోని ఇండియా ఎక్స్‌పో సెంటర్ అండ్ మార్ట్ వేదికల్లో ఎక్స్‌పో కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు,





## క్రిప్టో కరెన్సీకి జాతీయస్థాయి ప్రాధాన్యం

### డొనాల్డ్ ట్రంప్ యోచన!

**వాషింగ్టన్, జనవరి 17:** అమెరికా తదుపరి అధ్యక్షుడిగా డొనాల్డ్‌ట్రంప్ విజయం సాధించడంతో క్రిప్టోకరెన్సీ బిట్‌కాయిన్ జోరుమీదుంది. క్రిప్టో కరెన్సీకి అనుకూలంగా ట్రంప్ సర్కారు నిర్ణయాలు ఉండొచ్చన్న అంచనాలతో దీని విలువ రికార్డు స్థాయిలో పెరుగుతోంది. ఈ క్రమంలో అమెరికా జాతీయ ప్రాధాన్యత అంశంగా క్రిప్టో కరెన్సీని మార్చే దిశగా ట్రంప్ ఉత్తర్వులు ఇచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నెల 20న అమెరికా అధ్యక్షుడిగా ఆయన బాధ్యతలు స్వీకరించిన తర్వాత క్రిప్టోపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని బ్లూమ్‌బర్గ్ కథనం పేర్కొంది. అలాగే క్రిప్టో రంగానికి సంబంధించిన విధివిధానాల నిమిత్తం క్రిప్టో కరెన్సీ అడ్వైజరీ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది.

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి, రెండోసారి విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్‌నకు క్రిప్టో పరిశ్రమ నుంచి భారీ మద్దతు లభించింది. ఆయన పదవీస్వీకార సమయంలో వేడుకలు, ఇతర ప్రారంభోత్సవ కార్యక్రమాల నిర్వహణ నిధికి ఆ సంస్థల నుంచి నిధులు అందాయి. అలాగే కొత్త ప్రభుత్వంతో సంబంధాలను చాటుకునేలా వాషింగ్టన్‌లో 'ఇనాగరల్ క్రిప్టోబాల్' పేరిట శుక్రవారం ఒక కార్యక్రమాన్ని నిర్వహించనున్నాయి.

ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ పాలనలో క్రిప్టో రంగం తీవ్ర ఒడుదొడుకులను ఎదుర్కొంది. అయితే ట్రంప్ తీసుకువస్తారని భావిస్తోన్న ఉత్తర్వుల్లో అన్ని ప్రభుత్వ ఏజెన్సీలు డిజిటల్ ఆస్తులకు సంబంధించిన తన విధానాలను సమీక్షించుకునేలా ఆదేశాలు ఉండొచ్చని ఆ కథనం పేర్కొంది.

అలాగే ఆ సంస్థలపై కొన సాగుతోన్న వ్యాజ్యాలను నిలిపివేయడంపైనా చర్చ జరుగుతున్నట్లు సమాచారం. ఈ చర్యలు గనక అమలైతే ట్రంప్ హయాంలో క్రిప్టో రంగం దూసుకెళ్లనుందని అంచనాలు వ్యక్తమవుతు న్నాయి. ఇదిలా ఉంటే ట్రంప్ సన్నిహితుడు, ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్ క్రిప్టో కరెన్సీకి మస్క్ మద్దతు ఇస్తుంటారన్న సంగతి తెలిసిందే.



## మెట్రోలో విద్యార్థులకు 50% రాయితీ

### ఉచితంగా బస్సు ప్రయాణం

### ఢిల్లీ ఎన్నికల్లో కేజ్రీవాల్ కొత్త హామీలు

**న్యూఢిల్లీ, జనవరి 17:** ఢిల్లీలో మూడోసారి తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అందరు స్కూలు,కళాశాల పిల్లలకు ఉచితబస్సు ప్రయాణం అందిస్తామని ఆప్ నేత మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. ఎన్నికల గడువు సమీపించేకొద్దీ రాజకీయ పార్టీలు తమతమ హామీలను పెంచుకుంటూ పోతున్నాయి. మెట్రో రైళ్లలో విద్యార్థులకు 50శాతం రాయితీ ఇవ్వాలని కోరారు. ఢిల్లీప్రభుత్వంలో కేంద్రం ఇందుకు సంబంధించి సహకరిస్తే అందుకయ్యే వ్యయం 50శాతం భరిస్తామని వెల్లడించారు. ఈప్రకటనకు ముందే కేజ్రీవాల ప్రధానిమోడీకి లేఖరాసి 50శాతం రాయితీ కల్పించాలని కోరారు. దేశ రాజధానిలో ప్రధాన రవాణా మార్గం విద్యార్థులకు మెట్రోరైల్ అని ఆదిశగా కేంద్రం ముందుకురావాలని కోరారు. ఆర్థికభారం కాకుండా ఉండేందుకు ఆర్థిక వ్యయంకారణంగా వారి చదువులు నిలిచిపోకుండా ఉండేందుకు కేంద్రం మెట్రోరైళ్లలో 50శాతం రాయితీ ఇవ్వాలని కోరారు. దేశాభివృద్ధికి విద్యకూడా కీలకమేనని, ఎంతో మంది అట్టడుగు వర్గాలపిల్లలు చదువుకోలేక పోతున్నారని అన్నారు. కేజ్రీవాల్ ఇప్పటికే డజనుకుపైగా సంక్షేమ హామీలను ఢిల్లీప్రజల కోసం గుప్పించారు. ఢిల్లీలో ఎక్కువ మంది విద్యార్థులే ఉంటారని, మొదటిసారి ఓటుహక్కు పొందిన విద్యార్థులను పరిగణనలోనికి తీసుకుని వారికి రాయితీ కల్పించాలనికోరారు. ఢిల్లీకి జీవనాడి మెట్రోరైల్ అని అన్నారు. ఇందుకోసం ఫిఫ్టీ ఫిఫ్టీ చొప్పున కేంద్ర రాష్ట్రాలుభరించాలని సూచించారు. ఢిల్లీప్రభుత్వం అందుకు సిదమేనని అన్నారు. ఈ రాయితీని కేంద్రరాష్ట్రాలు చెరిసగం పంచుకోవాలని కూడా సూచించారు. ఈ కార్యాచరణ కేవలం ప్రజాసంక్షేమం దృష్టిలో ఉంచుకుని మాత్రమేనని, రాజకీయకోణంలో కాదని ఆయన అన్నారు. ప్రధాని ఈ సూచనకు అంగీకరిస్తారన్న నమ్మకం ఉందని, యువత, విద్యార్థులపట్ల ప్రధానికి కూడా ఆపేక్ష ఉందన్నారు. ఎన్నికల తర్వాత మేం విద్యార్థులకు ఉచిత బస్ ప్రయాణం ఆమోదిస్తామని, మెట్రో విద్యార్థులకు 50శాతం రాయితీని ఇస్తామన్నారు.

మేం విద్యార్థులకు 50శాతం రాయితీ కోరుతున్నామని, బిజెపి ఈ అంశాన్ని తన మేనిఫెస్టోలో ఉంచాలని బిజెపి అంగీ రించక పోతే మొదటిసారి ఓటు హక్కు పొందిన విద్యార్థులు వారికి ఎందుకు ఓటువేయాలని కేజ్రీవాల్ ప్రశ్నించారు.

# నాసిరకం రోడ్లు నిర్మిస్తే జైళ్లకే..

## కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ

**న్యూఢిల్లీ, జనవరి 17:** నాసిరకం రోడ్డు నిర్మాణాలను నాన్‌బెయిలబుల్ నేరంగా పరిగణించాలని కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ పేర్కొన్నారు. ఇంజనీర్లను రోడ్డుప్రమాదాలకు బాధ్యులను చేసి జైలుకు పంపించాలని రవాణామంత్రి అభిప్రాయం వ్యక్తంచేసారు. సిఐఐ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ రోడ్డుప్రమాదాల్లో భారత్‌ప్రపంచంలోనే ఫస్ట్‌లో ఉందని రోడ్డుప్రమాద మరణాలను 2030 కల్లా సగానికి తగ్గించాలని తాము లక్ష్యంగా నిర్దేశించామన్నారు. 2023లో దేశంలో ఐదులక్షల రోడ్డు ప్రమాదాలు జరిగితే 1.72 లక్షలమంది చనిపోయారన్నారు. వీరిలో 1.14 లక్షలమంది 18 నుంచి 45 ఏళ్లవయసువారు కాగా చిన్నారులు పదివేలమంది ఉన్నారన్నారు. హెల్మెట్‌ధరించని కారణంగా 55 వేలమంది చనిపోగా సీటు బెలు ్టపెట్టుకోకపోవడంవల్ల 30వేలమందిమృత్యువాత పడ్డారన్నారు. హైవేలపై ప్రమాదకర ప్రాంతాలను మెరుగుపరిచేందుకు రూ.40వేల కోట్లు వెచ్చిస్తున్నట్లు మంత్రి గడ్కరీ అన్నారు. తీవ్రంగా ఉన్న డ్రైవర్లకొరతను పరిష్కరించేందుకు డ్రైవర్ల శిక్షణ ఫిట్‌నెస్ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని కేంద్రమంత్రి సిఐఐ ప్రతినిధులను కోరారు. డ్రైవర్లు డ్యూటీలో అలసట, నిద్రలేమితో ఉన్నట్లయితే గుర్తించేందుకు ట్రక్కుల్లో ప్రత్యేక డివైస్‌లను అమర్చాలని నిర్ణయించామన్నారు. చాలా దేశాల్లో డ్రైవర్లు8 గంటలు దాటితే పనిచేయరని, మనవద్ద మాత్రం 15 గంటలు, 18 గంటలు దాటినా నిరంతరాయంగా పనిచేస్తూనే ఉంటారన్నారు. రహదారి భద్రతకోసం ఈ సమస్యలను మనం గుర్తించాలని, 5-11 తరగతుల విద్యార్థులకు రోడ్డుభద్రతకు రాయబారులుగా తీర్చిదిద్దాలని కేంద్రమంత్రి అన్నారు. రోడ్డు రవాణా హైవేల కార్యదర్శి వి.ఉమాశంకర్ మాట్లాడుతూ రహదారి భద్రత కార్యాచరణ ప్రజా ఉద్యమంగా మారాలని అభిప్రాయపడ్డారు.





## ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరపున పోరాడిన 12మంది భారతీయులు మృతి, మరో 16 మంది అదృశ్యం

**న్యూఢిల్లీ, జనవరి 17:** ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరఫున పోరాడిన భారతీయుల్లో 12 మంది మరణించారు. మరో 16 మంది ఆచూకీ తెలియడం లేదు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ విషయాన్ని నిర్ధారించింది. యుద్ధంలో మరణించిన భారతీయుల మృతదేహాలను, గాయపడిన వారిని దేశానికి రప్పించేందుకు ప్రయత్నిస్తున్నట్లు వివరించింది. ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యా తరఫున పోరాడిన కేరళకు చెందిన బినిల్‌బాబు మరణించాడు. గాయపడిన మరో భారతీయుడు జైన్ టికె, మాస్కోలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా, తాజా మరణాల నేపథ్యంలో ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా తరఫున పోరాడుతున్న భారతీయులపై విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందించింది. విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఇప్పటి వరకు 126మంది భారత పౌరులు రష్యా సైన్యంలో పనిచేశారని తెలిపారు. 96 మందిని రష్యా ఆర్మీ నుంచి డిశ్చార్జ్ చేయడంతో వారు దేశానికి తిరిగివచ్చినట్లు చెప్పారు. మరోవైపు రష్యా సైన్యంలో చేరిన వారిలో 12 మంది భారతీయపౌరులు మరణించారని రణధీర్ జైస్వాల్ తెలిపారు. ప్రస్తుతం రష్యా ఆర్మీలో 18 మంది భారతీయులు మిగిలిఉన్నట్లు తెలిపారు. అయితే వీరిలో 16 మంది ఆచూకీ తెలియడం లేదని అన్నారు. వారు తప్పిపోయినట్లుగా రష్యా పేర్కొన్నదని వివరించారు. మిగిలిన భారతీయులను రష్యా ఆర్మీనుంచి డిశ్చార్జ్ చేసి త్వరగా స్వదేశానికి పంపాలని ఆ దేశాన్ని భారత్ కోరిందన్నారు.

# మూడేళ్లుగా పెండింగ్‌లో ఉంటే మీరేంచేస్తున్నట్లు?

## తమిళనాడు గవర్నర్ వైఖరిపై సుప్రీం తీవ్ర స్వరం

**న్యూఢిల్లీ, జనవరి 17:** తమిళనాడు గవర్నర్,సీఎం స్టాలిన్ ప్రభుత్వానికి మధ్య సుదీర్ఘకాలంగా



నలుగుతున్న వివాదాలను వెంటనే పరిష్కరించుకోవాలని సుప్రీంకోర్టు హెచ్చరించింది. అధికారంలో ఉన్న డిఎంకెకు గవర్నర్ ఆర్ ఎన్‌రవి మధ్య పచ్చగడ్డివేస్తే భగ్గుమంటున్న చందంగా వివాదాలు పెరిగాయి. జస్టిస్ ఎస్బీ పార్థీవాలా అధ్యక్షతన ఉన్న బెంచ్ పిటిషన్లను విచారణకు స్వీకరించి అనేక పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే పరిష్కరించాలని, అలాగే వైస్‌ఛాన్సలర్ల నియామకాలకు సంబంధించిన బిల్లులు వెంటనే క్లియర్‌చేయాలని, వచ్చే వాయిదా తేదీనాటికి పరిష్కారం అయితే మంచిదేనని లేనిపక్షంలో మేమే పరిష్కరిస్తామని హెచ్చరించారు. యూనివర్సిటీలకు గౌరవ కులపతి హోదాలో ఉపకులపతులను తానే నియమించాలన్న పట్టుదలతో గవర్నర్ ఉన్నారు. తమిళనాడుప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే ఈ వర్సిటీలకు వైస్‌ఛాన్సలర్ల నియామకాలల్లో గవర్నర్‌కే తుది అధికారాలుంటాయని ఆర్ఎన్ రవి స్పష్టం చేస్తూ వీరి నియామకాలకోసం ఒక ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేసారు. మద్రాస్ యూనివర్సిటీ, భారతిహార్ యూనివర్సిటీ, తమిళనాడు టీచర్ ట్రైనింగ్ యూనివర్సిటీలకు వైస్‌ఛాన్సలర్ల నియామకాలకోసం ఒక కమిటీని ప్రకటించారు. అయితే ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రభుత్వం దీనిపై గత ఏడాది సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రాష్ట్రప్రభుత్వం ఈచర్య అక్రమమని కమిటీని మళ్లీ నియమించింది. యుజిసి సభ్యులను తొలగించింది. కేంద్ర విద్యాశాఖ ఆధ్వర్యంలోనడిచే యుజిసి సభ్యులను మినహాయించి కమిటీని ఏర్పాటు చేసింది. అయితే గవర్నర్ తర్వాత తాను నియమించిన సెర్చికమిటీలను ఉపసంహారించారు. అంతకుముందు డిఎంకె సుప్రీంకోర్టును ఆశ్రయించి గవర్నర్ అన్ని బిల్లులను క్లియర్ చేసేటట్లు ఆదేశాలు ఇవ్వాలని కోరింది. వాటిలో రెండు గతంలో ఎఐఎడిఎంకె ప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లులు కూడా ఉన్నాయని తెలిపింది. బిజెపి నియమించిన ఆర్ఎన్‌రవి కావాలనే ఈ బిల్లులను ఆమోదించకుండా జాప్యం చేస్తున్నారని, ఎన్నికయిన ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ప్రజల్లో చులకనచేసేందుకు గవర్నర్లను బిజెపి పాచికలుగా వాడుకుంటున్నదని ఆరోపించింది. గతంలో నవంబరు 2023లో కోర్టు ఈ ఆరోపణలను తీవ్రంగాపరిగణించింది. 2020 నుంచి ఈ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, మూడేళ్లుగా మీరేంచేస్తున్నట్లు అని ప్రశ్నించింది. పదిబిల్లులను ఆర్ఎన్‌రవి వెనక్కిపంపించారని, అవే బిల్లులపై ఇపుడు విచారణజరుగుతోందని ఈ తరహా బిల్లులే ఇపుడు పంజాబ్, కేరళ రాష్ట్రాల్లో కూడా పెండింగ్‌లో ఉన్నాయని అవికూడా విచారణక వచ్చాయని గుర్తుచేసారు. అసెంబ్లీకి పంపించకుండా గవర్నర్ ఏ బిల్లును అయినా తన సమ్మతి తెలపకుండా పెండింగ్‌లో ఉంచవచ్చా అని ప్రశ్నించారు. రాజ్యాంగంలోని 200వ అధికరణం ప్రకారంమూడు ఆప్షన్లు ఉంటాయని, గవర్నర్‌కు వచ్చిన బిల్లులు క్లియర్‌చేయడం, లేదా పక్కనపెట్టడం, లేదంటే రాష్ట్రపతికి పంపించడం మూడు అంశాలు కీలకంగా ఉంటాయన్నారు. గవర్నర్ తరపున హాజరయిన సొలిసిటర్‌జనరల్ తుషార్‌రవి మాట్లాడుతూ గవర్నర్ అంటే టెక్నికల్ సూపర్ వైజర్‌కాదని బిల్లులు పాస్ చేయడంలో కీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందని అన్నారు.



## ఆగిఉన్న బస్సును ఢీకొన్న మినీ వ్యాన్

# 9మంది దుర్మరణం

**ముంబయి, జనవరి 17:** ఆగి ఉన్న బస్సును మినీ వ్యాన్ ఢీకొట్టింది. ఆ వాహనంలోని 9 మంది ఈ ప్రమాదంలో మరణించారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోస్ట్‌మార్టం కోసం మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మహారాష్ట్రలోని పూణె జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం ఉదయం పదిగంటల సమయంలో పూణె, నాసిక్ హైవేపై నారాయణగావ్ వైపు వెళుతున్న మినీ వ్యాన్‌ను టెంపో ఢీకొట్టింది. దీంతో మినీ వ్యాన్ అదుపు తప్పింది. రోడ్డు పక్కన ఆగి ఉన్న ఖాళీ బస్సును అది బలంగా ఢీకొట్టింది. కాగా, ఈ ప్రమాదం గురించి తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మినీ వ్యాన్‌లో ప్రయాణించిన 9 మంది ఈ ప్రమాదంలో మరణించినట్లు తెలిపారు. మృతులను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. పోస్ట్‌మార్టం కోసం మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వివరించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# హెచ్‌వన్‌బి ఉద్యోగుల వేతనాలు భారీగా పెంచాలి

## సెనేటర్ బెర్నీ శాండర్స్ ప్రతిపాదన

**వాషింగ్టన్, జనవరి 17:** మంచి వేతనాలు అందుకునే అమెరికన్ ఉద్యోగులను తొలగించేందుకే హెచ్‌వన్‌బి ఉపయోగపడుతోందని అమెరికన్ సెనేటర్ బెర్నీ శాండర్స్ ఆరోపించారు. వారి స్థానంలో తక్కువ వేతనాలకే వచ్చే విదేశీ కార్మికులను అధిక సంఖ్యలో కంపెనీలు నియమించుకుంటున్నాయని తెలిపారు. హెచ్‌వన్‌బి వీసాలకు అవకాశం కల్పిస్తున్న లాకెన్ రిలే చట్టాన్ని సవరించాలని కోరుతూ చట్టసభలో ఒక ప్రతిపాదనను శాండర్స్ ప్రవేశపెట్టారు. హెచ్‌వన్‌బి వీసాల కోసం కంపెనీలు చెల్లించాల్సిన రుసుములను రెట్టింపు చేయాలన్నారు. తద్వారా లభించే ఆదాయంతో 20 వేలమంది అమెరికన్ విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వవచ్చని తెలిపారు. హెచ్‌వన్‌బి కార్మికులకు కంపెనీలు చెల్లించే వేతనాలను కూడా భారీగా పెంచాలని డిమాండ్ చేసారు. తక్కువ వేతనాలకు వచ్చే విదేశీ కార్మికులను నియమించుకోవడం ద్వారా కార్పొరేట్ సంస్థలు భారీ మొత్తంలో డబ్బును మిగుల్చుకుంటున్నాయని విమర్శించారు. హెచ్‌వన్‌బి వీసాలను సమర్థిస్తున్న టెస్లా అధినేత ఎలాన్ మస్క్ భారతీయ అమెరికన్ పారిశ్రామికవేత్త వివేక్ రామస్వామిలపైనా శాండర్స్ తీవ్రస్థాయిలో విమర్శలు చేసారు.



## ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల అసిస్టెంట్ ప్రొఫెసర్ల ర్యాటిఫికేషన్ ప్రారంభం

### 20 వరకు కొనసాగించనున్న జెఎన్‌టియు

### మొదటిరోజు ఇంటర్వ్యూల్లో పాల్గొన్న విసి బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల ర్యాటిఫికేషన్ కోసం నిర్వహించే ఇంటర్వ్యూలను శుక్రవారం నుంచి కూకట్‌పల్లిలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ(జేఎన్‌టీయూ) క్యాంపస్‌లో ప్రారంభించారు. యూనివర్సిటీ ఇన్‌ఛార్జ్ వీసీగా కొనసాగుతున్న ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి మొదటి రోజు ఇంటర్వ్యూల్లో పాల్గొని అభ్యర్థులను ప్రశ్నించారు. జేఎన్‌టీయూ పరిధిలోని అఫిలియేటెడ్ ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల అసిస్టెంట్ ప్రొఫెసర్ల ర్యాటిఫికేషన్ కోసం నిర్వహించే ఇంటర్వ్యూలను ఈ నెల 20 వరకు కొనసాగించనున్నారు. జేఎన్‌టీయూ ఇన్‌ఛార్జ్ వీసీ ప్రొఫెసర్ వి బాలకిష్టా రెడ్డితోపాటు వర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ కె విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వర రావు పరిశీలించారు. ఇంటర్వ్యూలకు హాజరైన అభ్యర్థులతో వీసీ ప్యానెల్ సభ్యుల సమక్షంలో వివిధ అంశాలపై ప్రశ్నలు అడిగి, అభ్యర్థుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఇంటర్వ్యూలు పూర్తయిన తరువాత వారి నియామక ప్రక్రియ కొనసాగనుంది.



ప్రజావాణిలో దరఖాస్తులు అందజేసేందుకు తరలివచ్చిన ప్రజలు

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 3,053

**హైదరాబాద్ (బేగంపేట), జనవరి 17, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 3,053 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 111 దరఖాస్తులు, విద్యుత్ శాఖకు సంబంధించి 100 దరఖాస్తులు, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 55 దరఖాస్తులు, ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం 2,691 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 96 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా.జి. చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## రూ. 2,500 అపరాధ రుసుంతో ఇంటర్ పరీక్ష ఫీజు గడువు 25 వరకు

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ విద్యార్థులు అపరాధ రుసుంతో వార్షిక పరీక్ష ఫీజు చెల్లించడానికి గడువును మరోసారి పొడిగిస్తూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. రూ. 2500 అపరాధ రుసుంతో ఈ నెల 25 వరకు చెల్లించడానికి అవకాశం కల్పిస్తున్నట్టు ఇంటర్ బోర్డు సెక్రటరీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 2తో అపరాధ రుసుం రూ. 1000తో ఇంటర్ పరీక్ష ఫీజు గడువు ముగిసినప్పటికీ.. అపరాధ రుసుం రూ. 2500తో ఈ నెల 16 వరకు చెల్లించడానికి అవకాశం కల్పిస్తూ ఈ నెల 6న ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు మరోసారి గడువును ఈ నెల 25 వరకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని సుమారు లక్ష మంది వరకు ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్ష ఫీజును చెల్లించకపోవడంతో ఇంటర్ బోర్డు అపరాధ రుసుంతో పరీక్ష ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించింది. రాష్ట్రంలోని మిక్స్‌డ్ అక్యూపెన్సీలో కొనసాగుతున్న 240కిపైగా ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలకు 2024-25 విద్యాసంవత్సరానికి జీవో నంబర్ 29ని అభయన్స్‌లో పెడుతూ కాలేజీలకు ఈ ఏడాది వరకు తాత్కాలికంగా ఫైర్ ఎన్‌వోసీ ఇస్తున్నట్టు హోం శాఖ రెండు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో మిక్స్‌డ్ అక్యూపెన్సీలో కొనసాగుతున్న కాలేజీలకి ఫైర్ ఎన్‌వోసీ నుంచి మినహాయింపు లభించడంతో వాటికి అనుమతిసూన ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. దీంతో ఆయా కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులు ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పిస్తూ అపరాధ రుసుంతో ఈ నెల 25 వరకు అవకాశం కల్పిస్తూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది.

## గ్రీన్‌కో సంస్థను కాపాడే ప్రయత్నంలో కెటిఆర్

### దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** గ్రీన్ కో సంస్థను కాపాడే ప్రయత్నం కేటీఆర్ చేస్తున్నాడని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్‌రెడ్డి ఆరోపించారు. సిఎల్‌పిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అధికారం పోయింది, అవినీతి బయటపడుతోందని అసహనంతో భయంతో కెటిఆర్ అడ్డగోలుగా విమర్శలు చేస్తున్నారని ఆయన తెలిపారు. గ్రీన్‌కో సంస్థతో నీకు సంబంధాలు లేకపోతే ఎందుకు అక్రమంగా బదలాయించావో కేటిఆర్ సభ్యసమాజానికి తెలుపాలని ఆయన డిమాండ్ చేశారు. కెసిఆర్ కుటుంబం అంతా కుంభకోణాల్లో ఉందని దుయ్యబట్టారు. కెటిఆర్ వ్యవహారాలన్నీ తెలిసే మాజీ సిఎం కెసిఆర్ బయటకు రాకుండా ఫామ్‌హౌజ్‌కే పరిమితమయ్యారని అన్నారు.

## చెడు వ్యసనాలకు బానిస అయిన కొడుకును నరికి చంపిన కసాయి

### పోలీసులకు లొంగిపోయిన నిందితుడు

**మనోహరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** ప్రతిరోజు మద్యం తాగొచ్చి తల్లిదండ్రులను వేధించడంతోపాటు మంచిగా ఉండాలని నచ్చచెప్పే తల్లిదండ్రులను చంపేస్తానని బెదిరించడంతోపాటు తండ్రి దుర్గయ్యతో గొడవకు దిగిన కొడుకును అతడు నిద్రిస్తున్నప్పుడు కత్తితో నరికిచంపి, ఆ తరువాత పోలీసులకు లొంగిపోయిన సంఘటన మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేటలో చోటు చేసుకుంది. తూప్రాన్ సిఐ రంగకృష్ణ తెలిపిన వివారల ప్రకారం.. మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేటకు చెందిన మాదాను దుర్గయ్యకు ఇద్దరు కుమారులు. చిన్నకొడుకు శ్రీకాంత్ (29) తాగుడుకు బానిసై రోజు మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలను సేవిస్తుండేవాడని తెలిపారు. పైగా జులాయిగా తిరుగుతూ ప్రతి నిత్యం మద్యం తాగి వచ్చి తల్లిదండ్రులో గొడవకు దిగేవాడన్నారు. ఎన్నిసార్లు చెప్పినా కొడుకు వినకపోవడంతో విసిగిపోయిన తండ్రి దుర్గయ్య విసిగిపోయాడన్నారు. రోజులాగే గురువారం రాత్రి మద్యం తాగి వచ్చి తండ్రి దుర్గయ్యతో గొడవకు దిగినట్లు తెలిపారు. దీంతో మనస్తాపానికి గురైన తండ్రి దుర్గయ్య మద్యం మత్తులో నిద్రిస్తున్న కొడుకు శ్రీకాంత్‌పై కత్తితో దాడిచేసి నరికి హత్య చేశాడు. అనంతరం మనోహరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయాడు. తూప్రాన్ సీఐ రంగకృష్ణ, మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్‌లు సంఘటన స్థలాన్ని పరిశీలించి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని నిందితుడు తండ్రి దుర్గయ్యను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ సుభాష్‌గౌడ్ తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న సిఐ రంగకృష్ణ

# ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు సకాలంలో ఖర్చు చేయాల్సిందే

### అటవీభూముల్లో సోలార్, అంతర్ పంటలు

### డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క స్పష్టీకరణ



**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** ప్రతి శాఖలోనూ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు సకాలంలో ఖర్చు చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అంతేకాకుండా ఆయా శాఖల వారీగా ప్రతినెలా ఖర్చుల వివరాలు వెల్లడించాలన్నారు. హైదరాబాద్ సచివాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో సమావేశంలో మాట్లాడుతూ ఉన్న నిధులను సంపూర్ణ స్థాయిలో వినియోగించాలన్నారు. సబ్ ప్లాన్ చట్టం ప్రకారం చేస్తున్న వ్యయం ఆయా వర్గాల్లో ఆదాయం బాగా పెరిగేలా, ఆస్తులు మరింత సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఇప్పటివరకు నిధులు ఖర్చు చేయని శాఖల అధికారులు రాబోయే రెండు నెలల్లో లక్ష్యాన్ని చేరుకునేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. బడ్జెట్ యేతర నిధులు ఖర్చు చేసే సమయంలోను ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ప్రకారం జనాభా దామాషాలో నిధుల ఖర్చు జరిగిందా, లేదా అనే సమాచారం అందించాలని తెలిపారు. ఇకనుంచి సెస్ అధికారులు తమ నివేదికలను ఫైనాన్స్, ప్లానింగ్ శాఖ అధికారులకు అందజేసి వారితో తరచూ సమావేశం కావాలని ఆదేశించారు. కాగా అటవీ భూముల్లో సోలార్ పవర్ ద్వారా మోటార్ల వినియోగించడం. ఆయా భూముల్లో వెదురు, అవకాడో, పామాయిల్ వంటి వాటితోపాటు అంతర పంటల సాగు ప్రాజెక్టులు డిజైన్ చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం పనులను అనుసంధానం చేయాలని సూచించారు. తద్వారా అడవులను సంరక్షించడంతో పాటు, ఆదివాసి, గిరిజన రైతులకు ఆదాయాలు పెరుగుతాయని తెలిపారు. మూసి నిర్వాసితులవుతున్న ఎస్సీ, ఎస్టీ మహిళలను గుర్తించి వారిని స్వయం సహాయక సంఘ సభ్యులుగా చేర్పించాలని పేర్కొన్నారు.

అంతేకాకుండా వారికి వడ్డీ లేని రుణాలు అందించి వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని వెల్లడించారు. పట్టణ ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీలకు స్వయం ఉపాధి పథకాలు విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. ఇందుకు మున్సిపాలిటీలు, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రవాణా వాహనాలు, క్లీనింగ్ యంత్రాలు ఆయా వర్గాలకు అందించాలని తెలియచేశారు.

ఇందిర జల ప్రభ, మరమ్మతులకు గురైన ఎత్తిపోతల పథకాలను పునరుద్ధరించి ఎస్సీ, ఎస్టీ రైతులకు ఆర్థిక చేయూతను అందించాలన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేసేందుకు వివిధ శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీలతో ఎస్సీ, ఎస్టీ శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలు సమావేశమై ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీలు రామకృష్ణారావు, వికాస్ రాజ్, మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్, ఎస్సీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, ఎస్టీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు.

## రైతుభరోసా క్రెడిట్ కొట్టేయడానికి బిఆర్ఎస్ దీక్షలు

### ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆరోపణలు

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ దీక్ష చేస్తేనే కాంగ్రెస్ రైతు భరోసా అమలు చేస్తుందని చెప్పుకోవడానికి దొంగదీక్షలు చేస్తున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం సిఎల్‌పి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూకేటీఆర్ ఒక వైపు విచారణ ఎదుర్కొంటు ఇంకో వైపు జడ్జి దగ్గరకు విచరణకు సిద్ధం అంటుండు అని ఎద్దేవాచేశారు. ప్రజల దృష్టిని మళ్లించడానికి రాజకీయ ఎత్తుగడలు కేటిఆర్ వేస్తుండని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిలో దేశంలో ఎక్కడ లేని విధంగా రైతు సంక్షేమం కోసం పాటు పడుతుందని ఆయన అన్నారు. రుణాలు మాఫీచేసేశాం అనితెలిపారు. రైతు భరోసా పేరుతో ఈనెల 26 నుండి రైతుకు ప్రోత్సహం కింద ఎకరాకు 12 వేలు ఇస్తుందని వివరించారు. రైతు కూలీలకు ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయం ఇస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ రైతు బంధు పేరుతో ఏడాదికి 8వేల నుండి పది వేలు ఇస్తే కాంగ్రెస్ పది వేల నుండి 12 వేలు ఇస్తుందని ఆయన అన్నారు.

భవిషత్తులో 14వేలు కూడా కాంగ్రెస్ ఇవ్వబోతోందని హామి ఇచ్చారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా ఎకరాకు 500 బోనస్ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని గుర్తుచేశారు. రేషన్ కార్డుల ప్రక్రియ కూడా ఈనెల 26నుండి ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ హౌజింగ్ స్కీంను నిర్లక్ష్యంచేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ 2023 ఎన్నికల టైం లో రైతు ఋణమాఫి ఎత్తివేసిందిబీజేపీ ఋణమాఫి మాట ఊసే ఎత్తలేదు అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఋణమాపి చేస్తుంటే కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా ఉండి నీతి ఆయోగ్‌లో ప్రస్తావిస్తే బాగుండేది రైతాంగానికి ఉచిత విద్యుత్ పేటెంట్ అంటే అది కాంగ్రెస్‌దే అని ఆయన అన్నారు.



సెల్‌ఫోన్ వెలుతురులో విధులు నిర్వహిస్తున్న దృశ్యం

## సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో అంధకారం

### బకాయిలు చెల్లించలేదని విద్యుత్ నిలిపివేత

### సెల్‌ఫోన్ వెలుతురులో విధులు

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 17, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయానికి విద్యుత్ సరఫరాను సెస్ అధికారులు నిలిపివేశారు. కోట్లాది రూపాయల విద్యుత్ బిల్లులు బకాయిలు ఉండడంతో అధికారులు మున్సిపల్ కార్యాలయానికి విద్యుత్ సరఫరా బంద్ చేశారు. బకాయిలు వెంటనే చెల్లించాలని సెస్ అధికారులు విద్యుత్‌ను శుక్రవారం నిలిపివేయడంతో చీకటిలోనే అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించడం కనిపించింది. పలువురు అధికారులు సెల్‌పోన్ వెలుతురులో విదులు నిర్వహించడం జరిగింది. విద్యుత్ సరఫరా లేకపోవడంతో మున్సిపల్ కార్యాలయంలో కంప్యూటర్, ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయాయి. ఇప్పటి వరకు సెస్ సంస్థకు మున్సిపల్ 4 కోట్ల 58 లక్షల 90 వేల 749 రూపాయలు బకాయిలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. గత ఏడాది డిసెంబర్ నెలలో, ఈ ఏడాది జనవరిలో విద్యుత్ బకాయిలు చెల్లించాలని సెస్ అధికారులు నోటీసులు అందించిన మున్సిపల్ అధికారులు చెల్లించకపోవడంతో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. ఆ తరువాత మున్సిపల్ కమిషనర్ సెస్ అధికారులతో మాట్లాడి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. మున్సిపల్ కార్యాలయానికి విద్యుత్ నిలిపివేసిన సంఘటన చర్చనీయంశంగా మారింది.

## నాణ్యమైన విత్తనాలు, సాగునీటి కోసం సర్కారు కృషి

### కృష్ణా జలాలపై 500 టిఎంసిల వాటా రావాలి

### రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ చిన్నారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్‌చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి

**హైదరాబాద్ (అత్తాపూర్) జనవరి 17, ప్రభాతవార్త :** సారవంతమైన నేల, సాగుకు అవసరమయ్యే నీరు, నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించినట్లయితే వారు బంగారు పంటలు పండిస్తారని, అందుకోసం ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్‌చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు నేతృత్వంలో కృషి జరుగుతుందన్నారు. తెలంగాణ అగ్రికల్చరల్ ఆఫీసర్స్ అసోసియేషన్ కేంద్ర సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాజేంద్రనగర్ లోని వ్యవసాయ కళాశాలలో 2025 అగ్రికల్చర్ డైరీ, క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్లను జి.చిన్నారెడ్డి ఆవిష్కరించి తెలంగాణ అగ్రికల్చరల్ ఆఫీసర్స్ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగం కోసం రూ.54వేల కోట్లను ఖర్చు చేసిందన్నారు. డ్రిప్‌ఇరిగేషన్, పనిముట్లపై సబ్సిడీలు, పంటల భీమా పథకం లాంటి అనేక పథకాలను తిరిగి ప్రారంభించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 66 లక్షల ఎకరాలలో వరి సాగు చేసి దేశంలోనే ఎక్కువ వరి ఉత్పత్తులను పండించిన రాష్ట్రంగా తెలంగాణ ప్రసిద్ధికెక్కిందన్నారు. 50 లక్షల ఎకరాల పత్తి సాగు చేయడం కూడా తెలంగాణకే దక్కిం దన్నారు. వ్యవసాయ శాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. రాష్ట్రంలో భూసార పరీక్షలు జరగడం లేదని అంటున్నారని, అలా కాకుండా రైతుకు అవసర మయ్యే భూసార పరీక్షలు, సాగుకు అవసరమయ్యే నీరు. నాణ్యమైన విత్తనాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశంగా ఉందన్నారు. భూసార పరీక్షలు నిర్వహించడంతోపాటు వర్మి కంపోస్ట్ ఎరువుల తయారీకి పశు వుల పెంటను వాడుకునే విదంగా రైతులను చైతన్యం చేస్తామన్నారు. తెలంగాణకు రావాల్సిన కృష్ణా జలాల సాధన కోసం ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడు తున్నారన్నారు. ప్రస్తుతం 299 టీఎంసీల కృష్ణా జలాలను మాత్రమే తెలంగాణకు ఇస్తున్నారని, 500 టీఎంసీల సాగు నీరు రాబట్టేందుకు ప్రయత్నాలు జరుగుతు న్నాయన్నారు. నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

వీటన్నింటిలో వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు బాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ అగ్రికల్చరల్ ఆఫీసర్స్ అసోసియేషన్ చైర్మన్ బి. కృపాకర్ రెడ్డి, అద్యక్షులు డాక్టర్ డి.వైద్యనాథ్, ప్రధాన కార్యదర్శి జి.కృపాకర్ రెడ్డి , కోశాధికారి ఎన్.రవీందర్, సత్యనారాయణ, రం గారెడ్డి, కాంతారావు, కె.అనురాధ, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సి. నరేందర్ రెడ్డి, మాజీ డీన్ విష్ణువర్ధన్ రెడ్డి, తెలంగాణ అగ్రికల్చరల్ సైంటిస్ట్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ బొక్క విద్యాసాగర్ పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంత హక్కుల రక్షణకు టిఎసి ఏర్పాటు చేయాలి

### టిజిటిటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గం తీర్మానం

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంత హక్కుల పరిరక్షణ కోసం ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్(టీఏసీ)ని ఏర్పాటు చేయాలని తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్(టీజీ టీటీఎఫ్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఎస్సీ, ఎస్సీ ఉద్యోగ, ఉపాధ్యాయుల పదోన్నతులకి అడ్డంకిగా ఉన్న అడక్వసీ పదాన్ని తొలగించాలని టీజీ టీటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేసింది. శుక్రవారం జరిగిన టీజీ టీటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గం పలు తీర్మానాలు మాలోత్ రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక జరిగింది. తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాథోడ్ గణేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్రంలోని గిరిజన ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి తమ కృషి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 604 మండలాలు ఉండగా వాటిలో కేవలం 44 మండలాలు ఏజెన్సీ మండలాలుగా ఉన్నాయన్నారు. ఏజెన్సీ ప్రాంత హక్కుల పరిరక్షణ కోసం భారత రాజ్యాంగం 5వ, 6వ షెడ్యూల్ ద్వారా ప్రత్యేక హక్కులు కల్పించిందని గుర్తు చేశారు. ఏజెన్సీ ప్రాంత గిరిజన తండా, గూడాలలో విద్య వ్యాప్తి జరిగి, మొదటి తరం గిరిజన యువతలో వేల మంది ఉపాధ్యాయులుగా మారారంటే అది కేవలం జీవో నంబర్ 3 వల్లనే జరిగిందన్నారు.

అటువంటి జీవో నంబర్ 3ను సుప్రీంకోర్టు కొట్టేయడం వలన.. ఏజెన్సీప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని ఏజెన్సీ ప్రాంత హక్కుల పరిరక్షణ కోసం ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్(టీఏసీ) ఏర్పాటు చేసి.. జిఓ నంబర్ 3 కి బదులు కొత్త జిఓ తీసుకురావాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన ఉపాధ్యాయులకి 100 శాతం పదోన్నతులు తిరిగి కల్పించేలా కృషి చేస్తామన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ, ఉపాధ్యాయుల పదోన్నతులకి అడ్డంకి అయిన అడక్వసి పదాన్ని రద్దు చేయించేలా కృషి చేస్తామన్నారు. జీవో 342 ద్వారా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు ఓడి మీద ఎంఈడీ చేసుకునే అవకాశం కల్పించేలా కృషి చేస్తామని.. రాజ్యాంగ సవరణ 85 ద్వారా కాన్సిక్వెన్షియల్ సీనియారిటీ ప్రకారం ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని లక్ష్మణ్ నాయక్, రాథోడ్ గణేష్ తెలిపారు.

## భారతదేశ ఆత్మను అవమానపరిచిన ఆర్ఎస్ఎస్ చీఫ్: విహెచ్



శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న విహెచ్

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** అయోధ్యలో రామమందిరం నిర్మించినరోజునే భారతీయులకు స్వాతంత్రం వచ్చిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ వ్యాఖ్యలు చేయడం భారతదేశ ఆత్మను స్వతంత్రర సమరయోధులను అవమాన పరచడమే అని మాజీ పిసిసి ప్రెసిడెంట్ మాజీ ఎంపి వి.హనుమంతరావు ఆరోపించారు. గాంధీ భవన్‌లో శుక్రవారం మీడియాతో మాట్లా డుతూ అమిత్‌షా నిండుసభలో అంబే ద్కర్‌ను అవమానించారని విహెచ్ అపాదించారు. 1947లో స్వాతంత్ర్యం వస్తే మోహన్‌భగవత్ అయోధ్యలో మందిరం కట్టినప్పుడే స్వాతంత్రం వచ్చిందని అనడం తగదని అన్నారు. భగత్‌సింగ్, వల్లభభాయ్‌పటేల్, గాంధీలాంటి వారు తెచ్చిన స్వాతంత్ర్యాన్ని వక్రీకరణచేసి సావర్కర్ వంటి వారికి ప్రాధన్యత ఇస్తున్నారని ఆవేదన చెందారు. బిజెపి నేతలు చరిత్రకు తప్పుడు భాష్యం చేప్పి వాళ్ళు తప్పుచేసి రాహుల్‌గాంధీని ప్రశ్నించడం తగదని అన్నారు. భారత దేశాన్ని అవమానిస్తారా అని రాహుల్ ప్రశ్నిస్తే ఆయనపై నిందలు మోపుతున్నారని ఆవేదన చెందారు. కెటిఆర్ దమ్ముంటే ఢిల్లీలో మాట్లాడాలి అని విహెచ్ సవాలు చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి ఆరుగ్యారెంటీల గురించి ఢిల్లీలో మాట్లాడిండు మీరు మాట్లాడండి అన్నారు. శాంతియుతంగా ధర్నాచేస్తే ఆరోగ్యం బాగుంటుందని సలహా ఇచ్చారు. పవర్‌లో ఉన్నప్పుడు ధర్నాచౌక్ గుర్తుకు రాలేదని ఆయన అన్నారు. మేం కాపాడిన ధర్నాచౌక్‌లో కేటీఆర్ ధర్నాచేస్తున్నారని ఆయన ఎద్దేవాచేశారు.

## పసుపు బోర్డులో త్వరలో సభ్యుల నియామకం

### ఎక్కువ పండించే రాష్ట్రాల అధికారులకు అవకాశం

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** జాతీయ పసుపు బోర్డులో త్వరలో సభ్యులను నియమించేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. పసుపు రైతుల సమస్యలు, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టేందుకు కేంద్రం ఈ బోర్డుకు అవకాశం ఇవ్వనుంది. దీనికి సంబంధించి కసరత్తు జరుగుతోంది.

ఇందులో కేంద్ర వ్యవసాయ, ఆయుష్, ఫార్మాస్యూటికల్స్, వాణిజ్య శాఖలకు చెందిన వారిని సభ్యులుగా నియమించనున్నారు. పసుపును అత్యధికంగా పండించే మూడు రాష్ట్రాలకు చెందిన సీనియర్ అధికారులకు రొటేషన్ పద్ధతిలో అవకాశం కల్పిస్తారు. అలాగే కేంద్ర/రాష్ట్ర పరిశోధన సంస్థల్లో పనిచేసే నిపు ణులు, పసుపు రైతులు, ఎగుమతిదారులకూ సభ్య త్వం ఇస్తారు. ఇక తెలంగాణలో పసుపు సాగులో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న నిజామాబాద్, జగిత్యాల, నిర్మల్, కొమురంభీం తదితర జిల్లాల లోని రైతులకు ఈ బోర్డు ద్వారా మరింత సాయం అందనుంది.

## స్టైపెండు పెంపునకు ఉత్తర్వులివ్వాలి

### దాన్ని టాక్స్ నుంచి మినహాయించాలి

### వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు జూడాల విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ డాక్టర్లకు ఇస్తున్న స్టయిపెండ్‌ను పెంచాలని కోరుతూ జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు జూడాలు శుక్రవారం వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహకు వినతి పత్రం సమర్పించారు. జూడా అధ్యక్షుడు డాక్టర్ రాహుల్ కొమ్ము, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఐజాక్ న్యూటన్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ ఆశిష్ అంకెం, డాక్టర్ దీపాంకర్ షీసం, డాక్టర్ అజయ్ కుమార్ మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. మంత్రి సానుకూలంగా స్పందించారని.. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు అసోసియేషన్ నేతలు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ స్టయిపెండ్ చెల్లింపుల్లో జాప్యం జరుగుతోందని జూడాలు మంత్రి దృష్టికి తీసుకురాగా.. సమస్యను పరిష్కరించడానికి తక్షణచర్య తీసుకుంటామని జుడా ప్రతినిధులకు హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు. స్టయిపెండ్‌ను పెంచాలని కోరారు. ఇందుకు సంబంధించి ఉన్న ఉత్తర్వుల కాలపరిమితి ముగిసిన నేపథ్యంలో వెంటనే ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని జూడా నేతలు కోరారు. వాటితోపాటు స్టయిపెండ్‌లను పన్ను(ట్యాక్స్) నుండి మినహాయించేలా చూడాలని.. కొన్ని రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారని జూడా నేతలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అండర్ గ్రాడ్యుయేట్ స్కాలర్‌షిప్స్‌ను సక్రమంగా చెల్లించకపోవడంతో ఇబ్బందులు వస్తున్నాయని.. తాము ఇబ్బంది పడాల్సి వస్తుందని.. పరీక్షల సమయంలో ఒత్తిడికి గురవుతున్నట్టు తెలిపారు. వివిధ శాఖల ద్వారా రావల్సిన స్కాలర్‌షిప్‌లు సకాలంలో చెల్లించేలా చూడాలని కోరగా.. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని నాయకులు తెలిపారు. తాము మంత్రి దృష్టికి తీసుకెళ్లిన సమస్యలపై తక్షణ చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారని జూడా నేతలు తెలిపారు.



## కర్ణాటక సంకీర్తనోత్సవ్‌కు వెల్లువెత్తిన ఆదరణ

**హైదరబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** కర్ణాటక సంకీర్తనోత్సవ్‌కు గత పది సంవత్సరాలుగా రసజ్ఞుల నుంచి ఆదరణ పెరుగుతోంది. హైదరాబాద్‌లో ఐదురోజులపాటు గాత్రం, వాయిద్యాలు, హిందుస్తానీ అభంగ్ సంకీర్తనలు, హరికథలు, సంకీర్తనల ఝరితో సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు కళాన్వితంగా జరిగాయి. సాంప్రదాయ ట్రస్ట్ సంకీర్తనోత్సవం 16 రోజులపాటు నిర్వహించారు. పది సంవత్సరాల వేడుక పురస్కరించుకొని యువ కర్ణాటక సంగీత విద్వాంసులతో యువ సంకీర్తనోత్సవం పేరుతో నాంది పలికారు. ప్రతిరోజు ప్రధానకచేరికి ముందు స్వరభంగిమ, స్వరలయ, స్వరభారతి విద్యార్థులతో స్వల్పకాలిక కచేరీలు కూడా నిర్వహించారు. హోలీప్యాడ్ ప్రైవేట్ లిమిటెడ్ సుజన రంజని, తుంబరు మ్యూజిక్ అకాడమి సౌజన్యంతో వీటిని నిర్వహించారు. కెఎస్‌రావు, కె.సునీతా సంగీత శైలిని సమీక్షించారు.

## జ్యోతిబాపూలే విద్యా సంస్థ 'ప్యూర్' మధ్య అవగాహన ఒప్పందం

### అధునాతన సాంకేతికత, సాఫ్ట్‌స్కిల్స్ శిక్షణే లక్ష్యం

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలను అందించడం కోసం మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ (ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ఈఐఎస్), పీపుల్ ఫర్ అర్బన్ అండ్ రూరల్ ఎడ్యుకేషన్(ప్యూర్) మధ్య అవగాహన ఒప్పందం (ఎంవోయూ) జరిగింది. శుక్రవారం హైదరాబాద్‌లో ఎంజేపీ టీబీసీడబ్ల్యూ ఆర్ఈఐఎస్ ప్రధాన కార్యాలయంలో ఎంవోయూపై బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి బి సైదులు.. ప్యూర్ సీఈవో డాక్టర్ శైలా తల్లూరి సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం .. విద్యార్థులకు అధునాతన సాంకేతిక, సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ అందించడం, డిజిటల్ ల్యాబ్‌లతో పాటు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. విద్యార్థులకు నాయకత్వం, బృందవైఖ్యంతోపాటు సామాజిక సేవలను ప్రోత్స హించడానికి ప్యూర్ యువజన క్లబులను ఏర్పాటు చేయనున్నారు. ఈ ఒప్పందంతో విద్యార్థులకు పరిశ్రమ పరిచయం కల్పించే మెంటార్‌షిప్ కార్యక్రమాలు, పరిశ్రమల సందర్శనలు, కెరీర్ మార్గదర్శక కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి. అదనంగా విద్యార్థుల ప్రత్యేక అభివృద్ధి అవసరాలను తీర్చడానికి లక్షిత శిక్షణ కార్యక్రమాలు అమలు చేయ బడతాయి. మహిళా విద్యార్థులకు నెలసరి హైజీన్ అవగాహనను పెంపొం దించడానికి, అవసరమైన వనరులను అందించడానికి ప్రత్యేక శ్రద్ధ చూపబడుతుంది. ఈ సందర్భంగా బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి సైదులు మాట్లాడుతూ .. ప్యూర్‌తో ఎంవోయూ ద్వారా తమ సొసైటీ విద్యార్థులకు ఉన్నత విద్యా కార్యక్రమాలను అందించడం, వారికి ప్రపంచంతో పోటీపడే సామర్థ్యాన్ని అందించడం ఒక కీలక ఘట్టమన్నారు. ఇది వేలాది మంది విద్యార్థుల జీవితాల్లో మార్పు తెస్తుందన్నారు. ప్యూర్ సీఈవో డాక్టర్ శైలా తల్లూరి మాట్లాడుతూ.. విద్యా అంతరాలను తొలగించడంలో ప్యూర్ తమ వంతు సహాయం చేస్తుందన్నారు. తమ వనరులు, నైపుణ్యాలను ఉప యోగించి విద్యార్థులు, ఉపాధ్యాయులను శక్తివంతం చేయడానికి అంకితభావంతో ఉన్నామన్నారు.

# దక్షిణాది రాష్ట్రాల ఎటిఎంలను టార్గెట్ చేస్తున్న బీహార్ నేరగాళ్లు

నిన్నటి వరకు ఎటిఎంల లూటీ.. నేడు
ఉద్యోగులపై కాల్పులు జరుపుతూ దోపిడీలు
సిసిటివిలు ఉన్నా ప్రయోజనం సున్నా
వాటి వద్ద సిసి కెమెరాలను పోలీసు స్టేషన్లకు
అనుసంధానం చేసే ప్రతిపాదన ఆచరణలో విఫలం

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** దక్షిణాది రాష్ట్రాల ఎటిఎంలను బిహార్ నేరగాళ్లు టార్గెట్ చేస్తున్న వైనం ఇక్కడి పోలీసులకు సవాల్‌గా మారింది. నిన్నటి వర కు జనావాసానికి దూరంగా వుండే ఎటిఎంలను లూటీ చేసిన ఈ నేరగాళ్లు ఇప్పుడు పట్టపగలు ఎటిఎంలలో నగదు నింపేందుకు వచ్చే సిబ్బందిపై జనం చూస్తుండగా నే కాల్పులు జరుపుతూ నగదు వున్న పెట్టెలతో ఉడాయిస్తున్న తీరు పోలీసులను సైతం నివ్వెర పరుస్తోంది. గురువారం నాడు బీదర్‌లో ఈ తరహా దోపిడీకి పాల్పడ్డ బిహార్ నేరగాళ్లు అనంతరం హైదరాబాద్ వచ్చి ఇక్కడి నుంచి రాయ్‌పూర్ మీదుగా బిహార్ వెళ్లే క్రమంలో తమ లగేజిని తనిఖీ చేసిన ట్రావెల్స్ ఉద్యోగిపై కాల్పులు జరిపి నిమిషాల వ్యవధిలో పారిపోయారు. తమకు అడ్డువచ్చే వారిపై కాల్పులు జరిపేందుకు ఏమాత్రం సంకోచం లేకుండా వుండే ఈ నేరగాళ్లు ఇప్పుడు తెలంగాణతో పాటు కర్నాటక, తమిళనాడు పోలీసులకు మోస్ట్ వాంటెడ్‌గా మారారు. కాగా ఎటిఎంల వద్ద నేరాలను నివారించేందుకు సిసి టివిలు వున్నా వీటివల్ల ఎలాంటి ప్రయోజ నం కలగడం లేదు. ఎటిఎంలలో వుండే సిసి టివిలను సమీప పోలీసు స్టేషన్లకు అనుసంధానించాలనే ప్రతిపాదన ఏళ్ల తరబడి ఉన్నా ఇది కూడా పూర్తిగా అమలు కావడం లేదు.
ఎటిఎంలు ఇప్పుడు ప్రజలకు ఎనీ టైం మనీ ఇచ్చేలా కాకుండా దొంగలకు ఎనీ టైం దోపిడి చేసేందుకు వీలుగా మారుతున్నాయి. గతంతో పోలిస్తే ఇటీవల కాలం లో ఎటిఎంలను దుండగులు దోచుకుంటున్న ఘటనలు ఎక్కువయ్యాయని చెప్పాలి. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే నగదు చలామణి ఎక్కువగా వుండే దక్షిణాది రాష్ట్రాలలోనే ఎటిఎంల లూటీ, ఎటిఎంలలో నగదు జమా చేసేందుకు వచ్చే సిబ్బందిపై దాడులు జరిపి దోపిడీలు చేస్తున్న ఉదంతాలు ఎక్కువగా జరుగుతున్నాయి. జాతీయ క్రైం రికార్డు బ్యూరోలోని గణాంకాలు ఈ విషయాలు తేటతెల్లం చేస్తున్నాయి. దక్షిణాది రాష్ట్రాలలో ప్రతీఏటా 50 వరకు ఎటిఎంల లూటీ లేదా అక్కడి ఉ ద్యోగులపై దాడిచేసి నగదు దోపిడి ఘటనలు జరుగుతున్నాయంటే వీటిపై నేరగాళ్ల పంజా ఏ స్థాయిలో ఉందో ఊహించుకోవచ్చు. ఈ నేరాలన్నీ బిహార్‌తో పాటు ఉత్త రాది రాష్ట్రాలకు చెందిన నేరగాళ్లే కారణమని పోలీసులు చెబుతున్నారు. గత ఏడాది తెలంగాణలో పదికి పైగా ఎటిఎం చోరీలు జరగగా ఇందులో కొని ్నంటిని దుండగు లు ఏకంగా పెకిలించి ఎత్తుకెళ్లారు. గతంలో గజ్వేల్‌తో పాటు రాచకొండ పరిధిలో జరిగిన ఎటిఎం చోరీలు ఆయా ప్రాంతాల్లో కలకలం రేపాయి. ఏడేళ్ల క్రితం సంగా రెడ్డి జిల్లాలో మహారాష్ట్రకు చెందిన దొంగల ముఠా పెట్రోల్ బంకులతో పాటు రక్షణ తక్కువగా వున్న నాలుగు ఎటిఎంలను ధ్వంసం చేసి 50 లక్షల రూపాయలకు పైగా నగలను దోచుకున్న తీరు అప్పట్లో సంచలనం రేపింది. ఈ దోపిడీలకు పాల్పడ్డ దుండగులలో కొందరు పట్టుబడినా చోరీకి గురైన నగదులో కొంతమేరకే లభించిం ది. ఈ తరహా ఘటనలు ఒక్క తెలంగాణకే పరిమితం కాలేదు. కర్నాటక, తమిళనాడులోనూ ఎటిఎంల లూటీ ఇందులో నగదు నింపేందుకు వచ్చే ఉద్యోగులపై కాలు ్పలు జరిపి వారిని భయభ్రాంతులకు గురిచేసి రెప్పపాటులో ఉడాయిస్తున్న ఘటనలు ఎక్కువగా జరగడం గమనార్హం. 2021 ఏప్రిల్ నెలలో కూకట్‌పల్లిలోని పటేల్‌కుంట పార్క్ వద్ద జనం వున్న సమయంలో బైక్‌పై వచ్చిన ఇద్దరు నేరగాళ్లు హెచ్‌డిఎఫ్‌సి ఎటిఎంలో నగదు నింపుతున్న ఉద్యోగులపై కాల్పులు జరిపి ఐదు లక్షల రూపా యలను లూటీ చేశారు. దుండగులు జరిపిన కాల్పుల్లో ఎటిఎం ఉద్యోగి మరణించాడు. దీని తరతువాత వనస్థలిపురం సహా రాష్ట్రంలోని మరో నాలుగుచోట్ల ఎటిఎంల ను దుండగులు ఈ తరహాలో దోపిడీ చేశారు.
ఇక తమిళనాడు, కర్నాటకలోనూ ఇటీవల ఇదే తరహా దోపిడీలు పెరిగాయి. తమిళనాడులో గత ఏడాది పదికి పైగా ఎ టిఎంల దోపిడీలు జరిగాయి, కర్నాటకలోను ఎటిఎంల లూటీ ఎక్కువగానే వుంది. ఉత్తరాది రాష్ట్రాలతో పోలిస్తే నగదు చలామణి దక్షిణాది రాష్ట్రాలలో ఎక్కువగా వు ండడం ఎటిఎంల దోపిడీ, లూటీలకు ప్రధాన కారణంగా పోలీసులు చెబుతున్నారు. ఎటిఎంలను దుండగులు పక్కా పథకంతో దోచుకుంటున్న తీరు పోలీసులను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. దక్షిణాది రాష్ట్రాలలో ఎటిఎంలపై జరుగుతున్న దాడులు, దోపిడీల ఉదంతాలు అక్కడ వున్న భద్రత డొల్లగా వుండని తేటతెల్లం చేస్తోంది. ఎ టిఎంల లూటీల ఘటనల్లో కొన్ని ఘటనల్లో మినహా మిగతా ఘటనల్లో నిందితులు దొరక లేదంటే నేరగాళ్లు ఎంత పక్కాగా వున్నారో ఊహించుకోవచ్చు. ఇదిలావుండగా దక్షిణాది రాష్ట్రాలలో లక్షకు పైగా ఎటిఎంలు వుండగా ఇందులో రాష్ట్రంలో వున్న 20 వేలకు పైగా వున్నాయి. రాష్ట్రంలోని ఎటిఎంల వరకు వస్తే దాదాపు అన్నింటి వద్ద సిసిటివిలు వున్నాయి. వీటిని ఆయా బ్యాంకులకు అనుసంధానం చేస్తున్నా వీటివల్ల పెద్దగా ప్రయోజనం లేకుండా పోతోంది. దీనికి బదులు ఆ యా ప్రాంతాల పోలీసు స్టేషన్లకు లేదా ఓమ్ని పోలీసు వ్యవస్థతో అనుసంధానం చేస్తే నేరాళ్ల భరతం పట్టేందుకు వీలుంటుందని పోలీసు అధికారులంటున్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించే వారికే మొగ్గు

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో సరోత్తంరెడ్డి, కొమురయ్యలకు మద్దతుపై తపస్ రాష్ట్ర కమిటీ తీర్మానం

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మార్చిలో జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో .. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేసే వారికి తమ మద్ధతు ఉంటుందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘము (తపస్) తెలిపింది. కరీంనగర్- మెదక్- నిజామాబాద్ -ఆదిలాబాద్ ఉపాధ్యాయ అభ్యర్థి మల్క కొమరయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిలతోపాటు .. నల్గొండ- వరంగల్- ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తపస్ రాష్ట్ర అధ్యక్షులు హన్మంతరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ తెలిపారు.
శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటించారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంకు చిత్తశుద్ధితో పని చేస్తున్న వారికి .. ఉపాధ్యాయ, అధ్యాపకులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. 317జీవో బాధితుల సమస్యపరిష్కారం కోసం, పీఆర్‌సీ, డీఏ పెండింగ్ బిల్స్ అంశాలపై సంఘం ఉద్యమం చేస్తుందన్నారు. ఉమ్మడి సర్వీస్ నిబంధనలు ద్వారా ఉపాధ్యాయులకు జేఎల్, డీఎల్, డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్, డైట్ అధ్యాపకులుగా పదోన్నతులు పొందేలా సంఘం ప్రయత్నం చేస్తుందన్నారు. శుక్రవారం నిర్వహించిన తపస్ సమావేశంలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులు మల్క కొమరయ్య, సీ అంజిరెడ్డి, పులి సరోత్తం రెడ్డి పాల్గొన్నారని.. తమకు మద్ధతు తెలిపినందుకు ధన్యాదాలు తెలిపినట్టు తపస్ నాయకులు చెప్పారు.

## ఎసిబి వలలో ఇఎస్‌టి ఆసుపత్రి ఎఒ తివారీ

**హైదరాబాద్ (అప్జల్‌గంజ్), జనవరి 17,ప్రభాతవార్త:** పదవి విరమణ పొందిన ఉద్యోగి శ్రీనివాస్ నుంచి ఇఎస్‌టి ఆసుపత్రి సీనియర్ అసిస్టెంట్ లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డాడు. కోఠి ఇఎస్‌టి ప్రభుత్వ ఆసుపత్రిలో పదవి విరమణ పొందిన ఉద్యోగి నుంచి ఏఓ ఆర్.సంతోష్‌తివారి ఉద్యోగ బెనిఫిట్ మంజూరు చేసేందుకుగాను డబ్బులు డిమాండ్ చేశారు. పదవి వివరణ పొందిన ఉద్యోగి ఎసిబి అధికారులను ఆశ్రయించారు. ఏఓ సంతోష్‌తివారి మొదట్లో 20వేల రూపాయలను డిమాండ్ చేశారు. అప్పటికే 17వేల రూపాయలను చెల్లించాడు. పదవి విరవణ బెనిఫిట్స్ కోసం సదరు పదవి విరమణ పొందిన ఉద్యోగి శ్రీనివాస్, ఏఓ చుట్టు తిరుగుతున్నప్పటికి ఫలితం లేకుండా పోయింది. దీంతోఏకంగా ఎసిబి ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో శుక్రవారం పదవి విరమణ పొందిన ఉద్యోగిని 3000వేల రూపాయల లంచం తీసుకుంటుండగా ఎసిబి అధికారులు నిఘా వేసి పట్టుకున్నారు. సంతోష్‌తివారిపై కేసు నమోదు చేసి నాంపల్లిలోని ఎస్‌పిఇ,ఎసిబి మేజిస్ట్రేట్ ముందు హాజరు పర్చారు. రిమాండ్ విధించారు. ఈ కేసును హైదరాబాద్ సిటి యూనిట్-1 ఎసిబి అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.



సమావేశంలో అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, కత్తి వెంకటస్వామి, మధుసూదనాచారి తదితరులు

## బిసి రిజర్వేషన్లు పెంచాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

### లేకుంటే రాష్ట్రం అగ్నిగుండమే : ఎంపి. ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, జనవరి 17,ప్రభాతవార్త:** తెలంగాణలో నిర్వహించే సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లను 20 నుంచి 42 శాతానికి పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలనే ఒక వేళ రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలు నిర్వహిస్తే రాష్ట్రం అగ్ని గుండం అవుతుందని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈమేరకు శుక్రవారం బీసీ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ఆధ్వర్యంలో కాచిగూడలోని అభినందన్ హోటల్లో జాతీయ బీసీ మేధావుల సదస్సును నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథులుగా ఆర్. కృష్ణయ్య, శాషనమండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనచారి, మాజీ బీసీ కమీషన్ సభ్యులు వకుళాభరణం కృష్ణమోహన్రావు, ఏఐసీసీ ఓబీసీ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం పెంచాలని ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేసి, చట్టం చేసి ఎన్నికలకు వెళ్లాని డిమాండ్ చేశారు. సిరికొండ మధుసూదనచారి మాట్లాడుతూ దేశంలో అధిక శాతం బీసీలు ఉన్నారన్నారు. బీసీలు రాజ్యాధికార దిశగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గొరిగ మల్లేశ్, నీలం వెంకటేశ్, రాజేందర్, వేముల రామకృష్ణ, నందగోపాల్,అనంతయ్య, పి. శ్రీనివాస్నయి, రామ్రేవ్ మోదీ, జయంతిగౌడ్, రమాదేవి, భాగ్యలక్ష్మితో పాటు మేధావులు, అఖిల పక్ష ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యత్నిస్తోన్న సర్కారు

### అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. పీఆర్‌టీయూ తెలంగాణ రూపొం దించిన 2025 సంవత్స రము డైరీని స్పీకర్ శుక్రవారం ఆవిష్కరించారు. డైరీ ఆవిష్కరణలో పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం చెన్నయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్లాతోపాటు సంఘం నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ మీరు కోరుకున్న ప్రభుత్వం ఈరోజు అధికారంలో ఉన్నదని.. కావున మీ సమస్యలు పరిష్కరించడానికి నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటుందన్నారు. నిరంతరం మీతో చర్చలు జరుపుతామని.. గత ప్రభుత్వంలో గుదిబండగా మారిన 317 జీవోకు న్యాయం చేయడానికి ప్రయత్నిస్తున్నామని ఉపాధ్యాయులకు చెప్పారు.
రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల బిల్లులు కూడా త్వరలో పరిష్కారమవు తాయన్నారు. అవసరమైతే ప్రభుత్వం దృష్టి తాను కూడా తీసుకెళ్తానని.. ప్రభుత్వానికి అందరూ మద్దతుగా నిలబడాలని స్పీకర్ సూచించారు. గత దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలతోపాటు కొత్తగా నియామకాలను అతి తక్కువ కాలంలో నిర్వహించి విద్యా వ్యవస్థను ప్రభుత్వం గాడిలో పెడుతుందన్నారు. జీవో 317 వలన నష్టపోయిన ఉపాధ్యాయులను వారి సొంత జిల్లాలకు తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నించడం అందులో భాగమేనన్నారు. మ్యూచువల్, స్పౌస్ బదిలీలు జరిపిస్తున్నందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పీఆర్‌టీయూ తెలంగాణ సంఘం ధన్యవాదాలు తెలుపుతున్నట్టు రాష్ట్ర అధ్యక్షులు ఎం చెన్నయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్లా తెలిపారు.




మాదకద్రవ్యాలను పరిశీలిస్తున్న రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు

## డ్రగ్స్ మాఫియాపై పోలీసుల ఉక్కుపాదం

### గ్యాస్ వ్యాపారం ముసుగులో హెరాయిన్, డ్రగ్స్ సరఫరా.. ముఠా సభ్యుల అరెస్టు

**హైదరాబాద్ (నేరేడ్‌మెట్), జనవరి 17, ప్రభాతవార్త :** రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సైనిక్‌పురిలో గ్యాస్ వ్యాపారం ముసుగులో మాదక ద్రవ్యాలను సరఫరా చేస్తున్న ముఠా సభ్యులను రాచకొండ పోలీసులు అరెస్టు చేశారు. గ్యాస్ విడిభాగాల తయారీ పేరుతో ఓలా, ర్యాపిడో, ఉబర్ వంటి రవాణా సేవలను వినియోగిస్తూ అక్రమంగా డ్రగ్స్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులను, పోకిరిలనే టార్గెట్ గా చేస్తూ వారికి డ్రగ్స్ ను అలవాటు చేసే విధంగా ఆసక్తి కల్పిస్తున్నట్లు నిర్ధారించారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గత సంవత్సరం నుండి 88 లక్షల 33 వేల రూపాయల విలువైన మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వీటిలో 24 37 కిలోల గంజాయి, 2007 గ్రాముల ఎండి ఎంఎ, 23 గ్రాముల హెరాయిన్, 96 కిలోల పాపిస్తా, 27 కిలోల హాషిఫ్ ఆయిల్, నాలుగు కిలోల ఓషియం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. డ్రగ్స్ ను వినియోగించే వారిని కొత్త కొత్త పద్ధతుల ద్వారా ఆకర్షించి మత్తుకు బానిసలను చేసే విధంగా వారిని ప్రేరేపించడం జరుగుతుందన్నారు. డ్రగ్స్ సరఫరాకు ఇటువంటి ఇబ్బంది కలగకుండా ఓలా, ఉబర్, ర్యాపిడో వంటి సులువైన మార్గాలను ఎంచుకొని మదక ద్రవ్యాలను సులభంగా డ్రగ్స్ పెడరర్లకు చేరవేస్తున్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మాదకద్రవ్యాల నిర్మూలనకు కఠినమైన చర్యలను తీసుకుంటున్నట్లు ఆయన అన్నారు. కమిషనరేట్ పరిధిలో మాదకద్రవ్యాల నిర్మూలన కొరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డ్రగ్ మాఫియా లకు చెక్ పెడుతూ నగరంలో శాంతి భద్రతల పరిరక్షణ కొరకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు.

## కత్తిగాట్లతో రక్తమోడుతున్నా ధైర్యంగా ఆటోలో వచ్చిన సైఫ్

### లీలావతికి తీసుకెళ్లిన ఆటోడ్రైవర్ భజన్‌సింగ్ రాణా



**ముంబయి, జనవరి 17:** ఆగంతకుడి దాడిలో తీవ్రంగా గాయపడినా కూడా ఏమాత్రం చెక్కుచెదరకుండా నడుచుకుంటూ ఇంట్లోంచి వచ్చి ఆటోలో ఆసుపత్రికి వెళ్లారని సైఫ్‌ను తీసుకెళ్లిన ఆటోడ్రైవర్ చెప్పారు. కిత్నాటైమ్ లగేగా అని మాత్రం తనను అడిగారని, సరిగ్గా ఎనిమిదినుంచి పదినిమిషాలలోపే తాను ఆయన్ను లీలావతి ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు చెప్పాడు. ఒంటిమీద రక్తమోడుతున్నా ఎంతో నిబ్బరంతోకనిపించిన సైఫ్‌పై ఆటోడ్రైవర్ భజన్‌సింగ్ రాణా ప్రశంసలు కురిపించాడు. ఆటోలో తాను అటువైపు వెళుతుండగా ఒక గేట్‌వద్దనుంచి కేకలు వినిపించాయని, ఒక మహిళ మెయిన్‌గేట్‌వద్దకు వచ్చి సాయం చేయమని ఆటోను ఆపమని కోరిందని, అయితే ఆ వచ్చేది సైఫ్ ఆలీఖాన్ అని నేను అనుకోలేదని, ఏదో చిన్న దాడికేసు అనుకున్నానని చెప్పాడు. సైఫ్ నడుచుకుంటూ వచ్చి తనంత తానుగానే ఆటో ఎక్కారని, బాగా గాయపడిన స్థితిలో ఆయన ఉన్నారని, ఆయన వెంటనే ఒక పిల్లవాడు, మరో వ్యక్తి ఉన్నారన్నారు సైఫ్ ఆటోలో కూర్చోగానే ఎంతసమయం పడుతుందని అడిగారని, ఎనిమిదినుంచి పది నిమిషాల్లో మేం ఆసుపత్రికి చేరామని భజన్‌సింగ్ తెలిపారు. సైఫ్ ఆలీఖాన్, మెడ వీపు వెనుక రక్తం కారుతుండటం చూసానని, రక్తంతో ఆయన తెల్ల కుర్తా ఎరుపు రంగులోకి మారిపోయిందని రాణా అన్నాడు. ఆసుపత్రికి చేరిన వెంటనే తాను ఛార్జీలు కూడా తీసుకోలేదని, సకాలంలో మనిషిని ఆదుకోవడం కంటేమంచిపని మరోటి ఉండదని తాను భావించానన్నాడు.
సైఫ్‌కు చికిత్స అందించిన వైద్యులు సైతం ఆయన రక్తమోడుతున్నా స్ట్రెచర్‌సాయం కూడా తీసుకోకుండా సింహంలా నడుచుకుంటూ వచ్చారని ప్రశంసించారు. ఐదుగంటలపాటు శస్త్రచికిత్స చేసిన తర్వాత సైఫ్ వెన్నెముకనుంచి 2.5 అంగుళాల ఒక పదునైన బ్లేడ్‌ను బయటకు తీసారు. ఇంకో 2ఎంఎం లోతుకువెళ్లి ఉంటే చాలా తీవ్రంగా గాయపడేవారని ఇది ఆయన అదృష్టం అని లీలావతి వైద్యులు తెలిపారు.

## వైట్‌హౌస్‌పై దాడికి యత్నించిన యువకుడికి ఎనిమిదేళ్ల జైలు శిక్ష!

**వాషింగ్టన్, జనవరి 17:** అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ వద్ద 2023లో భారత సంతతి యువకుడు ట్రక్కుతో దాడికి యత్నించిన ఘటన తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో నిందితుడైన తెలుగు సంతతి వ్యక్తి 19ఏళ్ల కందుల సాయి వర్షిత్‌ను అప్పట్లోనే పోలీసులు అరెస్టు చేశారు. తాజాగా ఈ కేసులో అతడికి 8 ఏళ్ల జైలు శిక్ష విధించినట్లు జడ్జి డాబ్నీ ఫ్రెడ్రిచ్ వెల్లడించారు. నాజీ భావజాలంతో వెళ్లి డెమోక్రటిక్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు యువకుడు యత్నించాడని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకున్న ప్రభుత్వాన్ని నాజీ భావజాలంతో కూలగొట్టాలనే ఉద్దేశంతో సాయివర్షిత్ ఈ దాడికి యత్నించాడు. అవసరమయితే అధ్యక్షుడిని కూడా చంపాలని తాను నిర్ణయించికున్నట్లు అంగీకరించాడు. దీంఒత అతడికి 8 ఏళ్ల శిక్ష విధించాలని న్యాయస్థానం నిర్ణయించింది. అతడి చర్యల వల్ల ధ్వంసమైన నిర్మాణాల తొలగింపు, పునర్నిర్మాణం మొదలైన ఖర్చులతో కలిపి నేషనల్ పార్క్ సర్వీస్‌కు యుఎస్‌డి 4,322 డాలర్ల నష్టం వాటిల్లింది అని కోర్టు పేర్కొంది. కోర్టుల పత్రాల ప్రకారం 2023 మే 22 సాయంత్రం మిస్సోరిలోని సెయింట్ లూయిస్ నుంచి సాయి వర్షిత్ వాషింగ్టన్ డిసికి చేరుకున్నారు. అక్కడ ఓ ట్రక్కును అద్దెకు తీసుకుని రాత్రి 9.35 గంటల ప్రాంతంలో వైట్‌హౌస్ వద్దకు వెళ్లి సైడ్‌వాక్‌పై వాహనాన్ని నడిపాడు. పాదచారులు భయాందోళనకు గురై పరుగులు పెట్టారు. అనంతరం శ్వేతసౌధం ఉత్తరభాగం వైపు భద్రత నిమిత్తం ఏర్పాటుచేసిన ట్రాఫిక్ బారియర్స్‌ను ఢీకొట్టాడు. ఆ తర్వాత ట్రక్కును రివర్స్ చేసి మరోసారి ఢీకొట్టాడు. వాహనం నుంచి కిందకు దిగి నాజీ జెండాను పట్టుకుని నినాదాలు చేశాడు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. అధ్యక్షుడు జో బైడెన్‌ను హత్య చేయాలనే లక్ష్యంతో ఉద్దేశపూర్వకంగానే ఈ దాడికి యత్నించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఇందుకోసం అతడు ఆరునెలలుగా ప్లాన్ చేసి మరీ ఈ ఘటనకు పాల్పడినట్లు తేలింది. ఈ విషయాన్ని సాయివర్షిత్ విచారణలో అంగీకరించినట్లు సీక్రెట్ సర్వీస్ ఏజెంట్ వర్గాలు మీడియాకు తెలిపాయి. దీంతో అతడిని అరెస్ట్ చేశారు.



## కోల్‌మైన్స్ పింఛన్ నిధి సుస్థిరతకు కృషి


### కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి విక్రమ్

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** బొగ్గు గని కార్మికుల పింఛనార్దుల సంక్షేమం దృష్ట్యా కోల్ మైన్స్ పింఛన్ నిధి సుస్థిరతకు సమష్టిగా కృషి చేయాలని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్ విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ లోని సింగరేణి భవన్‌లో శుక్రవారం కోల్ మైన్స్ ప్రావిడెండ్ ఫండ్ ఆర్గనైజేషన్ 183వ బోర్డు ఆఫ్ ట్రస్టీల సమావేశం జరిగింది. తొలిసారిగా సింగరేణి భవన్ లో జరిగిన ఈ సమావేశంలో పాల్గొన్న విక్రమ్ మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి ద్వారా దేశ అభివృద్ధికి కృషి చేస్తున్న కార్మికులకు సామాజిక భద్రత కల్పించడం ముఖ్యమన్నారు. ఇందు కోసం సీఎంపీఎఫ్ ద్వారా సేవల అందిస్తున్న విషయాన్ని వెల్లడించారు. పింఛన్ నిధిని ఆర్థికంగా పరిపుష్టి పరచడం, పింఛన్ నిధిని అత్యంత పారదర్శకంగా సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పింఛన్ సేవలను మరింత మెరుగు పరచడంతోపాటు, కార్మికులకు పింఛన్ భద్రతను కల్పించడంపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి రూపిందర్‌బ్రార్, సంయుక్త కార్యదర్శి, ఫైనాన్సియల్ సలహాదారు నిరుపమాకొట్రూ, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సంతోష్, సీఎంపీఎఫ్ కమిషనర్ విజయ్ కుమార్ మిశ్రా, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ఎస్ఈసీఎల్ సీఎండీ ప్రేమ్‌సాగర్ మిశ్రా, కోలిం డియా డైరెక్టర్ వినయ్‌రంజన్, డైరెక్టర్ (ఫైనాన్స్) ముకేశ్‌అగర్వాల్ హాజరయ్యారు.

# బ్రిజేష్ ఆదేశాలు కెసిఆర్ ప్రభుత్వ విజయమే

### ఆ విషయంలో తెలంగాణకు తీవ్రఅన్యాయం చేసింది కాంగ్రెస్సే: మాజీ మంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 17:** కృష్ణా జలాల కేటాయింపు విషయంలో 1956 అంత రాష్ట్ర జలవివాదాల చట్టం సెక్షన్ 3 ప్రకారం వాదనలు వింటామని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇచ్చిన మధ్యంతర ఆదేశాల పట్ల మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హర్షం వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు నిర్విరామంగా కేసీఆర్ చేసిన పోరాటానికి వచ్చిన ఫలితమే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తాజా ఉత్తర్వులని పేర్కొన్నారు. ఇది కేసీఆర్ ప్రభుత్వం పట్టుబట్టి సాధించిన విజయం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కృష్ణా జలాల కేటాయింపులు రాష్ట్రాల వారీగా ఉండాలి తప్ప ప్రాజెక్టుల వారీగా ఉండకూడదని మొదటి నుంచి కేసీఆర్ చేసిన వాదనతో ఎట్టకేలకు బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఏకీభవించడం వల్ల నదీ జలాల కేటాయింపుల్లో తెలంగాణకు న్యాయం జరుగుతుందని హరీశ్‌రావు ఆశాభావం వ్యక్తం చేశారు. కేసీఆర్ కొట్లాడి సాధించిన విజయాన్ని సైతం తమ ఘనతగా చెప్పుకోవడం కాంగ్రెస్ పార్టీ భావదారిద్ర్యానికి నిదర్శనం అన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఏపీ పునర్విభజన చట్టం, సెక్షన్ 89ని నాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీనే తెచ్చిందన్నారు. కృష్ణా నీటి వాటా విషయంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు తీరని అన్యాయం చేస్తే, దాన్ని సరిదిద్దడానికి తమ బిఆర్ఎస్ ప్రభుత్వానికి పదేండ్ల కాలం పట్టిందన్నారు. నీటి వాటాల్లో తెలంగాణ హక్కులు సాధించేందుకు ఆనాడు కేసీఆర్ సీఎం హోదాలో బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు హాజరై తెలంగాణ పక్షాన వాదనలు వినిపించారని, దీంతో తెలంగాణకు న్యాయం దక్కే అవకాశాలు మెరుగు పడ్డాయని గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పాటు అయిన నెల రోజులకే సీఎం కేసీఆర్ ఆదేశాలతో, ఆనాటి సాగునీటి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నదీ జలాల వివాదాల చట్టం 1956, సెక్షన్ 3 ప్రకారం కృష్ణా జలాల పంపిణీ కోసం ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలంటూ 14.7.2014 నాడే లేఖ రాసినట్లు తెలిపారు. కాగా, కేంద్రం ఐఎస్ఆర్‌డబ్ల్యుడి చట్టానికి బదులుగా రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 89 ప్రకారం విచారణకు ఆదేశించింది. ఈ విచారణ వలన తెలంగాణకు న్యాయమైన వాటా లభించే అవకాశం లేదని సీఎం కేసీఆర్ భావించారు. అందుకే ఆయన నిరంతరాయంగా ఐఎస్ఆర్‌డబ్ల్యుడి యాక్ట్ 1956, సెక్షన్ 3 ప్రకారం పున: పంపిణీకి ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలంటూ డిమాండ్ చేస్తూ వచ్చారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయమైన వాటా కోసం 2015లోనే నాటి కేసీఆర్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లిందన్నారు. అక్టోబర్ 2020లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలోనూ ఇదే అంశంపై తీవ్రంగా పట్టుబట్టినట్లు గుర్తు చేశారు.



కేసీఆర్ ఒత్తిడికి తలొగ్గిన కేంద్ర జలవనరుల శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్ సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం వేసిన కేసును విరమించుకునే షరతుపై ట్రిబ్యునల్‌కి రిఫర్ చేయడానికి అంగీకరించిందన్నారు. అయితే కేసు విరమించుకున్న తక్షణమే ట్రిబ్యునల్ వేసేందుకు హామీ ఇవ్వాలని కేసీఆర్ పట్టుబడితే, మేము న్యాయ మంత్రిత్వ శాఖ సలహా తీసుకున్న తర్వాతనే ఒక నిర్ణయం ప్రకటిస్తామని నాడు కేంద్ర మంత్రి అన్నారని తెలిపారు. కేంద్ర మంత్రి షెఖావత్‌ను మరొకసారి ఢిల్లీలో కలిసిన తర్వాత ఆయన హామీ మేరకు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కేసును విత్ డ్రా చేయాలంటూ అధికారులను ఆదేశించారని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం 2021 జూన్‌లో విత్ డ్రా పిటిషన్ వేసింది. సుప్రీంకోర్టు అక్టోబర్ 2021లో పిటిషన్ అనుమతించిందన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే అక్టోబర్ 2023వ తేదీనే సెక్షన్ 3 కింద నీటి విభజన కోసం ట్రిబ్యునల్‌కు కేంద్ర ప్రభుత్వం టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్ (టిఓఆర్) ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నో వేదికల ద్వారా బీఆర్ఎస్ చేసిన పోరాట ఫలితమే తాజాగా సెక్షన్ 3 ప్రకారం వాదనలు వింటామని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇచ్చిన మధ్యంతర ఆదేశాలన్నారు. ఒకవైపు సెక్షన్ 3 ప్రకారం నీటి వాటా జరగాలని శాశ్వత పరిష్కారం కోసం పోరాటం చేస్తూనే, మరోవైపు తాత్కాలికంగా నీటి వాటాను 50శాతం పెంచాలని పోరాటం కొనసాగించామన్నారు. ఇందులో భాగంగానే ట్రిబ్యునల్ ముందు 575 టిఎంసిల నీటి వాటా డిమాండ్ పెట్టినట్లు గుర్తుచేశారు. కేఆర్ఎంబీ సమావేశాల్లో, కేంద్ర ప్రభుత్వానికి రాసిన లేఖల్లో ట్రిబ్యునల్ తీర్పు వచ్చేదాకా తెలంగాణకు కృష్ణా జలాల్లో 50శాతం వాటా ఇవ్వాలని నిరంతరాయంగా తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేస్తూనే వచ్చిందన్నారు. ఇప్పటికే 10 ఏండ్ల విలువైన కాలం హరించుకు పోయింది. తెలంగాణ దశాబ్దాలుగా కృష్ణా జలాల్లో న్యాయమైన వాటాను కోల్పోయింది. ఈ యేడాది ఫిబ్రవరి 19 నుంచి 21వరకు వాదనలు వింటామని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ప్రకటించిన నేపథ్యంలో నిష్ణాతులైన న్యాయ వాదులను ఎంపిక చేసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.

# 'హరి హర వీరమల్లు' నుంచి సాంగ్ రిలీజ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం హరి హర వీరమల్లు పార్ట్1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్. ప్రముఖ నిర్మాత ఎ.ఎం.రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్ రావు ఈ చిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తున్న హరి హర వీర మల్లు చిత్ర పాటల కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి మాట వినాలి అంటూ సాగే మొదటి గీతాన్ని నిర్మాతలు ఆవిష్కరించారు. ఈ పాటను స్వయంగా పవన్ కళ్యాణ్ ఆలపించడం విశేషం. సంగీత ప్రియులను మంత్రముగ్ధులను చేసే మాట వినాలి లిరికల్ వీడియోతో హరి హర వీర మల్లు సంగీత ప్రయాణం మొదలైంది. వినాలి, వీరమల్లు మాట చెప్తే వినాలి అంటూ తెలంగాణ మాండలికంలో పవన్ కళ్యాణ్ చెప్పే హృద్యమైన పంక్తులతో పాట ప్రారంభమైన తీరు అమోఘం. అందరూ పాడుకునేలా అర్థవంతమైన పంక్తులు, శక్తివంతమైన జానపద బీట్‌లతో మాట వినాలి గీతం మనోహరంగా ఉంది. పెంచల్ దాస్ అందించిన సాహిత్యం లోతైన భావాన్ని కలిగి ఉంది. మంచి మాటలను వినడం మరియు వాటి నుండి వచ్చే జ్ఞానం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ అద్భుతమైన సందేశంతో ఈ పాట సాహిత్యం నడిచింది. ప్రతి వాక్యం విలువైన జీవిత పాఠాలను అందిస్తుంది. జీవితంలో సానుకూలత, ధర్మాన్ని స్వీకరించడానికి శ్రోతలను ప్రోత్సహిస్తుంది. అటవీ నేపథ్యంలో చిత్రీకరించిన మాట వినాలి పాట విజువల్స్ ఆకట్టుకున్నాయి. అడవిలో మంట చుట్టూ వీరమల్లు అనుచరుల బృందం గుమిగూడినట్లుగా లిరికల్ వీడియోలో చూపించారు. ఇక పవన్ కళ్యాణ్ గ్రేస్ ఫుల్ డ్యాన్స్‌లు పాట విడుదలైన కొద్ది నిమిషాల్లోనే సామాజిక మాధ్యమాల్లో సంచలనంగా మారాయి. ఎం.ఎం. కీరవాణి స్వరపరిచిన ఈ మనోహరమైన, ఆకర్షణీయమైన గీతం సంగీత ప్రియుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకునేలా ఉంది. ఇక పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ హృదయపూర్వకంగా ఆలపించి ఈ పాటకు మరింత అందాన్ని జోడించారు. తనదైన గాత్రంతో మొదటి నుండి చివరి వరకు శ్రోతలను కట్టిపడేసేలా చేశారు. హరి హర వీరమల్లు చిత్రం పాన్ ఇండియా స్థాయిలో ఐదు భాషల్లో అలరించనుంది. ఈ క్రమంలో మొదటి గీతాన్ని తెలుగులో మాట వినాలి, తమిళంలో కెక్కనుం గురువే, మలయాళంలో కేల్క్కనం గురువే, కన్నడలో మాతు కేలయ్యా, హిందీలో బాత్ నీరాలిగా విడుదల చేశారు. కీరవాణియొక్క అద్భుతమైన స్వరకల్పనకు తెలుగులో పెంచల్ దాస్, తమిళంలో పి.ఎ. విజయ్, మలయాళంలో మంకొంబు గోపాలకృష్ణన్, కన్నడలో ఆజాద్ వరదరాజ్, హిందీలో అబ్బాస్ టైరేవాలా సాహిత్యం అందించారు. హరి హర వీరమల్లుచిత్రం 17వ శతాబ్దపు మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో భారీ బడ్జెట్ తో పీరియడ్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది. పవన్ కళ్యాణ్ చారిత్రాత్మక యోధుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో బాబీ డియోల్, నిధి అగర్వాల్, నర్గీస్ ఫక్రీ, నోరా ఫతేహి వంటి ప్రముఖ నటీనటులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. అణగారిన వర్గాల కోసంఅన్యాయంపై పోరాడే యోధుడు కథగా తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్నారు.



# జీవితంలో జ్ఞాపకంలా 'గాంధీ తాత చెట్టు'

దర్శకుడిగా ప్రపంచ స్థాయి గుర్తింపు సాధించిన ప్రముఖ దర్శకుడు సుకుమార్ బండ్రెడ్డి తనయురాలు సుకృతి వేణి బండ్రెడ్డి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం గాంధీ తాత చెట్టు. పద్మావతి మల్లాది దర్శకురాలు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, గోపీ టాకీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి శ్రీమతి తబితా సుకుమార్ సమర్పకురాలు. నవీన్‌ఎర్నేని, యలమంచిలి రవిశంకర్, శేష సింధురావు నిర్మాతలు. ఇప్పటికే ఈ చిత్రం పలు అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శింపబడి ఎన్నో అవార్డులు కైవసం చేసుకుంది. ఉత్తమ బాల నటిగా సుకృతి వేణి కూడా పురస్కారం పొందారు. కాగా ఈ చిత్రాన్ని జనవరి 24న ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. కాగా ఈ చిత్రం యూనిట్ బుధవారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి దర్శకుడు సుకమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో సుకుమార్ మాట్లాడుతూ, సుకృతికి చిన్నప్పటి నుంచి సింగింగ్ అంటే చాలా ఇష్టం. తనకు నటన మీద పెద్దగా ఆసక్తి లేదు. కానీ దర్శకురాలు పద్మ, నిర్మాతల్లో ఒకరైన సింధు యాక్టింగ్‌కు ఒప్పించారు. ఈ ఇద్దరిది సినిమా విషయంలో ఎంతో పెద్ద జర్నీ. సుకృతి నటిస్తుందని నేను ఎప్పుడూ అనుకోలేదు. నాకు నమ్మకం లేదు. కానీ దర్శకురాలు పద్మని అడిగితే మాత్రం బాగా నటిస్తుంది అని చెప్పేది. మెహమాటానికి సినిమా చేయకు అని చెప్పాను. కానీ సుకృతి యాక్టింగ్ చూసిన తరువాత షాక్ అయ్యాను. అంత బాగా నటించింది. నా కూతురు ఈ సినిమాలో బాగా చేసింది అని చెప్పడానికి నేను ఏ మాత్రం సందేహించను. ఈ సినిమాను పద్మ, సింధులు ఎంతో కష్టపడి పట్టుదలతో పూర్తిచేశారు. కథ బాగా చెప్పగలిగితే సినిమా బాగా తీయగలరు. దర్శకురాలు కథ బాగా చెప్పింది అదే విధంగా ఈ సినిమా అంతే సూపర్‌గా తెరకెక్కించింది. ఈ సినిమా సుకృతి లైఫ్‌లో ఒక మంచి జ్ఞాపకంలా మిగిలిపోతుంది. సినిమాలో అందరూ బాగా నటించారు. నవీన్, రవి ఈ సినిమాను నిర్మించడం, విడుదల చేయడం ఎంతో ఆనందంగా ఉంది. మూడు గంటలు మనుషులను కూర్చొబెట్టి ఎంటర్‌టైన్ చేయగలిగితే ఆ మూడు గంటలు క్రైమ్ తగ్గిపోతుందని భావిస్తాను. ఎంటర్‌టైన్‌మెంటే మేసేజ్‌గా ఫీలవుతున్నాను. సినిమా అంటే బిజినెస్.. ఇన్వెస్ట్ చేసిన ఏదైనా బిజినెసే.. సినిమా కూడా అంతే.. ప్రేక్షకులను ఆనందింపజేయడమే నా దృష్టిలో సందేశమే. అయితే ఎంటర్‌టైన్‌మెంట్ తో పాటు మేసేజ్ ఇచ్చే సినిమా చేయడం అదృష్టం. గాంధీ తాత చెట్టులో ఈ రెండూ ఉన్నాయి. తప్పకుండా ఈ చిత్రాన్ని అందరూ ఆదరించాలని కోరుకుంటున్నాను అన్నారు. నిర్మాత రవిశంకర్ మాట్లాడుతూ, సినిమా చూసిన తరువాత ఇంటెన్సిటి సినిమాల్లో అందరి నటన చూసి ఇది డబ్బులు తెచ్చే సినిమా అనిపించింది. ముఖ్యంగా సుకృతి నటన చాలా బాగా చేసింది. పెద్ద ఆర్టిస్ట్‌లా, అనుభవం ఉన్న ఆర్టిస్ట్‌లా సుకృతి చేసింది. అందరికి చిన్నారి చేతన, లిటిల్ సోల్జర్స్ సినిమాలను గుర్తుచేస్తుంది. ప్రతి ఒక్కరూ చిన్న పిల్లలతో కలిసి చూడాలి. అందరి హృదయాలను హత్తుకునే సినిమా ఇది. ఈ సినిమాను కూడా పాన్ ఇండియా లెవల్‌లో రీచ్ అవుతుంది అనే నమ్మకం ఉంది అన్నారు. నిర్మాత నవీన్ ఎర్నేని మాట్లాడుతూ, ఈ సినిమాను ఒక్క నిమిషం కూడా బోర్ కొట్టకుండా చూశాను. ఈసినిమా నాకెంతో బాగా నచ్చింది. సుకృతి పర్‌ఫార్మెన్స్ ఎక్స్‌టార్డనరీగా ఉంది. తప్పకుండా ఈ సినిమా అందరికి నచ్చుతుంది అన్నారు. సమర్పకురాలు తబితా సుకుమార్ మాట్లాడుతూ, సుకృతి ఇంత బాగా నటిస్తుందని నాకు తెలియదు. తాను మంచి సింగర్ అని తెలుసు కానీ నటిస్తుందని అనుకోలేదు. ఈ సినిమాను ఫెస్టివల్స్‌కు వెళితే చాలు అనుకున్నాను. అవార్డులు వచ్చిన తరువాత అందరూ అప్రిషియేట్ చేస్తుండటం చూసి తొలిరోజు సుకృతి నటన చూసి ఎంతో ఆనందంగా ఫీలయ్యాను. సినిమాలో మిగతా నటీనటులు కూడా బాగా చేశారు. ఇప్పటి వరకు ఈ సినిమాను ఎన్నో సార్లు చూశాను. సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్, రవి సపోర్ట్‌తో విడుదల చేస్తున్నాం. సుకృతిలోని నటనను పద్మ వెలికి తీసింది.



# 'ఎసిఐ' గ్లింప్స్ విడుదల

మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి లీడ్ రోల్ నటిస్తున్న 'ఎసిఇ' స్పెషల్ గ్లింప్స్ విడుదలైంది. అరుముగకుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రుక్మిణి వసంత్, యోగిబాబు, బి.ఎస్. అవినాష్, దివ్యపిళ్లై, బబ్లు, రాజ్ కుమార్ కీలకపాత్రల్లో నటించారు. కరణ్ భగత్ రౌత్ అద్భుతమైన సినిమాటోగ్రఫీ, జస్టిన్ ప్రభాకరన్ పవర్ ఫుల్ మ్యూజిక్‌తో 'ఎసిఇ' గ్రేట్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ గా ఉంటుందని హామీఇచ్చింది. ఎడిటింగ్‌ను ఫెన్నీ ఆలివర్, ఆర్ట్ డైరెక్టర్ ఎ.కె.ముత్తు నిర్వహిస్తున్నారు. 7సిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ పై అరుముగ కుమార్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. సినిమా టైటిల్ టీజర్ విడుదలైన వెంటనే సంచలనం సృష్టించింది. మిలియన్ల వ్యూస్ సంపాదించి రికార్డులు సృష్టించింది. ఇప్పుడు, విజయ్ సేతుపతి పుట్టిన రోజు సందర్భంగా, టీం ఈ ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఇది అభిమానులలో మరింత ఉత్సాహాన్ని పెంచుతుంది. ఈ గ్లింప్స్‌లో విజయ్ సేతుపతి బోల్డ్ కన్నన్‌గా సాంప్రదాయ తమిళ దుస్తులు ధరించి, మలేషియాలోని విమానాశ్రయంలో డైనమిక్‌గా నడుస్తూ, హైఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలలో పాల్గొంటూ, ఫెస్టివల్‌లో డ్యాన్స్ చేస్తూ కనిపించడం అలరించింది. ఈ విజువల్స్ ఎంటర్‌టైన్మెంట్, యాక్షన్‌తో కూడిన సినిమాను సూచిస్తాయి, అభిమానులు విడుదల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. విజయ్ సేతుపతి బోల్డ్ కన్నన్ పాత్రను పోషించడం ఆసక్తిని రేకెత్తించింది. తన విలక్షణమైన నటనా ప్రతిభకు పేరుగాంచిన విజయ్ సేతుపతి భారతీయ ప్రేక్షకుల హృదయాలను దోచుకోవడమే కాకుండా చైనాలో కూడా అంతకు మించి భారీ అభిమానులను సంపాదించుకున్నారు.



# అన్నపూర్ణ స్టూడియోస్‌కు 50యేళ్లు

రోడ్లే లేని రోజుల్లో నాన్న ఇక్కడికివచ్చి ఇంతపెద్ద అన్నపూర్ణ స్టూడియోస్ ఎలా స్థాపించారో నాకు ఇప్పటికీ అర్థం కాదు. కానీ ఒక్కటి మాత్రం తెలుసు. అన్నపూర్ణ స్టూడియోస్ ఎంతో మంది టెక్నీషియన్స్, కొత్త ఆర్టిస్ట్‌లు, కొత్త డైరెక్టర్స్‌కు ఉపాధి కల్పించింది. ఎంతో మందికి ఏయన్నార్ స్ఫూర్తి అన్నారు కింగ్ అక్కినేని నాగార్జున. అన్నపూర్ణ స్టూడియోస్ ఏర్పాటు చేసి 50 యేళ్లు అయిన సందర్భంగా కింగ్ అక్కినేని నాగార్జున ప్రత్యేక వీడియో విడుదల చేశారు. ఈ ప్రత్యేక వీడియోలో కింగ్ అక్కినేని నాగార్జున మాట్లాడుతూ, అన్నపూర్ణ స్టూడియోస్‌కి 50వ ఏడు మొదలైయింది. నాన్న ప్రతి సక్సెస్ ఫుల్ మ్యాన్ వెనుక ఒక విమెన్ ఉంటుందని నమ్మేవారు. ఆయన సక్సెస్ వెనుక మా అమ్మ వున్నారని ఆయన బిలిఫ్. అందుకే ఈ స్టూడియోకి అన్నపూర్ణ స్టూడియోస్ అని పేరు పెట్టారు. అన్నపూర్ణ స్టూడియోస్‌కి వచ్చినప్పుడల్లా అమ్మ నాన్న ఇక్కడే వున్నారనిపిస్తుంది. ఇక్కడ ప్రతి ప్లేస్ వారి ఫేవరేట్ ప్లేస్. అన్నపూర్ణ స్టాఫ్‌ని మేము ఫ్యామిలీగా భావిస్తాం. ఇవాళ స్టూడియో కళకళలాడుతుందంటే అది అన్నపూర్ణ ఫ్యామిలీ మూలంగానే. వాళ్ళు అన్నపూర్ణ వారియర్స్. ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు. 50 యేళ్ల క్రితం సంక్రాంతి పండక్కి అన్నపూర్ణ స్టూడియోస్ ఓపెన్ అయ్యింది. ఆ తర్వాత ప్రతి సంక్రాంతికి అమ్మ నాన్న అన్నపూర్ణ ఫ్యామిలీతో కలసి బ్రేక్ ఫాస్ట్ చేసేవారు. ఆ ట్రెడిషన్ ఇప్పటికీ అలానే కంటిన్యూ అవుతోంది. లైఫ్‌లో నాకు, మా పిల్లలకు, నాన్న పెద్ద ఇన్స్పిరేషన్. మా ఫ్యామిలీ ఒక్కరికే కాదు బయట చాలా మందిని కలసి నప్పుడు నాన్న గురించి ఎంతో పాజిటివ్‌గా మాట్లాడతారు. ఆయన లైఫ్ పెద్ద ఇన్స్పిరేషన్ అంటూ వుంటారు. ఏయన్నార్ లివ్స్ ఆన్. అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు నాగార్జున.



# 'వాషింగ్టన్ సుందర్' ఫస్ట్ లుక్ పోస్టర్

ఎస్ ఎస్ మూవీ కార్పొరేషన్ పతాకంపై సత్య వినుగొండ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న తాజా చిత్రం "వాషింగ్టన్ సుందర్. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను జాతిరత్నాలు దర్శకులు అనుదీప్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు సత్య మాట్లాడుతూ, ఇదొక వెరైటి యాక్షన్‌తో కూడిన ఫన్ ఎంటర్‌టైనర్ మా చిత్ర పోస్టర్‌ను అనుదీప్ ఆవిష్కరించడం సంతోషంగా వుంది. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేకకృతజ్ఞతలు తెలియ చేస్తున్నాను. మా సినిమాను అన్ని హంగులతో మార్చి నెలలో రిలీజ్ చేయాలను కుంటున్నాం అన్నారు. సత్య వినుగొండ, అనుశ్రీ, తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: నందన్ రాజ్ బొబ్బిలి, డి ఓ పి: మధు బసిరెడ్డి, ఎడిటర్:శ్రీ మెనుగ, కొరియోగ్రఫీ: గణేష్ స్వామి, ఫైట్స్ :యాక్షన్ మల్లి, నందు మాస్టర్, పి ఆర్ ఓ: బాసింశెట్టి వీరబాబు, కథ, స్క్రీన్ ప్లే దర్శకత్వం: సత్య వినుగొండ.



# 'సంక్రాంతికి వస్తున్నాం' సూపర్ డూపర్ హిట్

విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పొంగల్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మించారు. మీనాక్షిచౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్‌గా నటించారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో చార్ట్ బస్టర్ మ్యూజిక్ ఇచ్చారు. జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈచిత్రం అందరినీ అద్భుతంగా అల రించి, హౌస్ ఫుల్ కలెక్షన్స్‌తో పొంగల్ బ్లాక్ బస్టర్ విజ యాన్ని అందుకుని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సంద ర్భంగా చిత్ర యూనిట్ పొంగల్ బ్లాక్ బస్టర్ జాతర సెలబ్రేషన్స్ గ్రాండ్‌గా నిర్వహించారు. పొంగల్ బ్లాక్‌బస్టర్ జాతర సెలబ్రేషన్స్ ఈవెంట్ లో విక్టరీ వెంకటేష్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. సంక్రాంతికి వస్తు న్నాం సక్సెస్ వన్ అఫ్ ది హ్యాపీయస్ట్ మూమెంట్ ఇన్ మై కెరియర్. కష్టపడి పని చేస్తే ఫలితం వస్తుందని నా నమ్మకం. ఆ నమ్మకాన్ని ఈ విజయం మరోసారి రుజువుచేసింది. ఇది మా విజయమే కాదు ఇంత గొప్పగా సపోర్ట్, లవ్ చేసిన తెలుగు ఆడియన్స్, ఫ్యాన్స్ సక్సెస్. ప్రేక్షకులు ఈ విజయాన్ని కోరుకున్నారు. ఇది ప్రేక్షకుల విజయం అన్నారు. డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ, మేము ఊహించిన దాని కంటే సినిమాని ఎక్కువ స్థాయికి తీసుకెళ్ళిన ఆడియన్స్‌కి నా పాదాభివందనాలు. ఈ రోజు నాకు ఎనిమిది సక్సెస్‌లు అంటు న్నారు. ఆడియన్స్ సపోర్ట్ లేకపోతే నాకు ఏ విజయం వచ్చేది కాదు అన్నారు. నిర్మాత శిరీష్ మాట్లాడుతూ, ఇంత పెద్ద విజయాన్ని అందించిన తెలుగు ప్రేక్షకులు థాంక్ యూ. ఎన్టీఆర్ ఆర్ట్స్ హరికి థాంక్స్ చెప్పాలి. ఆ రోజు ఆయన పటాస్ సినిమా చూపించకపోతే ఈ రోజు అనిల్‌తో జర్నీ వుండేది కాదు. ఈ సినిమా మా ప్రాబ్లమ్స్ అన్నీ తీరుస్తుందనే షూటింగ్‌లో చెప్పేవారు. ఆయన మాటనిజమైంది. థాంక్ యూ అనిల్. వెంకటేష్ నిర్మాతల హీరో అన్నారు.



# 'గేమ్ ఛేంజర్' పైరసీ నిందితుడి అరెస్ట్

రామ్ చరణ్ హీరోగా నటించిన గేమ్ ఛేంజర్ సినిమాను పైరసీ చేసి ప్రదర్శిస్తున్న ఏపీ లోకల్ టీవీ నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఏపీ పోలీసులకు థ్యాంక్స్ చెప్పారు ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్. ఈ విషయంలో పోలీసులు వెంటనే స్పందించడం సంతోషంగా ఉందని, మిగిలిన నిందితులను కూడా అరెస్ట్ చేయాలని ఎస్ కేఎన్ కోరారు. గేమ్ ఛేంజర్ పైరసీ ఘటన వెలుగులోకి వచ్చిన వెంటనే చిత్ర పరిశ్రమ నుంచి మొదటగా ఎస్ కేఎన్ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. కొన్ని నెలలపాటు వేలాది మంది కష్టపడి రూపొందించిన సినిమాను ఇలా పైరసీ చేసి ప్రదర్శించడం హేయమైన చర్య అని, పైరసీ వల్ల చిత్ర పరిశ్రమ మీద ఆధాపడిన ప్రొడ్యూసర్స్, ఎగ్జిబిటర్స్, డిస్ట్రిబ్యూటర్స్ తీవ్రంగా నష్టపోతారని ఎస్ కేఎన్ ట్వీట్ చేశారు. ప్రభుత్వాలు దీనిపై వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఎస్‌కేఎన్ సోషల్ మీడియా పోస్ట్‌కు నెటిజన్స్ స్పందించారు.



# 'పట్టుదల' ట్రైలర్ విడుదల

అగ్ర కథానాయకుడు అజిత్ కుమార్, లైకాప్రొడక్షన్స్ కలయికలో మగిళ్ తిరుమేని దర్శకత్వంలో రూపొందుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'విడాముయర్చి'. 'పట్టుదల'గా విడుదల చేస్తున్నారు. ఈ భారీ బడ్జెట్ చిత్రం ఫిబ్రవరి 6న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ అవుతోంది. అనౌన్స్‌మెంట్ రోజు నుంచి భారీ అంచనాలతో రూపొందుతోన్న ఈ సినిమా కోసం అభిమానులు, సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే 'పట్టుదల' సినిమా నుంచి విడుదలైన టీజర్, సాంగ్స్, ప్రమోషనల్ కంటెంట్‌కు ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చింది. మూవీ రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఈ ఎక్స్‌పెక్టేషన్స్‌ను నెక్స్ట్ రేంజ్‌కు తీసుకెళ్లే క్రమంలో మేకర్స్ 'పట్టుదల' సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. ట్రైలర్‌ను గమనిస్తే, అజిత్ స్టైలిష్‌గా సాల్ట్ అండ్ పేపర్ లుక్‌తో నెవర్ బిఫోర్ అవతార్‌లో మెప్పించబోతున్నారు. ట్రైలర్‌లో తన వాళ్ల కోసం అజిత్ విలన్స్‌తో చేస్తున్న పోరాటాలు, అజిత్, చార్మింగ్ బ్యూటీ త్రిష మధ్య కుదిరిన క్యూట్ కెమిస్ట్రీతో పాటు అజర్ బైజాన్‌లో చిత్రీకరించిన యాక్షన్ సీక్వెన్స్‌లు అబ్బురపరుస్తున్నాయి. మరో వైపు యాక్షన్ కింగ్ అర్జున్ ఓ వైపు జైలులో ఖైదీగా, మరోవైపు స్టైలిష్ లుక్‌లో కనిపిస్తున్నారు. రెజీనా కసాండ్ర సైతం ఇప్పటి వరకు చేయనటువంటి వైవిధ్యమైన పాత్రలో అలరిస్తుందని ట్రైలర్‌లో ఆమెను చూస్తుంటేనే అర్థమవుతుంది. ఇంకా ఈ చిత్రంలో ఆరవ్, నిఖిల్ నాయర్ తదితరులు ఇతరపాత్రల్లో మెప్పించనున్నారు. ఓంప్రకాష్ విజువల్స్ సినిమా లుక్‌ను పూర్తిగా మార్చేయటమే కాదు, బిగ్ స్క్రీన్‌పై సినిమా చూడబోతున్న ప్రేక్షకులకు పట్టుదల సినిమా ఓ సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌నిస్తుందనిపించేలా ఉంది. యంగ్ మ్యూజిక్ సెన్సేషన్, రాక్‌స్టార్ అనిరుద్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీత సారథ్యం వహిస్తోన్న సంగతి తెలిసిందే. ఆయన తనదైన శైలిలో మరో సూపర్బ్ ట్యూన్‌తో, బీజీఎంతో ఆకట్టుకున్నారు. ఇప్పటి వరకు పట్టుదల సినిమాపై ఉన్న అంచనాలు ఈ ట్రైలర్‌తో పీక్స్‌కి చేరుకున్నాయి. ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా, ఎన్.బి.శ్రీకాంత్ ఎడిటర్‌గా, మిలాన్ ఆర్ట్ డైరెక్టర్ గా వర్క్ చేశారు. ఇంకా ఈ చిత్రానికి సుందర్ స్టంట్స్‌ను కంపోజ్ చేయగా, అను వర్ధన్ కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా పని చేశారు. సుబ్రమణియన్ నారాయణన్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, జె.గిరినాథన్, కె.జయశీలన్ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్‌గా వర్క్ చేశారు. ఇంకా జి.ఆనంద్ కుమార్, గోపీ ప్రసన్న (పబ్లిసిటీ డిజైనర్).





# మనల్ని మనం నమ్ముకుంటే విజయం



భర్త వ్యాపారంలో నష్టాలొచ్చి కుటుంబం రోడ్డున పడింది. ఏడాది పాప, కడుపులో మరో బిడ్డతో దిక్కుతోచని స్థితి ఆమెది. కానీ, చిన్నప్పుడు నేర్చుకున్న కుట్టు నైపుణ్యాలతోనే కుటుంబాన్ని నిలబెట్టుకుంది. రూ.5వేల అప్పుతో బొటిక్ ప్రారంభించిన ఆమె... ప్రస్తుతం దుస్తులను విదే శాలకూ ఎగుమతి చేసే స్థాయికి చేరింది. ఆమె పెద్దపల్లి జిల్లా హనుమంతుని పేటకు చెందిన పోలు సంధ్య. ఆ ప్రయాణాన్ని మనం తెలుసుకుందాం. బాగా చదువుకోవాలి, ఉద్యోగం చేయాలనేది నా కల. అమ్మానాన్నలు టైలరింగ్ చేసేవారు. ఆర్థిక పరిస్థితులు బాగోలేక ఇంటర్‌తో నా చదువు మాన్పించి పెళ్లి చేశారు. ఆయనకు వ్యాపారంలో ఊహించని విధంగా పెద్దఎత్తున నష్టం వచ్చింది. అప్పటికే మాకు ఏడాది పాప మళ్లీ గర్భిణిని, ఇలాంటి పరిస్థితుల్లోనే ఆయన మమ్మల్ని వదిలేసి వెళ్లిపోయారు. వారంలో ఒకసారి వచ్చి చూసి పోయేవారు. కుటుంబ పోషణ భారమయ్యింది. నాలో నేను చాలా మథనపడే దాన్ని. ఓ చిన్న దుకాణం లో దుస్తులకు చేతి పనులు చేసేందుకు చేరా. రోజంతా పని చేస్తే రూ.100 ఇచ్చేవారు. అలా చేస్తుండగానే బాబు పుట్టాడు. ఆదాయం సరిపోదని రాత్రుళ్లు పూలజడలు కుట్టేదాన్ని, ఉదయానికల్లా అందిస్తే రూ.150 ఇచ్చేవారు. అలా కొన్నాళ్లు కష్టపడి కొంత నగదు దాచా. దానికి అదనంగా మరో రూ.5వేలు అప్పు తీసుకుని కుట్టుమెషీన్ కొనుక్కున్నా. క్రమంగా దుస్తులు కుట్టడం ప్రారంభించా. ఒక్కరోజులో 10 డ్రెస్‌లు కుట్టి ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. చెప్పిన సమయానికి కుట్టి ఇస్తుండడంతో ఆదరణ పెరిగింది.

**విదేశాలకు పంపిస్తూ...** పిల్లలను చూసుకుంటూనే అన్నీ చేసేదాన్ని. ఈ 'నీ వల్ల కాదు... వదిలెయ్' అంటూ నిరుత్సాహపరిచినవారూ ఉన్నారు. కానీ నన్ను నేను నమ్మాను మా ఊరిలో మొదటగా కంప్యూటర్ ఎంబ్రాయిడరీ వర్క్ చేసే షాపు ప్రారంభించా. మగ్గం వర్కులూ చేసేదాన్ని, ఆర్డర్లు ఎక్కువ వస్తుండడంతో మరికొంతమందికి కుట్టులో శిక్షణ ఇచ్చా. ప్రస్తుతం 150 మందికి ఉపాధి కల్పిస్తున్నా. ఇన్‌స్టా వేదికగానూ వ్యాపారాన్ని విస్తృతం చేశా. కర్ణాటక, అమెరికా, లండన్‌లకూ ఎగుమతి చేస్తున్నాను. పేద విద్యార్థులు, ఒంటరి మహిళలకు ఉచితంగా కుట్టులో శిక్షణ ఇస్తున్నా ఎలాంటి పరిస్థితులు ఎదురైనా సరే... మనల్ని మనం నమ్మి ముందడుకు వేస్తే విజయం తప్పక వరిస్తుందని నమ్ముతా. □

# మెనోపాజ్ సమస్యకు టాబ్లెట్ !



మెనోపాజ్... వైద్యశాస్త్రంలో చాలా నిర్లక్ష్యానికి గురైన అంశం. ఈ దశలో అనేక సమస్యలు వస్తున్నాయి. ఇతర వైద్యశాస్త్రాలు పరిష్కరించని ఈ సమస్యలను ఆయుర్వేదం ద్వారా తగ్గించ దానికి నిరూపిస్తున్నారు డాక్టర్ వందనా సింగ్. ఆ పరిశోధన వివరాలు ఆమె మాటల్లోనే...మాది వారణాసి. అక్కడే బీఏఎమ్ఎస్ఎస్. కేరళలోని ఎర్నాకుళం ప్రభుత్వ కాలేజీ నుంచి ఆయుర్వేదంలో ఎండీ పూర్తిచేశా. మన పురాతన శాస్త్రాలపైన, సాహిత్యంపైన నమ్మకమే నన్ను ఇటువైపు నడిపింది.

ప్రాక్టీసు చేస్తూనే... ఓ కాలేజీలో బోధించేదాన్ని. వేదాల్లో, సంస్కృత గ్రంథాల్లో పేర్కొన్న ఆయుర్వేద అంశాలను పరిశీలించేదాన్ని. నా దగ్గరకు మెనోపాజ్ దశలో ఉన్న మహిళలు వివిధ సమస్యలతో వచ్చేవారు. వారికి ఆయుర్వేద ఔషధమైన ఓ రకం గడ్డి నుంచి తీసిన రసాన్ని మూలికలతో కలిపి ఇచ్చేదాన్ని. బాగా పనిచేస్తోందంటూ, మళ్లీ మళ్లీ ఆ రసం కావాలనేవాళ్లు. అప్పుడే లోతుగా పరిశోధన చేయాలనుకున్నా. మెనో పాజ్ సమస్యలకు అల్లోలలో హార్మోనల్ రిప్లెస్మెంట్ థెరపీ (హెచ్ఆర్టీ)ని సూచిస్తారు: ఇవి ఎక్కువ కాలం తీసుకుంటే కాలేయ సమస్యలు, రక్తస్రావం, గుండె జబ్బులు, పక్షవాతం వంటివి వైపు చూపే ముప్పు ఉంది. ఈ సమస్యల్ని ఆయుర్వేదంలో నాన్ హార్మోనల్ థెరపీ (ఎన్‌హెచ్‌ఐటీ)తో పరిష్కరించాలనుకున్నా. రుగ్వేదం, అథర్వణ వేదంతో పాటు చరక, సుశ్రుత సంహితల్లోనూ ఈ గడ్డి ప్రస్తావన ఉంది. కాకపోతే ఇతర వ్యాధులకు మందులను సూచిస్తోంది. పారాసిటమాల్ మాదిరిగా దీనికి ప్రసిద్ధ తేవాలనుకున్నా. అందుకు అనుమతి పొందా లంటే వైద్య సంస్థల దగ్గర శాస్త్రీయంగా నిరూపితం కావాలి. ఆ ప్రయత్నంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ నా పరిశోధనాంశాన్ని దరఖాస్తు చేసుకోగా అనుమతి ఇచ్చింది. హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్‌లో పరిశోధనలు ప్రారంభమయ్యాయి. ఇక్కడ కాలఫార్మా జిస్ట్, సీనియర్ సైంటిస్ట్ డా.దినేష్కుమార్ సహకారంతో పేటెంట్ ఉండే ఫార్ములేషన్ కోసం అయిదేళ్లుగా ప్రయోగాలు చేస్తున్నా. ఈ పరిశోధనలకు అనుమతి నెలకు రూ.50వేలు అందుతోంది. నిజానికి అదివరకే నాకు రూ. లక్ష వరకూ వచ్చేది. అయినా దీనివల్లమహిళలకు కలిగే మేలుని దృష్టిలో పెట్టుకుని ముందడుగు వేశా.

**ఎన్ఐఎన్‌కూ మొదటి పేటెంట్ :** కోల్‌కతాలోని బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా నుంచి ఈ గడ్డి మొక్కకు శాస్త్రీయ గుర్తింపును తీసుకున్నా. నైపర్(నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మస్యూటికల్ అండ్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్), మొహాలీలో ప్రొటోటైప్ టాబ్లెట్‌ని తయారుచేశా. దీంతో మెనోపాజ్ దశలో కనిపించే ఆస్టియోపొరోసిస్, ఫ్యాటీ లివర్, మెటబాలిక్ సిండ్రోమ్... మొదలైనవాటికి పరిష్కారం దొరికినట్టు నిరూపించాం. ఈ మందులో క్యాన్సర్ కారకాలు లేవు. ముడిసరుకుగా ఉపయోగించే గడ్డి భారత్‌లోని అన్నిచోట్లా ఏడాది పొడుగునా లభిస్తుంది. కాబట్టి తక్కువ ధరకే అందించవచ్చు. క్లినికల్ ప్రయోగాలతోపాటు వివిధ దశల్లో నాణ్యతా ప్రమాణాలు, నియంత్రణ సంస్థల అనుమతులతో నియంత్రణ ఫార్ములేషన్ సిద్ధం చేశాం. దీనితో ఈ మందుకు పేటెంట్ కూడా సాధించా, ఎన్ఐఎన్ చరిత్రలో ఇది మొదటి పేటెంట్, యూరోపియన్ సొసైటీ ఆఫ్ గైనకాలజీకి అందించే 'అలైస్ అండ్ ఆల్బర్ట్ నెటర్ ప్రైజ్‌కు నా పరిశోధన షార్ట్‌లిస్ట్ అయింది. ఎయిమ్స్ ఢిల్లీలో జరిగిన ఓ అంతర్జాతీయ సదస్సులో నా పరిశోధనా పత్రానికి ప్రత్యేక ప్రశంసలు వచ్చాయి.

ఈ సూచన టీఆర్ఎల్ 7 దశను దాటి పేజ్3 ఆమోదం పొందింది. తయారీ సంస్థలు: ఆసక్తి చూపితే త్వరలో దీన్ని మార్కెట్లోకి తెచ్చే ప్రయత్నం చేస్తాం. ప్రపంచ వ్యాప్తంగా 2000 నాటికి 120కోట్ల మంది మెనోపాజ్ దశలో ఉంటారు. కాబట్టి దీని అవసరం ఎంతైనా ఉంది. మన వేదాల్లో చాలా ఆరోగ్య సమస్యలకు అద్భుత పరిష్కారాలున్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తయ్యాక అల్లోపతి, ఇతర వైద్య విభాగాల పరిష్కారం చూపాలని మరో అంశంపైన దృష్టిపెడతా. □

# పట్టుకు కొత్త లుక్కు !

ఫ్యాషన్ ఫ్యాషన్





సంప్రదాయ వేడుకలేవైనా పట్టు లంగా, ఓణీలు, చీరల్లో కుందనపు బొమ్మల్లా మెరిసిపోయే అమ్మాయిలదే హవా. ఎంత మోడరన్ అమ్మాయికైనా పట్టు తెచ్చే వన్నె వేరు మరి! అలాగని పాత పద్ధతుల్లోనే ఎందుకు కొనసాగాలి? కొత్తదనం అద్దేద్దామంటోంది యువతరం. అందుకే ఆధునిక హంగులను అద్దేస్తోందిలా. పరికిణీలు పట్టువే! వాటికి పెప్లమ్, రఫెల్ జాకెట్లు, లాంగ్ స్లీవ్ టాపులను జోడిస్తున్నారు.లేదంటారా కాంట్రాస్ట్ బ్లౌజు.. నెట్, జార్జెట్ ఓణీలను జత చేసి స్టైల్ లుక్ తెచ్చేస్తున్నారు. అయితే ఇందుకు వారి ఎంపిక పట్టు చీరలే. కంచి, నారాయణ పేట, ఆరణి, బనారస్..నచ్చిన పట్టు చీరను ఎంచుకొని, ఆ చీర మొత్తాన్నీ పరికిణీ చేసేస్తున్నారు. మెచ్చిన విధంగా చిన్న, పెద్ద కుచ్చిళ్లతో డిజైన్ చేయించు కుంటున్నారు.

# అవాంఛిత రోమాలా?

ఆరోగ్య భాగ్యం



'చపాతీ పిండితో... అవాంఛిత రోమాలు మాయం'... ఈమధ్య ఇన్‌ఫ్లుయెన్సర్లు అందరూ చెబుతున్న చిట్కా ఇది. ఇంట్లోనే చేసుకునే సులువైన చిట్కా కదా... అందరూ పాటిస్తున్నారు. దీంతో ఇది కాస్తా వైరలైంది. నాలుగు చెంచాల గోధుమపిండికి పావుచెంచా పసుపు, స్పూను వెన్న లేదా నెయ్యి, తగినన్ని పాలను కలిపి ముద్దలా చేసుకోవాలి. శుభ్రం చేసుకున్న ముఖానికి ఈ ముద్దతో మృదువుగా రుద్దుతూ వెళితే చాలు. గోధుమపిండి, పసుపు స్క్రాబ్లా పనిచేస్తూనే.. అవాంఛితరోమాలను తొలగిస్తాయి. పసుపులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చర్మానికి ఆరోగ్యాన్నిస్తూనే యాక్నేని తగ్గిస్తాయి. పాలల్లోని లాక్టిక్ యాసిడ్, వెన్న/ నెయ్యి పోషణనివ్వడంతోపాటు తేమనూ అంది స్తాయి. ఎన్ని లాభాలో కదా! ఇంకేం ప్రయత్నించేద్దాం అనుకుంటున్నారేమో! కొన్నింటిని గమనించుకోవాలి. నిపుణులు అంటున్నారు. గోధుమపిండి సహజ స్క్రాబ్లా పనిచేస్తుందన్న మాట వాస్తవమే కానీ... సున్నిత చర్మతత్వం ఉన్నవారు దీన్ని తరచూ వాడితే సమస్యలనూ తెచ్చిపెడుతుంది. పసుపులోని ఫ్లేవనాయిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్ పోరాడతాయి. అయితే కొందరికి ఇది పడదు. దురద, అలర్జీలకు కారణమవుతుంది. తేమనందించే వెన్న, నెయ్యి.... యాక్నే ఉండేవారికి అవి మరింత పెరిగేలా చేస్తాయి. కాబట్టి, వీటిని గమనించుకోండి. తరవాతే ప్రయత్నించండి. □

# ప్రైమరీ కాంప్లెక్స్



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

ఇది పిల్లల్లో కన్పించే దీర్ఘకాలిక ఇన్ఫెక్షన్. ఇది మైకో బ్యాక్టీరియం వల్ల వచ్చే క్షయవ్యాధి అని చెప్పవచ్చు. దీన్ని చైల్డ్‌హుడ్ టి.బి. లేదా డిస్‌పర్స్డ్ టిబి ఇన్ఫెక్షన్ అని అంటారు. ఇది గాలి ద్వారా తుమ్మినపుడు, దగ్గినపుడు వెలువడే తుంపర్ల ద్వారా వ్యాపిస్తుంది.

ప్రైమరీ టి.బి. : టి.బి. బాసిల్లై శరీరంలో ప్రవేశించిన తర్వాత సబ్ ఫ్లూరల్‌గా లంగ్ టిస్యూలో ఛేంజ్స్ ఏర్పడి త్వరగా కొన్ని గంటల్లో ఇది రీజనల్ లింప్‌నోడ్స్ అయిన పల్మోనరీ లింఫ్ గ్రంథుల్లోకి పోయి సెటిల్ అవుతాయి. సబ్ ఫ్లూరల్ ఏరియాలో శ్వాస నాళాల చివరి భాగంలో మధ్య లోబ్‌లో ఎక్కువ బాసిల్లై రోజు నోడుల్ ఏర్పడతాయి. 12వ రోజుకి కొన్ని నోడుల్స్ ఏర్పడతాయి. 3-6 వారాల తర్వాత ట్యూబర్క్యులిన్ సెన్సివిటీ ఏర్పడి నోడ్యుల్ మధ్య భాగంలో కేషియస్ నెక్రోసిస్ ఏర్పడుతుంది. ఇది గ్యాన్యులోమాటస్ ఇన్‌ఫ్లమేషన్ యొక్క చిన్న ప్రాంతం అని చెప్పవచ్చు. దీనివల్ల లోబార్ న్యూమోనియా వ్యాధి లక్షణాలేర్పడతాయి. చిన్న ట్యూబర్క్యులస్ నోడ్యుల్‌నసపప లంఫాటిక్స్‌లో ఏర్పడతాయి. దీన్ని ప్రైమరీ ఫోకస్, పారెన్‌కైమల్ డిసీజ్, లింఫ్‌నోడ్ డిసీజ్ అని అంటారు. ప్రైమరీ ఫోకస్, ట్యూబర్క్యులస్ లింపూ ఆజైటిన్, రీజనల్ లింపూ డినైటిస్ మూడింటిని కలిపి ప్రైమరీ కాంప్లెక్స్ అంటారు. 95% ప్రైమరీ కాంప్లెక్స్ లంగ్స్‌లో ఏర్పడితే మిగిలిన 5% ఫారింక్స్, స్కిన్, బవల్‌లో వస్తుంది. దీన్ని మొదట ఆస్ట్రియన్ పాథాల జిస్ట్ ఘాన్ అనే శాస్త్రవేత్త కనుగొవడంతో దీన్ని ఘాన్ ఫోకస్ అంటారు. ఇది 1 సెం.మి దయా మీటరుండి లంగ్స్‌లోని లోబ్‌లో నైనా ఉంటుంది. ముఖ్యంగా ఫ్లూరా క్రింది భాగంలో ఎక్కువ.

హైలర్, ఇంట్రాపల్మోనరీ లింఫ్ నోడ్స్, నరటాకియో బ్రాంఖియల్ లింఫ్‌నోడ్స్ ప్రభావితం అవుతాయి. ఇవి ఉబ్బి ఒక దానితో ఒకటి కలిసిపోయి ఒక చిననన చైయిన్ లాగా అతుక్కొని ఉంటుంది. దీన్ని మాటింగ్ అని అంటారు. ఇది చిన్న పిల్లల్లో 5 సంవత్సరాలలోపు పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది. ఇది 5 దశలుగా వ్యాపిస్తుంది.

- లోకల్‌గా ఒక భాగానికే పరిమితమవ్వడం కేషియస్ నెక్రోసిస్ వల్ల ఆ భాగం మెత్తబడి నీళ్లగా మారి కేవటీ ఏర్పడుతుంది.
- ఈ కేవటీ భాగం పగిలి ప్రక్కనున్న బ్రాంకస్‌లోకి పోయి ట్యూబర్క్యులస్ నరబాంకోమ్యూమోనియ ? ఏర్పడుతుంది. ఇది బాసిల్లైలో నిండి అకూట్ ట్యూబర్ క్యులస్ న్యూమోనియా ఆ సెగ్మెంట్‌లో ఏర్పడుతుంది. ఇది చీముపడి కేవటీగా మారుతుంది.
- ఉబ్బిన లింఫ్ గ్రంథులు బ్రాంకస్‌పై వత్తిడి పెరగడం వల్ల లేదా కేషియస్ సెగ్మెంట్ కొలాప్స్ ఏర్పడుతుంది.
- ఇది రక్తం ద్వారా వ్యాపిస్తుంది. ప్రైమరీ ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు ఇది జరుగుతుంది. దీని వల్ల మిలియరీ ట్యూబర్ క్యులస్ స్పీన్, లివర్ బ్రెయిన్ కిడ్నీలో ఎఫెక్ట్ అవుతుంది. దీన్ని ఆక్టివేషన్ క్షయ, సెకండరీ టిబి అడల్ టిబి ఘాన్స్ కాంప్లెక్స్ ఫైబ్రోసిస్, మరియు కాల్సిఫికేషన్‌కు గురైన పుడు జర్మన్ పల్మోనాలజిస్ట్ కార్ల్ ఎర్నెస్ట్ రానఆయంకే గౌరవార్థం రాంకే కాంప్లెక్స్ అంటారు. దీన్నే ప్రైమరీ టిబి అని కూడా అంటారు. □




# విశ్వమంతా వ్యాపించి..

వామనస్వామి, బలి చక్రవర్తిల కలయిక మహత్తరమైంది. ఆ దేవ దేవుడు అప్పుడు నరసింహుడి రూపం దాలిస్తే.. ఇప్పుడు వామనుడిలా అవతరించాడు. మహాదాత, గొప్ప బలశాలి అయిన బలి.. తన వద్దకు వచ్చిన వామనుడిని సగౌరవంగా స్వాగతించి, సత్కరించాడు. 'బ్రాహ్మణోత్తమా! ఏం కావాలో కోరుకో' అన్నాడు. వామనమూర్తి మూడడుగుల నేల ఇస్తే చాలంటే. అంగీకరించాడు బలి. 'నీ వినాశనం కోసమే విష్ణుమూర్తి మారువేషంలో వచ్చాడు. ఇచ్చిన మాటను వెనక్కి తీసుకో!' అని గురువు శుక్రాచార్యుడు హెచ్చరించినా మాట తప్పలేదు బలి. అప్పుడు స్వామి ఒక అడుగుతో భూమండలాన్ని, రెండో అడుగుతో ఆకాశాన్ని ఆక్రమించాడు. మూడో అడుగును ఆ దానశీలి. శిరసు పైనే మోపి, అధఃపాతాళానికి తొక్క టానికి సిద్ధమయ్యాడు. 'వామన జయంతి'ని కేరళవాసులు 'ఓనమ్'గా వేడుక చేసుకుంటారు. వామనమూర్తి బలిని శిక్షించే ప్రదేశానికి చక్రవర్తి ధర్మపత్ని వింధ్యావలి, ప్రహ్లాదుడు, బ్రహ్మ దేవుడు, విచ్చేశారు. బలి తన మనవడే అయినా.. అతడి అహం కారాన్ని అణచివేసిన విష్ణులీలకు ప్రహ్లాదుడు ఆనందించాడు. బలి అర్ధాంగి వింధ్యావలి మాత్రం 'స్వామీ! తాను మాట ఇవ్వకుండా కట్టుబడి, ఎలాంటి సందేహం మూడు లోకాల్నీ ధారదత్తం చేశాడు కదా! మరి అలాంటి నా భర్తను ఎలా శిక్షించావు? ఇది ధర్మమా? అని ప్రశ్నించింది. బ్రహ్మదేవుడు కూడా స్వామీ! బలిచక్రవర్తి సంపదల తృణప్రాయంగా సమర్పించే గొప్పదాత. అటువంటి బలిని శిక్షించటం న్యాయమా? అని సందేహాన్ని వ్యక్తం చేశాడు. అప్పుడా పరంధాముడు ప్రసన్నవదనంతో ఎవరిపై నేను కరుణ చూపాలని అనుకుంటానో.. ముందుగా వారి సకల సంపదలను హరించేస్తాను. సంసార సంబంధమైన మైకంలో పడి ఎవరు లోకాన్నీ, నన్ను దిక్కిస్తారో అతడు అనేక జన్మలెత్తి అవస్థలు పడతాడు. ధనం, వయసు, రూపం, విద్య, బలం, ఐశ్వర్యం, కర్మల వల్ల వచ్చే గర్వాన్ని చుడండి, ఎలాంటి మాలిన్యం లేనివారిని రక్షిస్తాను. నన్ను నమ్ముకున్న ఎన్నడూ లోభం, అభిమానం, సంసారం, వైభవం అనే వాటి వలన చెడిపోరు అని స్పష్టం చేశారు. తాను బంధించినా బలిచక్రవర్తి కోపోద్వేగాలకు లోను కాకుండా నిశ్చలంగా నిలబడటాన్ని చూసి విష్ణుమూర్తి హర్షించాడు. ఆ దానవాగ్రజుని భవిష్యత్తులో దేవ లోకానికి అధిపతి అయిన దేవేంద్రుణ్ణి చేస్తానన్నాడు. బలిచక్రవర్తి దానవుడైన దేవదేవుడిపై అపార భక్తిని చూపినందుకు స్వామి కృపకు పాత్రుడయ్యాడు. అందుకే సప్తచిరంజీవుల్లో అశ్వత్థామ, వేద వ్యాసుడు, హనుమంతుడు, విభీషణుడు, కృపాచార్యుడు, పరశురాముడితో పాటు బలి చక్రవర్తికి కూడా ఆ పరమాత్మ చోటు కల్పించాడు. □


ఆధ్యాత్మికం

# సర్వాంగాసనం..



శరీరంలోని అనేక భాగాలకు ఉపయోగపడే ఆసనం. ముందుగా యోగా మ్యాట్‌పైన విశ్రాంతిగా వెల్లకిలా పడుకోండి. రెండు చేతులని శరీరానికి ఇరుపక్కల ఉంచండి. సర్వాంగాసనం.. ఇప్పుడు నెమ్మదిగా రెండు కాళ్లను 90 డిగ్రీల కోణంలోకి వచ్చేవరకూ పైకి లేపండి. ఆపై రెండు చేతులి నడుము దగ్గర ఉంచి పైకి లేపిన శరీరానికి ఊతం ఇస్తూ నడుమును పైకి పైకి నెట్టండి. కాళ్లను నిటారుగా ఉంచి... శ్వాస తీసుకోండి. ఎలాంటి కుదుపులు లేకుండా 20 సెకన్ల అదే స్థితిలో ఉండండి. తర్వాత నెమ్మదిగా మోకాళ్లను వంచి, తుంటి ఇప్పటికే నేలపైన విశ్రాంతి తీసుకోండి. ఈ ఆసనం శరీరంలో దాదాపు అన్ని భాగాలపై ప్రభావం చూపి మేలు చేస్తుంది. థైరాయిడ్ గ్రంథిని ఉత్తేజపరుస్తుంది. ఎదుగుదలకు మంచిది, కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుతుంది, సెక్సువల్ సమస్యలను తగ్గిస్తుంది. బరువును అదుపులో ఉంచుతుంది. గుండె సర్జరీలు అయిన వారు, తల తిరుగుడు సమస్య ఉన్నవారు, డాక్టర్ సలహాతో చేయాలి. గర్భిణులు, స్పాండిలైటిస్ ఉన్నవాటి చేయరాదు. మెరుగైన ఫలితాల కోసం ఆసనం వేస్తూనే.. కొన్ని ఆహార నియమాలను పాటించాలి.. పండ్లను ఎక్కువగా తీసుకోవాలి. యాంటీ ఆక్సిడెంట్లు ఎలా ఉన్నాయో చూడండి. ఉప్పు, పంచదార తగ్గించండి. నీళ్ల ఎక్కువగా తాగుతూ... ఆల్కహాల్, సిగరెట్లకు దూరంగా ఉండాలి. □

# కరకరలాడే ఖఖ్రాలు



గుజరాతీల ఖాఖ్రా గురించి విన్నారా! చాయ్ తాగుతూ రెండు ఖాఖ్రాలు తింటే ఆ కిక్కే వేరనిపిస్తుంది. ఇంతకీ క్రిస్పీగా, క్రంచీగా ఉంటే వీటినెలా చేస్తారో తెలుసా.. రెండు కప్పుల గోధుమపిండి, , పావు కప్పుల శనగపిండి ఉప్పు రుచికి సరిపడా, పచ్చిమిర్చి, వెల్లుల్లి ముద్ద ఒకటిన్నర చెంచా, నూనె మూడు టేబుల్‌స్పూన్లు, పావ్‌బాజీ మసాలా టేబుల్‌స్పూన్, మెంతి ఆకుల పొడి, కారం చెంచా చొప్పున, పసుపు.. జీలకర్ర పసుపు చెంచా చొప్పున తీసుకోవాలి. ఒక వెడల్పాటి పాత్రలో గోధుమపిండి, శనగపిండి, నూనె, తగినన్ని నీళ్ల, పావ్ భాజీ మసాలా, పచ్చిమిర్చి, వెల్లుల్లి ముద్ద, ఉప్పు, మెంతి ఆకుల పొడి, కారం, పసుపు, జీలకర్ర వేసి.. చపాతీపిండిలా మళ్లీ మళ్లీ కలపాలి. మెత్తగా అయ్యాక.. ఓ పావుగంట పక్కనుంచాలి. దీనితో పల్చటి రొట్టె చేసి.. దాని మీద టిఫిన్ బాక్స్ మూతతో అవసరమైతే గుండ్రంగా వస్తాయి. వాటిని పెనం మీద నూనె వేయకుండా శుభ్రమైన వస్త్రంతో అవసరం అయితే చక్కగా కాలతాయి. కరకరలాడే ఖఖ్రాలు రుచిలో వారెవా అనిపిస్తాయి. ఓసారి చేస్తోంది కదూ! □



## మహిళా ప్రీమియర్
# లీగ్‌కు రెడీ
### ఫిబ్రవరి 14న ప్రారంభం

**న్యూఢిల్లీ:** : ప్రతిష్టాత్మక మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎ)-2025, షెడ్యూల్ 3కు రంగం సిద్ధమైంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) కంటే ముందే క్రికెట్ లవర్స్‌కు వినోదం పంచనుంది. దీనికి సంబంధించి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు శుక్రవారం షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ మహిళల ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ ఫిబ్రవరి 14వ తేదీన ప్రారంభం కానుంది. మార్చి 15వ తేదీ వరకూ మ్యాచ్‌లు జరగనున్నాయి. టైటిల్ కోసం మొత్తం 5 ఫ్రాంచైజీలకు చెందిన జట్లు టోర్నమెంట్‌లో పోటీపడనున్నాయి. ఓపెనింగ్ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టుకు గుజరాత్ జెయింట్స్ జట్టుకు మధ్య జరగనుంది. కాగా ఈ టోర్నీకి 4 నగరాలు వేదిక కానున్నాయి. ముంబయి, బెంగుళూరు, వడోదర, లక్నో స్టేడియాల్లో మొత్తం 22 మ్యాచ్‌లు జరగనున్నాయి. అందులో 20 రీల్ లీల్ మ్యాచ్‌లు ఉన్నాయి. నాకౌట్ మ్యాచ్‌లు జరుగుతాయి. అత్యధికంగా బెంగుళూరు స్టేడియం 8 మ్యాచ్‌లకు ఆతిధ్యం ఇవ్వనుండగా, ఇవి ఫిబ్రవరి 14 నుండి 19వ తేదీ వరకూ జరగనున్నాయి. అలాగే వడోదరలో కొత్తగా నిర్మించిన బీసీఏ స్టేడియంలో 6 మ్యాచ్‌లు, వడోదరలో 6 మ్యాచ్‌లు ఫిబ్రవరి 21 నుండి మార్చి 1 వరకూ జరుగుతాయి. లక్నోలో మార్చి 3 నుండి 8వ తేదీ వరకూ 4 మ్యాచ్‌లు నిర్వహిస్తారు. ఆ తర్వాత లీగ్ నుండి ఫైనల్ మ్యాచ్ వరకు ముంబయి వేదిక కానుంది. ఇక్కడ 2 లీగ్ మ్యాచ్‌లతో పాటు, ఎలిమినేటర్, ఫైనల్ మ్యాచ్‌లు జరుగుతాయి. మార్చి 13న ఎలిమినేటర్, 15న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. అన్ని మ్యాచ్‌లు రాత్రి 7.30 గంటలకు ప్రారంభం అవుతాయి. ఇక లీగ్ దశ మ్యాచ్‌లు ముగిశాక పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న జట్టు నేరుగా ఫైనల్ చేరుతుంది. రెండు, మూడో స్థానాల్లో ఉన్న జట్ల మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ జరుగుతుంది. కాగా డబ్ల్యూపీఎల్ తొలి సీజన్‌లో ముంబై ఇండియన్స్ విజేతగా నిలిచింది. రెండో సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఛాంపియన్‌గా అవతరించింది. కాగా, ఫిబ్రవరి 14న మ్యాచ్ ప్రారంభానికి ముందు ఓపెనింగ్ సెర్మనీ జరగనుంది.

## వరల్డ్ టూర్ బ్యాడ్మింటన్ టోర్నీ
# క్వార్టర్ ఫైనల్లోకి సింధు



### కిరణ్ జార్జి ముందుకు
### పోరాడి నెగ్గిన సాత్విక్, చిరాగ్ జోడీ

**న్యూఢిల్లీ:** ఇండియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-750 టోర్నీలో భారత్ షట్లర్లు దూసుకుపోతున్నారు. షట్లర్ పివి సింధు నిలకడైన ప్రదర్శనతో వరుసగా రెండో విజయంతో క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 16వ ర్యాంకర్ సింధు 21-15, 21-13తో ప్రపంచ 46వ ర్యాంకర్ మనామి సుజి (జపాన్)పై గెలిచింది. 46 నిమిషాల పాటు, జరిగిన ఈ మ్యాచ్‌లో సింధు ఆద్యంతం ఆధిపత్యం కనబరిచింది. దీంతో సింధు ఆధిక్యం 13-3కు, 17-5కు పెరిగింది. మరో భారత ప్లేయర్ అనుపమ ఉపాధ్యాయ్ పోరాటం ప్రిక్వార్టర్ ఫైనల్లో ముగిసింది. అనుపమ 6-21, 9-21తో టొమోకా మియజకి (జపాన్) చేతిలో ఓడిపోయింది. ఇక పురుషుల సింగిల్స్‌లో బరిలో మిగిలిన ఏకైక భారత ప్లేయర్ కిరణ్ జార్జి సంచలన విజయంతో క్వార్టర్ ఫైనల్లోకి ప్రవే ప్రశించాడు. ప్రపంచ 17వ ర్యాంకర్ అలెక్స్ లానీర్ (ఫ్రాన్స్)తో జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 38వ ర్యాంకర్ కిరణ్ జార్జి22-20, 21-13తో గెలుపొందాడు. 46 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో కేరళకు చెందిన కిరణ్ తొలి గేమ్‌లో 14-20తో వెనుకబడ్డాడు. ఈ దశలో కిరణ్ అనూహ్యంగా విజృంభించి వరుసగా ఎనిమిది పాయింట్లు గెలిచి తొలి గేమును దక్కించుకోవడం విశేషం. కాగా పురుషుల డబుల్స్‌లో భారత స్టార్ ద్వయం సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి క్వార్టర్ ఫైనల్ బెర్తును దక్కించుకునేందుకు తీవ్రంగా శ్రమించింది. ప్రిక్వార్టర్ ఫైనల్లో సాత్విక్-చిరాగ్ జోడీ 20-22, 21-14,21-16తో కెన్యా మిత్సుహాషి-హిరోకి ఒకమురా (జపాన్) జంటపై గెలిచింది. 72 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సాత్విక్-చిరాగ్ తొలి గేమ్‌లో 20-19తో ఆధిక్యంలో ఉన్న దశలో వరుసగా మూడు పాయింట్లు సమర్పించుకొని గేమును కోల్పోయారు. అయితే రెండో గేమ్ నుంచి భారత జోడీ అతి విశ్వాసం కనబర్చకుండా జాగ్రత్తగా ఆడింది. స్కోరు 15-13 వద్ద సాత్విక్-చిరాగ్ చెలరేగి వరుసగా 4 పాయింట్లు సాధించి 19-13తో ముందంజ వేశారు. అదేజోరులో గేమును నెగ్గి మ్యాచ్‌లో నిలిచారు. నిర్ణాయక మూడో గేమ్ ఆరంభంలో భారత జోడీ1-4తో వెనుకబడ్డా వెంటనే తేరుకుంది. నిలకడగా రాణించి 13-7తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత ఈ ఆధిక్యాన్ని నిలబెట్టుకొని విజయాన్ని ఖరారు చేసుకుంది. కాగా మహిళల డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత పోరాటం ముగిసింది. మహిళల డబుల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో అశ్విని పొన్నప్ప-తనీషా క్రాస్టో(భారత్) 9-21, 21-23తో యుకీ ఫకుషిమా-మయు మత్సుమితో (జపాన్)లపై, రుతూపర్ణ-శ్వేతాపర్ణ (భారత్) 6-21, 7-21తో హా నా బేక్-సోహీలీ (దక్షిణ కొరియా) చేతిలో, అశ్విని భట్-శిఖా గౌతమ్ (భారత్) 7-21, 10-21తో యి జింగ్ లీ-జు మిన్ లువో (చైనా) చేతిలో ఓడిపోయారు.

# మహిళల వన్డే సిరీస్ ఆస్ట్రేలియా కైవసం
### 3-0తో ఇంగ్లండ్ క్లీన్ స్వీప్



**న్యూఢిల్లీ:** మహిళల యాషెస్ సిరీస్-2025లో భాగంగా ఇంగ్లండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డేసిరీస్‌ను ఆస్ట్రేలియా 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. శుక్రవారం జరిగిన మూడో వన్డేలో ఆసీస్ 86 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లనష్టానికి 308 పరుగులు చేసింది. మిడిలార్డర్ బ్యాటర్ ఆష్లే గార్డనర్ (102 బంతుల్లో 102 పరుగులు, 8 ఫోర్లు, 1 సిక్స్) కెరీర్లో తొలి శతకంతో కదంతొక్కగా, బెత్ మూనీ (64 బంతుల్లో 50 పరుగులు, 4 ఫోర్లు), తహిళ మెగ్రాత్ (45 బంతుల్లో 55 పరుగులు, 8 ఫోర్లు) అర్ధ సెంచరీలతో రాణించారు.
ఆసీస్ ఇన్నింగ్స్‌లో ఫోబ్ లిచ్‌ఫీల్డ్ 15, అలైసా హీలీ 15, ఎల్లిస్ పెర్రీ2, అన్నాబెల్ సదర్‌ల్యాండ్ 10, అలానా కింగ్ 9, కిమ్ గార్త్ 1 (నాటౌట్) పరుగులు చేశారు. ఇంగ్లండ్ బౌలర్లలో లారెన్ బెల్, నాట్ సీవర్ బ్రంట్, చార్లీ డీన్ తలో 2 వికెట్లు పడగొట్టగా, లారెన్ ఫైలర్, సోఫీ ఎక్లెస్టోన్ చెరో వికెట్ దక్కించుకున్నారు. ఇక 309 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఇంగ్లండ్ 42.2 ఓవర్లలో 222 పరుగులకే ఆలౌటై, ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది.
ఆసీస్ లెగ్ స్పిన్నర్ అలానా కింగ్ 5 వికెట్లు తీసి ఇంగ్లండ్‌ను మట్టి కరిపించింది. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో ట్యామీ బేమోంట్ (54), నాట్ సీవర్ బ్రంట్ (61) అర్ధ సెంచరీలతో రాణించగా, డాన్ వ్యాట్ హాడ్జ్ (35), ఆమీ జోన్స్ (30) ఓ మోస్తరు స్కోర్లు చేశారు.



రాష్ట్రపతి ముర్ము నుంచి అర్జున అవార్డులు అందుకుంటున్న నవదీప్, నీతు, సవీతి, అజీత్ సింగ్

# టీం ఇండియాకు కొత్త కోచ్!
### సహాయక సిబ్బందిపై వేలాడుతున్న కత్తి



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా పర్యటనలో భారత జట్టు ఘోర ఓటమి పాలైన సంగతి తెలిసిందే. దీనికి అతిపెద్ద కారణం బ్యాటింగ్‌లో బ్యాట్స్‌మెన్ విఫలం కావడమే. ముఖ్యంగా విరాట్ కోహ్లీ లాంటి అనుభవజ్ఞుడైన బ్యాట్స్‌మన్ వరుసగా 8 సార్లు ఇదే విధంగా ఔట్ కావడం, రోహిత్ శర్మ అట్టర్ ఫ్లాప్ బ్యాటింగ్ తర్వాత భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ఆందోళన పెరిగింది. దీంతో ఇప్పుడు బిసిసిఐ భారత జట్టను త్వరగా మెరుగుపెట్టాలని చూస్తోంది. ఒక నివేదిక ప్రకారం, దీని కోసం బిసిసిఐ కొత్త కోచింగ్ సిబ్బందిని నియమించడం లేదంటే, ఉన్న వాళ్లను బాగా పని చేయించుకోవాలని భావిస్తోంది. ఇందుకోసం అవసరం అయితే కొన్ని కొత్త ఆప్షన్ల కోసం వెతుకుతుంది. ఈ లెక్కన గౌతమ్ గంభీర్‌పై బోర్డు నమ్మకం కోల్పోయిందా అనే ప్రశ్నలు తలెత్తడం ప్రారంభించాయి. భారత జట్టు ప్రదర్శనకు సంబంధించి ఈ నెల 11న ముంబైలో బిసిసిఐ సమీక్ష సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో కెప్టెన్ రోహిత్ శర్మ, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కూడా పాల్గొన్నారు. ఇందులో పొందుపరచిన ప్రతిపాదనల ప్రకారం చాలా చర్చల తర్వాత గంభీర్ బ్యాటింగ్‌ను మెరుగుపరచడానికి తన సహాయక సిబ్బందిని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, దీని కోసం బ్యాటింగ్ కోచ్‌ను తీసుకురావచ్చని జట్టు యాజమాన్యం నిర్ణయానికి వచ్చిందని తెలుస్తోంది. దీని కోసం బోర్డు అన్వేషణ మొదలుపెట్టింది. బ్యాటింగ్ కోచ్ పాత్ర కోసం దేశీయ క్రికెట్ అనుభవజ్ఞులను పరిశీలిస్తున్నారు. అయితే ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. గౌతమ్ గంభీర్ స్వతహాగానే మంచి బ్యాట్స్‌మన్. కానీ ఆస్ట్రేలియా పర్యటన తర్వాత, అతను కూడా పరిశీలనలోఉన్నాడు. అయితే, గంభీర్ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బిసిసిఐ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. అతని ప్లేస్ సేఫ్ గానే ఉంటుంది. కాకపోతే ప్రస్తుతం తన సహాయక సిబ్బందిలో బ్యాటింగ్ కోచ్ లేదు. అభిషేక్ నాయర్, ర్యాన్ టెన్ డోస్చేట్ అసిస్టెంట్ కోచ్‌ల పాత్రలో ఉన్నారు. కానీ వారి పాత్రకూడా పూర్తిగా స్పష్టంగా లేదు. అందుకే బోర్డు ఈ చర్య తీసుకుంది. సమీక్షా సమావేశంలో, ప్రస్తుత సహాయక సిబ్బంది గురించి చర్చ జరిగింది. అయితే, ఏమి చర్చించారో స్పష్టంగా లేదు. కానీ భారతజట్టు బ్యాటింగ్‌ను మెరుగు పరచడానికి నిపుణులతో వెళ్లాలని బిసిసిఐ ఇప్పుడు ఆలోచిస్తున్నట్లు నివేదికలు ఉన్నాయి. మరోవైపు, అసిస్టెంట్ కోచ్‌లు అభిషేక్ నాయర్, ర్యాన్ టెన్ డోస్చేట్ కోచ్‌లపై కత్తి వేలాడనుందని ఈ నివేదికపేర్కొంది. ప్రస్తుతం గంభీర్ సహాయక సిబ్బందిలో అభిషేక్‌నాయర్, ర్యాన్ టెన్ డోస్చేట్ అసిస్టెంట్ కోచ్‌లుగా, మోర్నే మోర్కెల్ బౌలింగ్ కోచ్‌గా, టి దిలీప్ ఫీల్డింగ్ కోచ్‌గా ఉన్నారు.

# ఐర్లాండ్ మహిళా జట్టుకు ఫైన్

**న్యూఢిల్లీ:** భారత్ పర్యటనలో ఐర్లాండ్ మహిళల క్రికెట్ జట్టుపై జరిమానా పడింది. భారత మహిళల జట్టుతో ఈ నెల 15వ తేదీన జరిగిన ఆఖరి వన్డేలో ఐర్లాండ్ జట్టు మందకొడిగా బౌలింగ్ చేసింది. దీంతో జట్టు ప్లేయర్ల మ్యాచ్ ఫీజులో 10 శాతం కోత విధించారు. నిర్ణీత సమయంలో ఓవర్ల కోటా పూర్తి చేయలేకపోయింది. రెండు ఓవర్లు ఆలస్యం కావడంతో మ్యాచ్ రిఫరీ జి.ఎస్.లక్ష్మి ఐర్లాండ్ కెప్టెన్ గాబీ లూయిస్ వివరణ అనంతరం జరిమానా ఖరారు చేసింది. అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) నియమావళిలోని 2.22 ఆర్టికల్ ప్రకారం, కోటా ఓవర్లు పూర్తి చేయలేకపోతే ఓవర్‌కు 5 శాతం చొప్పున మొత్తం 10 శాతం మ్యాచ్ ఫీజులో కోత విధించినట్లు ఐసీసీ ఒక ప్రకటనలో పేర్కొంది. కాగా మూడు వన్డేల సిరీస్‌ను స్మృతి మంధాన నేతృత్వంలోని భారత జట్టు 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. ఆఖరి పోరులో అయితే భారత్ అమ్మాయిల జట్టు ఆకాశమే హద్దుగా చెలరేగి ఏకంగా 435/5 భారీ స్కోరు చేసింది. ఓపెనర్లు మంధాన, ప్రతీకలిద్దరు శతకాలతో కదం తొక్కారు. ఐర్లాండ్‌ను భారత బౌలర్లు 31.4 ఓవర్లలో 131 పరుగులకే కుప్పకూల్చడంతో టీమిండియా 304 పరుగుల భారీ తేడాతో రికార్డు విజయాన్ని నమోదు చేసింది.


# హెచ్‌డిఎఫ్‌సి సేవలకు 4 రోజులు బ్రేక్

**ముంబై, జనవరి 17:** దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ రంగ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుకు సంబంధించిన పలు సేవలు నాలుగు రోజులు అందుబాటులో ఉండవు. ఈ మేరకు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తమ కస్టమర్లకు అలర్ట్ జారీ చేసింది. నిర్వహణ పనుల నిమిత్తం జనవరి 17, 18, 24, 25 తేదీల్లో పలు బ్యాంకింగ్ సేవలు తాత్కాలికంగా నిలిపివేయనుననట్లు బ్యాంకు తెలిపింది. కస్టమర్లకు మెరుగైన బ్యాంకింగ్ అనుభవాన్ని అందించడంలో భాగంగా ఈ చర్యలు చేపట్టినట్లు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వివరించింది. ఏయే తేదీల్లో ఏయే సమయాల్లో ఎలాంటి సేవలు అందుబాటులో ఉండవనేది కస్టమర్లకు సమాచారం అందించింది. జనవరి 17న తెల్లవారు జామున 2:00 నుంచి ఉదయం 5:00 గంటల వరకు 3 గంటల పాటు ఫారెక్స్ ప్రీపెయిడ్ కార్డ్ సర్వీస్ అందుబాటులో ఉండదని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తెలిపింది. ఈ సమయంలో ప్రీపెయిడ్ కార్డ్ నెట్‌బ్యాంకింగ్, ఇన్‌స్టంట్ రీలోడ్ పోర్టల్ ద్వారా ఫారెక్స్ కార్డ్ రీలోడ్ చేయడం సాధ్యం కాదు. అయితే వినియోగదారులు నెట్‌బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ ఉపయోగించి ఫారెక్స్‌కార్డ్‌లను రీలోడ్ చేయవచ్చు. జనవరి 18, 25 తేదీలలో అర్ధరాత్రి 12:00 నుంచి ఉదయం 3:00 వరకు యుపిఐ సర్వీస్ అందుబాటులో ఉండదు. ఈ సమయంలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు కరెంట్, సేవింగ్స్ ఖాతాలపై యుపిఐ లావాదేవీలు, రూపేక్రెడిట్ కార్డు, హెచ్‌డిఎఫ్‌సి మొబైల్ బ్యాంకింగ్ యాప్, థర్డ్ పార్టీ యాప్‌లలో యుపిఐ సర్వీస్ నిలిపేస్తారు. మర్చేంట్ యుపిఐ లావాదేవీలు కూడా ప్రభావితమవుతాయి. ఇక జనవరి 24, 25 తేదీల్లో చాట్‌బ్యాంకింగ్,ఎస్ఎంఎస్ బ్యాంకింగ్, ఫోన్‌బ్యాంకింగ్ ఐవిఆర్ సేవల్లో అంతరాయం ఉంటుంది. జనవిర 24 రాత్రి 10:00 గంటల నుంచి జనవరి 25 మధ్యాహ్నం 2:00గంటల వరకు చాట్‌బ్యాంకింగ్,ఎస్ఎంఎస్ బ్యాంకింగ్, ఫోన్‌బ్యాంకింగ్ ఐవిఆర్ సేవలపై పని చేయను న్నట్లు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ప్రకటించింది. ఈ సమయంలో ఈ సేవలన్నీ వినియోగదారు లకు అందుబాటులో ఉండవు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఈ అప్‌డేట్‌ను రిజిస్టర్డ్ ఇ-మెయిల్ చిరునామా ద్వారా కస్టమర్లకు పంపింది. ఈ తేదీలు, సమయాల్లో ఇతర ఎంపికలను ఉపయోగించాలని సూచించింది. తమ సేవలను మరింత మెరుగుపరిచేందుకు ఈ అవసర మైన నిర్వహణను పూర్తి చేస్తున్నట్లు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తెలిపింది. ఈ తేదీలను దృష్టిలో ఉంచుకుని తమ ఆర్థిక ప్రణాళికను రూపొందిం చుకోవాలని కస్టమర్లకు సూచించింది.



# జొమాటో 'వెజ్ మోడ్ ఫీ'పై సిఇఓ సారీ

**ముంబై, జనవరి 17:** వెజిటేరియన్ ఫుడ్ డెలివరీలకు ప్రత్యేక ఛార్జీలు వసూలు చేయడంపై ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో వెనక్కి తగ్గింది. సోషల్ మీడియా వేదికగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో వీటి డెలివరీకి అదనంగా డబ్బులువసూలు చేసేందుకు ఆపివేస్తున్నట్లు ఈ పట్టిక జొమాటో సీఈఓ దీపిందర్ గోయల్ లింక్‌లైన్ వేదికగా ఉంది. రోహిత్ రంజన్ అనే ఓ యూజర్ జొమాటో లో వెజ్ ఫుడ్ డెలివరీపై 'వెజ్ మోడ్ ఎనెబుల్మెంట్ ఫీ' పేరుతో అధిక రుసుము వసూలు చేయడం చూసి కంగుతిన్నారు. ఈ విషయాన్ని లింక్ వేదికగా నెటిజన్లతో పంచుకున్నారు. అదనపు రుసుముపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన దేశంలో శాకాహారిగా ఉండటమే తప్పా? అని ప్రశ్నించారు. జొమాటో వెజ్ ఎనెబుల్‌మెంట్ ఫీజు వసూలు చేస్తోందని, ఇది అఫీషియల్‌గా ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ మరుతోందని విమర్శించాడు. అయితే స్విగ్గీలో శాకాహార అఫీషియల్గా ప్రీమియం సబ్ స్క్రిప్షన్ ప్లాన్‌గా మారుతోందని విమర్శించాడు. అయితే స్విగ్గీలో శాఖాహార డెలివరీలపై ఎటువంటి ఛార్జీలు వసూలుచేయడం అంద జేయబడింది. వెజిటేరియన్లను సమానంగా చూస్తున్నందుకు స్విగ్గీకి ధన్యవాదాలు. వెజ్ మోడ్ ఫీజుకు సంబంధించిన స్క్రీన్ షాట్ను పంచుకున్నారు. జొమాటో వెజ్ డెలివరీ ఫీజుకు సంబంధించి రంజన్ పంచుకున్న పోస్ట్ కాస్త నెట్టింట వైరల్‌గా మారింది. కంపెనీ సీఈఓ దీపిందర్ గోయల్ స్పందించారు. ఈ విషయం తమ దృష్టికి తీసుకొచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. తప్పు జరిగినందుకు క్షమించండి. ఈరోజు నుంచే ఈ రుసుము వసూలు చేయడాన్ని ఆపేస్తున్నాం అని గోయల్ అన్నారు. ఇలాంటివి మళ్లీ జరగకుండా చర్యలు తీసుకుంటాం అని వివరణ ఇచ్చారు.



# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు


**ముంబై, జనవరి 17:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిసాయి. వరుసగా మూడు రోజుల పాటు లాభాలను చవిచూసిన సూచీలు శుక్రవారం నష్టాల్లో ముగిసాయి. మరికొన్ని రోజుల్లో ట్రంప్ అధికార పగ్గాలు చేపట్టనుండడం, అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు పెరుగుదల, విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలు కొనసాగుతుండడం వంటివి సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. చివరికి సెన్సెక్స్ 423.49 పాయింట్ల నష్టంతో 76,619.33 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 108.60 పాయింట్ల నష్టంతో 23,203.20 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.86.61 ఫ్లాట్‌గా ముగిసింది. కోటాక్ మహీంద్రా బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, టిసిఎస్ కూడా నష్టాల్లో ముగిసాయి. జొమాటో, రిలయన్స్ ఇండస్ట్రీస్, నెస్లే ఇండియా, టాటా స్టీల్, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.



## వాణిజ్యం

# బడ్జెట్‌లో ఆదాయపు పన్ను ఊరట!

**న్యూఢిల్లీ, జనవరి 17:** బడ్జెట్ తేదీ దగ్గరపడుతున్నా కొద్దీ సామాన్యుల్లో అంచనాలు మరిన్ని పెరుగుతున్నాయి. ముఖ్యంగా వేతన జీవులు ఎప్పటి లానే బడ్జెట్‌పై (బడ్జెట్ 2025) గంపెడాశలు పెట్టుకున్నారు. ఈసారి వారికి ఊరటనిచ్చే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయంగా ఉన్నాయి. ముఖ్యంగా వేతన జీవులకు (ఆదాయ పన్ను కోతలు) తీపికబురు అందించడం ద్వారా వినియోగాన్ని పెంచి, ఆర్థిక వృద్ధికి ఊతమివ్వాలని కేంద్రం భావిస్తోందని. రెండు, మూడు అంశాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఓ కథనం వెలువడింది. దేశ ఆర్థికవృద్ధిని పరుగులు పెట్టాలంటే వస్తు, సేవలకు డిమాండ్ పెంచడం కీలకం. ఈ చెల్లింపునే పన్ను చెల్లింపుదారులకు ఊరటనిస్తే, వారి కొనుగోలు శక్తి పెరిగి వృద్ధికి ఊతమిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. దాని ద్వారా ప్రత్యక్ష పన్నులు, జీఎస్టీ వసూళ్లు పెరిగి మళ్లీ తిరిగి ఖజానాకు పెద్ద మొత్తంలో రాబడి వస్తుందని కేంద్రం కోరుతోంది. వినియోగాన్ని పెంపొందించడం ద్వారా వృద్ధికి బాటలు వేసే దిశగా కేంద్ర ప్రభుత్వం వచ్చే బడ్జెట్‌లో వ్యక్తిగత ఆదాయపుపన్ను మినహాయింపులు పెంచాలని ఇక్రా వంటి కన్సల్టింగ్ సంస్థలు సైతం అభిప్రాయపడుతున్నాయి. 2023-24 ఆర్థిక వ్యవస్థలో 8.2 శాతం వృద్ధిని నమోదు చేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా 6.6 శాతం వృద్ధిని అంచనా వేసింది. వినియోగం నెమ్మదించడమే దీనికి కారణం. ఈ నేపథ్యంలో ఈ సారి బడ్జెట్‌లో వృద్ధికి ఊతమిచ్చే చర్యలు చేపట్టొచ్చన్న అంచనాలు పెరిగాయి.





# వచ్చే రెండేళ్లు భారత్ వృద్ధి రేటు 6.7%..వరల్డ్ బ్యాంక్

**న్యూఢిల్లీ, జనవరి 17:** భారత్ జీడీపీ వృద్ధి అంచనాలను ప్రపంచ బ్యాంక్ (వరల్డ్ బ్యాంక్) తాజాగా ప్రకటించింది. ఏప్రిల్ 2025 నుంచి ప్రారంభమయ్యే రెండు ఆర్థిక సంవత్సరాల్లో భారత్ ఆర్థిక వృద్ధి 6.7శాతంగా అంచనా వేసింది. అయితే 2026 ఆర్థిక సంవత్సరానికి గానూ గతంలో ఇచ్చిన అంచనాలను సవరించనప్పటికీ, 2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వృద్ధి అంచనాలను 0.1 శాతం తగ్గించింది. ప్రపంచ బ్యాంకు గ్లోబల్ ఎకనామిక్ ప్రాస్పెక్ట్స్ నివేదికను విడుదల చేసింది. అందులో భారత్ వృద్ధిని అంచనా వేసింది. భారత్ అత్యంత అభివృద్ధి చెందుతున్న దేశాల జాబితాలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ సహ కారంతో దేశంలో సేవారంగం మరింత విస్తరిస్తుందని తయారీ, వ్యాపార రంగం పుంజుకుంటోందని అంచనా వేసింది. పెట్టుబడి వృద్ధి స్థిరంగా కనిపిస్తుంది. అయితే 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్ వృద్ధి 6.5 తగ్గుతుందని అంచనా వేసింది. ఇది పెట్టుబడు మందగించడం, బలహీనమైన తయారీ వృద్ధిని ప్రతిబింబిస్తుంది.




# ఆపిల్ కొత్త యాప్..హోమ్ డెలివరీతో మరెన్నో సేవలు

**వాషింగ్టన్, జనవరి 17:** ప్రముఖ టెక్ సంస్థ ఆపిల్ భారత్‌లో తన సేవల్ని విస్తృతం చేస్తోంది. ఇప్పటికే రిటైల్ స్టోర్లను పెంచుకున్న ఈ సంస్థ. తాజాగా దేశంలోని యూజర్ల కోసం యాప్‌ను విడుదల చేసింది. యాపిల్ స్టోర్‌లో ఇప్పటికే యాప్ అందుబాటులో ఉంది. ఆపిల్ భారత్‌లో తన విక్రయాలను పెంచుకునేందుకు ప్రయత్నిస్తోంది. తన ఉత్పత్తులను మరింత మందికి చేరువచేయాలని చూస్తోంది. అందులో భాగంగా చిన్న పట్టణాల్లో తన ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చేందుకు ఈ యాప్ తీసుకొచ్చింది. ఇప్పటికే ఇతర దేశాల్లో ఉన్న ఆపిల్, తాజాగా భారత్‌లో యూజర్లకు అందుబాటులోకి వచ్చింది. "ఆపిల్ స్టోర్ యాస్" అనేక సేవల్ని పరిచయం చేసింది. ఆపిల్ ట్రేడ్ ఫైనాన్సింగ్ ఆప్షన్ వంటి కీలకమైన రిటైల్ ఇన్‌ప్రోగ్రామ్ గురించి తెలుసుకోవచ్చు. లేటెస్ట్ ప్రాజెక్ట్స్ రిటైల్ ప్రోగ్రామ్ గురించి అప్డేట్లు అందుతాయి. ఆపిల్ ఉత్పత్తులు హోమ్ డెలివర్, పికప్ సేవల్ని కూడా అందిస్తుంది. కొత్త ఉత్పత్తి కొనుగోలు చేశాక కంపెనీ దాని వినియోగం గురించి ఎలాంటి సమాచారం. తెలుసుకోవాలన్నా యాప్‌ని 'గో ఫార్దర్' ట్యాబ్ సాయంతో నిపుణులను సంప్రదించవచ్చు. కస్టమర్లు తమ మ్యాక్‌లో మరింత శక్తివంతమైన చిప్, అదనపు స్టోరేజీ కావాలంటే మీకు నచ్చినట్లు మార్చుకొనే సదుపాయం కల్పిస్తోంది. భారత్‌లో దీని వినియోగదారులకు షాపింగ్ అనుభవాన్ని మెరుగుపరిచేందుకు ఆపిల్ స్టోర్ యాప్ తీసుకొచ్చామని రిటైల్ హెడ్ కారెన్ రాస్మసేన్ అన్నారు. కొత్త అప్లికేషన్ లాంచ్ చేయడంపై ఆయన ఆనందం వ్యక్తం చేశారు. త్వరలో బెంగళూరు, విస్తరణ దిశగా అడుగులు వేస్తోంది. పుణె, ఢిల్లీ ఎన్సీఆర్, ముంబయిలో మరో నాలుగు దుకాణాలు ప్రారంభమయ్యాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD, and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot No. 12, 13A, 13B & 13C Jadcherla Mandal & Village, Mahabubnagar Dist. RNI No. APTEL/2002/9021, Editor: *Damerla Sai Baba, * responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-11